


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

యువగళం పాదయాత్ర 2000 కి.మీ మైలురాయి చేరువ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు చురుగ్గా పాల్గొని, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

- టీడీపీ అధినేత చంద్రబాబు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



# ప్రభంజనం.. యువగళం

## 2,000 కి.మీ. మైలురాయి.. నేడే!

7,8



కావలిలో జన సందోహం

జగన్ పనై పోయింది...

## ఎవర్ని చూసినా భయపడుతున్నాడు!

- మీ బిడ్డను అంటున్నాడు... ఆస్తులు లాగేస్తాడు జాగ్రత్త!
- రైతు దినోత్సవం రోజున అన్నంపెట్టే రైతన్నకు అవమానం
- ఐపిఎల్ టీమ్ పెడితే కోడికత్తి వారియర్స్ అని పేరు పెడతారా?
- కావలిని అక్రమాలకు అడ్డాగా మార్చిన అనకొండ ఎమ్మెల్యే
- కావలి బహిరంగసభలో నిప్పులు చెరిగిన నారా లోకేష్

4,5

కపట సాక్షి

## రాష్ట్ర జీవనాడి పోలవరాన్ని నిలువునా ముంచేసింది జగన్ రెడ్డే



- ప్రమాణస్వీకారం చేసిన రోజే కాంట్రాక్టర్‌ను ఎందుకు మార్చావు?
- పోలవరం ప్రాజెక్టు అథారిటీ పర్యవేక్షణలో పనులు జరిగే సంగతి తెలియదా?
- నీ వైఫల్యాలను ఎదుటివారికి అంటగడతావా?

11

యువగళం జైత్రయాత్ర

ఇప్పటి వరకు నడిచిన దూరం: 1999.5 కి.మీ.

10-7-2023 నడిచిన దూరం: 16 కి.మీ.

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 152వ రోజు




## 10-07-2023

### శ్రీపురం క్రాస్, కావలి అసెంబ్లీ నియోజకవర్గం (శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా).
### కాదేది కబ్జాలకు అనర్హం...శ్మశానాలు, డ్రైన్లను సైతం వైసిపి భూబకాసురులు!

ఈరోజు తుమ్మలపెంట క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. కావలికి చెందిన ప్రమీల తమ కష్టాలను తెలియజేస్తూ... ఇళ్లలో పాచిపని చేసి నా కొడుకును బి.ఇడి చదివించాను. నాలుగేళ్లుగా డిఎస్సీ విడుదల చేయకపోవడంతో రూ.8 వేలకు ఓ మిల్లులో పనికివెళ్తున్నాడు. రెక్కల కష్టంతో బిడ్డను చదివించుకుంటే నిరాశే మిగిలింది. ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పి నా పేరు మీద స్మార్ట్ మీటర్ తీసుకోమన్నారు. మీటరు తీసుకున్నాక బిల్లు ఎక్కువగా వస్తోందని ఇంటి స్థలం నిరాకరించారు. పాతమీటరు స్థానంలో కొత్తమీటరు పెట్టి నా కొంప ముంచారని వాపోయింది. తుమ్మలపెంట పట్టపుపాలెం గ్రామస్తులు మాట్లాడుతూ...మా గ్రామం సముద్ర తీరానికి సమీపంలో ఉంది. గ్రామంలో నివసించే వారమంతా మత్స్యకారులమే, మాకు ఇళ్ల పట్టాలు గానీ, ఇళ్లుగానీ మంజూరు చేయలేదని తెలిపారు. కావలి అరుంధతీకాలనీకి చెందిన మస్తానమ్మ తమ ఆవేదనను తెలియజేస్తూ...ముసునూరు దగ్గర నాకు సెంటు పట్టా మంజూరైంది. ఇంటి పట్టా ఇవ్వాలంటే రూ.15 వేలు అడిగారు, అంత స్థోమత లేదన్నందుకు పట్టా నిలిపివేశారు. ప్రస్తుతం గుడిసెలో ఉంటున్నా. మాలాంటి పేదలను లంచం కోసం పీడించడం ఎంతవరకు న్యాయమని ఆక్రోశం వ్యక్తంచేసింది. జగనన్న కాలనీల పేరుతో వైసిపినేతలు అడ్డగోలు దోపిడీకి తెరలేపారు. సెంటుపట్టా పేరుతో రూ.7వేల కోట్లు దోచుకున్నారు. ఇచ్చిన పనికి మాలిన స్థలాలను కూడా సొంత పార్టీ కార్యకర్తలకే ఇచ్చుకున్నారు తప్ప అసలైన పేదలకు ఇవ్వలేదు. పేదల ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రం అట్టడుగు స్థానాల్లో ఉందని కేంద్ర నివేదికలు చెబుతున్నాయి. గత టిడిపి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 12.73లక్షల ఇళ్లు నిర్మించాం, రాబోయే చంద్రన్న ప్రభుత్వం ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తుందని నేను మాట ఇస్తున్నాను.

పాదయాత్ర దారిలో ఆములదిన్నె బిట్-2 పరిధిలో రోడ్డు వెంట ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరుడు కాటా శ్రీనివాసరెడ్డి కొండపి డ్రెయిన్ ను పూడ్చేసి వేసిన లే అవుట్ ను చూశాను. రోడ్డును అనుకొని ఉన్న 15ఎకరాల డ్రెయిన్ ను ఆక్రమించడమేగాక 5 తూములను కూడా పూడ్చేయడంతో రైతుల పొలాలు ముంపునకు గురవుతున్నాయి. ఆములదిన్నెకు చెందిన ఉప్పాల మాలకొండయ్య తన గోడు విన్నిస్తూ... నా భూమికి మా గ్రామ వైసీపీ సర్పంచ్ ఓడ బ్రహ్మానందం వాళ్ల నాన్న పేరుతో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి, లే అవుట్లు వేసి రూ.25 లక్షలకు అమ్ముకున్నాడు. దీనికి ఎమ్మార్వో, పోలీసులు వత్తాసు పలికి నేను కేసు పెట్టినా తీసుకోలేదు. లాయర్ నోటీసులు ఇస్తే నువ్వు ఊర్లో ఎలా తిరుగుతావో చూస్తా అంటూ బెదిరిస్తున్నాడని వాపోయాడు. రాష్ట్రంలో తాలిబాన్ తరహా పరిపాలన కొనసాగుతుందనడానికి ఇంతకంటే ఏం నిదర్శనం కావాలి?

కావలిలో కొందరు స్థానికులు ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి అవినీతి, అరాచకాల చిట్టాను నాకు అందజేశారు. కావలిని ఎమ్మెల్యే ల్యాండ్,శాండ్, వైన్, మైన్ మాఫియా లకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మార్చేశాడు. కప్పరాల తిప్పలో బిసి గురుకుల పాఠశాలకు చెందిన 4 ఎకరాల భూమిని ఎమ్మెల్యే బినామీ బాల మురళీరెడ్డి కబ్జా చేశాడు. సెంటు స్థలాల పేరుతో 15లక్షలు కూడా చేయని భూములను తన బినామీలు యాదగిరి, సుబ్బారావు,ప్రభాకర్‌రెడ్డి, రవికుమార్ రెడ్డి, వెంకట రామిరెడ్డి, రాణెమ్మ, శివ కుమార్ రెడ్డి, జగదీష్ రెడ్డి ద్వారా కొని ఎకరం 50 లక్షలకు ప్రభుత్వానికి అంటగట్టాడు. దీనిద్వారా రూ.100 కోట్లు కొట్టేశాడు. ఎమ్మెల్యే అనుచరులు వివేక్ రెడ్డి, ప్రసాద్, మహేష్ నాయుడు, రఘు, వెంకట్ తో కలిసి కావలి రూరల్, బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాల్లో ప్రతి రోజూ 300 లారీల అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేపట్టి కోట్లు సంపాదించాడు. ఇసుక అక్రమ రవాణాకు కావలిని అడ్డాగా మార్చేశాడు. సముద్రపు ఇసుక మిక్స్ చేసి మరీ ఇతర రాష్ట్రాలకు అమ్మేస్తున్నాడు.రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని కలక్షన్ పాయింట్‌గా మార్చిరోజుకు రూ.15లక్షలు లాగేస్తున్నాడు. కావలిలో లే అవుట్లు వేసే రియల్టర్ల దగ్గర నుంచి ఎకరాకు 5 నుండి 10 లక్షలు వసూలు చేస్తున్నాడు. కావలికి చెందిన దళితుడు కరుణాకర్ సాగు చేసుకుంటున్న చేపల చెరువుని లాక్కుని హింసించి ఆత్మహత్య చేసుకునేలా చేశాడు. మరో దళిత యువకుడు హర్షను పార్టీలో చేరమని అక్రమ కేసులు పెట్టి వేధించడంతో ఎమ్మెల్యే ఇంటి ముందే పురుగుల మందు తాగాడు. పెట్రోల్ బంక్ లో పనిచేసే దళిత యువకుడు తేజపై గ్రావెల్ మాఫియాతో దాడి చేయించి దారుణంగా కొట్టించాడు. ఇటువంటి అరాచశక్తులకు అడ్డుకట్ట వేయడానికే యువగళం పాదయాత్ర ప్రారంభించాను... ప్రజలంతా నాతో గొంతు కలపండి.

Yours
Nara Lokesh

### యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన మొత్తం
దూరం: 1999.5 కి.మీ.
నిన్న నడిచిన
దూరం: 16.0 కి.మీ.
153వ రోజు పాదయాత్ర
వివరాలు (11-7-2023):
కావలి అసెంబ్లీ నియోజకవర్గం
(ఎస్ పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా)

ఉదయం
8.00 - శ్రీపురం క్రాస్ వద్ద క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
9.45 - కొత్తపల్లి ఎస్సీ కాలనీలో స్థానికులతో సమావేశం.
10.00 - కొత్తపల్లిలో గ్రామస్తులతో రచ్చబండ కార్యక్రమం
11.30 - పాదయాత్ర 2000 కి.మీ. చేరిక, శిలాఫలకం ఆవిష్కరణలి
11.45 - కొత్తపల్లిలో దివ్యాంగులతో సమావేశం.
1.55 - ఆర్ సిపాలెంలో భోజన విరామం.

సాయంత్రం
3.00 - ఆర్‌సి పాలెం నుంచి పాదయాత్ర కొనసాగింపు.
3.45 - రాజువారి చింతలపాలెంలో స్థానికులతో సమావేశం.
4.15 - ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశం.
5.45 - రామవరప్పాడులో స్థానికులతో సమావేశం.
6.45 - చోడవరంలో స్థానికులతో సమావేశం.
7.45 - చోడవరం శివారు విడిది కేంద్రంలో బస.



### కలర్ సినిమా

తెలుగు చలనచిత్ర చరిత్రలో
మొట్టమొదటి పూర్తి నిడివి కలర్
సినిమాగా రూపొందించిన చిత్రం
1963లో అన్న ఎన్.టి.ఆర్ నటించిన
"లవకుశ"


- టి.డి.జనార్ధన్

### మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ

**ప్రతిపక్షంలో కీలక పాత్ర**

1989-94 మధ్య శాసనసభా
కాలంలో అన్న గారు
"గెలిచి అసెంబ్లీకి వెళ్తా" అని
ప్రతిజ్ఞ చేసిన అనంతరం
శాసనసభలో
కీలక పాత్ర పోషించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్






యువగళం పాదయాత్రలో
ఉప్పాల అమర్నథ్ చిత్రపటానికి
నివాళులర్పించిన నారా లోకేష్

# కావలిలో దుమ్మురేపిన యువగళం పాదయాత్ర



- జనసంద్రంగా మారిన పట్టణ వీధులు
- కావలి బహిరంగసభకు భారీగా హాజరైన జనసందోహం
- నేడు 2వేల కి.మీ.లకు చేరుకోనున్న యువగళం పాదయాత్ర

కావలి: అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కావలి పట్టణంలో దుమ్ము రేపింది. 153వరోజు పాదయాత్ర కావలి పట్టణంలో జన ప్రభంజనాన్ని తలపించింది. యువగళం పాదయాత్రకు కావలిలో జనం పోటెత్తారు. భారీగా తరలివచ్చిన ప్రజలతో పట్టణ వీధులన్నీ జనప్రవాహంగా మారి కిటకిటలాడాయి. యువనేతను చూసేందుకు రోడ్లవెంట ఖాళీలేకపోవడంతో జనం డాబాలపైకి ఎక్కారు. యువనేత లోకేష్ రాకతో తెలుగుదేశం పార్టీ అభిమానుల్లో ఆనందం పొంగిపొర్లింది. భారీ గజమాలలు, పూలవర్షంతో లోకేష్ ను ముంచెత్తారు. అడుగడుగునా మహిళలు, యువకులుయువనేతకు నీరాజనాలు పలికారు. దారిపొడవునా డప్పుల చప్పుడు, బాణాసంచా మోతలతో హోరెత్తించారు. లోకేష్ తో సెల్ఫీల కోసం యువతీయువకులు పోటీపడ్డారు. పట్టణంలోని వివిధ వర్గాల ప్రజలు లోకేష్ ను కలసి సమస్యలను విన్నవించుకున్నారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని యువనేత భరోసా ఇచ్చారు. కావలి బిపిఎస్ సెంటర్ లో నిర్వహించిన బహిరంగసభకు జనం పోటెత్తారు. నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. తుమ్మలపెంట క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర మన్నంగిదిన్నె, కొనదిన్నె, ఆములదిన్నె మీదగా కావలి పట్టణానికి చేరుకుంది. భోజన విరామానంతరం అములదిన్నె నుంచి ప్రారంభమైన పాదయాత్ర కావలి అంబేద్కర్ సెంటర్, పోలేరమ్మగుడి, బిపిఎస్ సెంటర్, వైకుంఠపురం సర్కిల్, చెల్లంచర్ల క్రాస్ మీదుగా శ్రీపురం క్రాస్ వద్ద విడిది కేంద్రానికి చేరుకుంది. 152వరోజు యువనేత లోకేష్ 16.0 కి.మీ. పాదయాత్రచేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1999.5 కి.మీ. పూర్తయింది. కావలి నియోజకవర్గం కొత్తపల్లిలో మంగళవారం ఉదయం యువగళం పాదయాత్ర చారిత్రాత్మక 2వేల కి.మీ. మైలురాయి చేరుకోనుంది. ఈ సందర్భంగా కొత్తపల్లిలో యువనేత లోకేష్ పైలాన్ ను ఆవిష్కరించనున్నారు. నిర్ణీత లక్ష్యానికంటే ముందుగానే యువగళం పాదయాత్ర సగభాగం పూర్తికావడంతో యువగళం క్యాంప్ లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. 2వేల కి.మీ.లకు చేరుకోనున్న సందర్భంగా యువనేత లోకేష్ ను కలిసి అభినందించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కావలి పట్టణానికి చేరుకున్నారు.

ఇలా ఉంటే పాదయాత్ర సందర్భంగా పలువురు స్థానికులు లోకేష్‌ను కలిసి సమస్యలు చెప్పుకున్నారు.

### నా భూమిని సర్పంచ్ కబ్జా చేసి అమ్మేశాడు

-ఉప్పాల మాలకొండయ్య, ఆముదాలదిన్నె

నా భూమిని సర్పంచ్ వాళ్ల నాన్న పేరుతో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించారు. మా గ్రామ వైసీపీ సర్పంచ్ ఓడ బ్రహ్మానందం నాకున్న 50 సెంట్ల భూమిని కబ్జా చేసి లే అవుట్లు వేసి రూ.25 లక్షలకు అమ్ముకున్నాడు. దీనికి ఎమ్మార్వో, పోలీసులు వత్తాసు పలికి, నేను కేసు పెట్టినా తీసుకోలేదు. లాయర్ నోటీసులు ఇస్తే నువ్వు ఊర్లో ఎలా తిరుగుతావో చూస్తా బెదిరిస్తున్నారు.

### స్మార్ట్ మీటరుతో కొంపముంచారు

- ప్రమీల, కావలి.

ఇళ్లలో పాచిపని చేసినా కొడుకు బి.ఇడి చదివించాను. నాలుగేళ్లుగా డిఎస్సీ విడుదల చేయకపోవడంతో రూ.8 వేలకు ఓ మిల్లులో పనికి వెళ్తున్నాడు. రెక్కల కష్టంతో బిడ్డను చదివించుకుంటే నిరాశే మిగిలింది. ఉచిత కరెంట్ ఇస్తషమని నా పేరు మీద స్మార్ట్ మీటర్ తీసుకోమన్నారు.. మీటరు తీసుకున్నాక బిల్లు ఎక్కువగా వస్తోందని ఇంటి స్థలం నిరాకరించారు. పాతమీటరు స్థానంలో కొత్తమీటరు పెట్టి నా కొంప ముంచారు.

### రూ.15వేలు ఇస్తే ఇంటిపట్టా ఇస్తామన్నారు

- మస్తానమ్మ, అరుంధతిపాలెం కాలనీ, కావలి

ముసునూరు దగ్గర నాకు ప్రభుత్వం సెంటు పట్టా మంజూరైంది. అది కూడా అడవుల్లో నివాసయోగ్యంగా లేదు. ఇంటి పట్టా ఇవ్వాలంటే రూ.15 వేలు అడిగారు, అంత స్థోమత లేదన్నంటుకు పట్టా నిలిపివేశారు. ప్రస్తుతం గుడిసెలో ఉంటున్నా. కట్నం ఇవ్వలేక నా కూతురుకి వివాహం కూడా చేయలేదు. నాలాంటి వాడిని లంచం కోసం పీడించడం ఎంతవరకు న్యాయం?



చైతన్యరథం

# జగన్ పనైపోయింది... ఎవర్ని చూసినా భయపడుతున్నాడు!

- మీ బిడ్డను అంటున్నాడు... ఆస్తులు లాగేస్తాడు జాగ్రత్త!
- రైతు దినోత్సవంరోజున అన్నంపెట్టే రైతన్నకు అవమానం
- విశాఖను క్రైం క్యాపిటల్ గా మార్చేశాడు...
- ఐపిఎల్ టీమ్ పెడితే కోడికత్తి వారియర్స్ అని పేరు పెడతారా?
- కావలిని అక్రమాలకు అడ్డాగా మార్చిన అనకొండ ఎమ్మెల్యే
- కావలి బహిరంగసభలో నిప్పులు చెరిగిన నారా లోకేష్



కావలి: ఈ మధ్య జగన్ మాటలు విన్నారా? భయంతో మాట్లాడుతున్నాడు, జగన్ పనైపోయింది. యువగళం జగన్ కి భయాన్ని పరిచయం చేసింది. ఆఖరికి అమ్మని చూసినా, చెల్లిని చూసినా జగన్ కి భయంతో వణికిపోతున్నాడని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కావలి బిపిఎస్ సెంటర్లో జరిగిన బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ... జగన్ ఈ మధ్య పదే పదే నేను మీ బిడ్డని అంటున్నాడు. ఇంకో ఛాన్స్ ఇవ్వండి అంటున్నాడు. ఎందుకో తెలుసా? ఆస్తి మొత్తం లాగేసి కన్న తల్లిని, చెల్లిని గెంటేసాడు అయినా ఆస్తి మీద ఆశ చావలేదు. ఇంకో ఛాన్స్ ఇస్తే నేను మీ బిడ్డనే కదా అని మీ ఇళ్లు, పొలాలు, ఆస్తులు రాసివ్వండి అని లాక్కుంటాడు. కల్యాణదుర్గం లో జగన్ రైతు దినోత్సవం రోజున దేశానికే అన్నం పెట్టే రైతన్నను అవమానించాడు జగన్. భోజనం బాగోలేదు, తినడానికి ప్లేట్లు లేవు, సభకి వచ్చిన రైతులు అట్ట ముక్కల్లో అన్నం పెట్టారు. అట్ట ముక్కల్లో అన్నం తింటున్న రైతుల్ని చూసిన తరువాత పేదలంటే జగన్ కి ఎంత కక్షో అర్థమైంది.

## నెల్లూరు జిల్లాలో యువగళం ప్రభంజనం

యువగళం..మనగళం..ప్రజాబలం. నెల్లూరు జిల్లాలో యువగళం ఒక ప్రభంజనం. జగన్ జెండా పీకేయడం ఖాయం. కావలిలో మాస్ జాతర అదిరి పోయింది. పోరాటాల గడ్డ కావలి. రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారు నివసించిన నేల కావలి. బిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం ఉన్న పుణ్య భూమి కావలి. ఎంతో ఘన చరిత్ర ఉన్న కావలి నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

## జగన్ పాలనలో పూటకో రేప్, గంటకో మర్డర్

జగన్ పాలనలో గంటకో కిడ్నాప్, పూటకో రేప్, రోజుకో మర్డర్. విశాఖని జగన్ క్రైం క్యాపిటల్ గా మార్చేసాడు. మొన్నే ఎంపీ భార్యా, కొడుకు కిడ్నాప్ అయ్యారు. ఇప్పుడు పదో తరగతి చదువుతున్న అమ్మాయిపై గ్యాంగ్ రేప్ జరిగింది. గన్ కంటే ముందు వస్తాడు అన్న జగన్ ఎక్కడ పడుకున్నాడు.

## ఐపిఎల్ టీమ్ పెడితే ఏం పేరు పెడతారు?

జగన్ ఒక జబర్దస్త్ కమిడియన్. ఈ మధ్యే ఏపీ కి కూడా ఐపీఎల్ క్రికెట్ టీం ఉండాలి అన్నాడు. నేషనల్ గేమ్స్‌కి సెలెక్ట్ అయిన ప్లేయర్స్ కి ఆర్థిక సాయం చెయ్యనివాడు ఐపీఎల్ క్రికెట్ టీం గురించి మాట్లాడుతున్నాడు. స్టేడియంలో ప్రాక్టీస్ చెయ్యడా నికి వెళ్లే ప్లేయర్స్‌కి ఎంట్రీ ఫీజు పెట్టి దోచుకుం టున్న జగన్ ఐపీఎల్ టీం పెడతాడా? జగన్ ఐపీఎల్ అనగానే సోషల్ మీడియా లో జనాలు ఒక ఆట ఆడుకున్నారు. ఈ మధ్యే ఒక పోస్ట్ చూసా, సైకో జగన్ ఏపీకి ఐపీఎల్ టీం ఉంటే ఏమి పేరు పెడతాడు అని? ఆప్షన్స్ చూసి నాకు నవ్వు ఆగ లేదు, ఆప్షన్స్ ఏంటో తెలుసా? 1) త్రీ క్యాపిటల్స్ 2.కోడి కత్తి వారియర్స్ 3. జేసీబీ నైట్ రైడర్స్ 4. బూమ్ బూమ్ ఛాలెంజర్స్.

## జగన్ డిల్లీ ఎందుకు వెళ్లాడు?

ఇప్పుడు మీకో క్విజ్ పెడతాను. జగన్ స్పెషల్ ఫ్లైట్‌లో మళ్లీ ఢిల్లీ ఎందుకు వెళ్లాడు? మొదటి ఆప్షన్ బాబాయ్ మర్డర్ కేసులో ఏ8 అవినాష్‌కి కాపాడటానికి. రెండో ఆప్షన్ ఏ9 గా జగన్ పేరు పెట్టకుండా ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడానికి. మూడో ఆప్షన్. భార్య భారతీరెడ్డి గారిని కేసు నుండి తప్పించాడనికి. నాలుగో ఆప్షన్. ఆల్ ది ఎబోవ్. ఇప్పుడు చెప్పండి పిన్ని పసుపు, కుంకుమ చెరిపే సింది ఎవరు? జగన్. పిన్ని తాళి తెంచింది ఎవరు? జగన్. చెల్లిపై నిందలు వేసింది ఎవరు? జగన్. బాబాయ్ మర్డర్ ఎవరి రక్త చరిత్ర? జగనాసుర రక్త చరిత్ర. జగన్ కులం క్యాష్..మతం క్యాష్.

## జగన్ పాలనలో బాదుడే బాదుడు

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బా దుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. కిలో టమాటో రూ.100, కిలో పచ్చిమిర్చి రూ.100,మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తా డు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. జగన్‌కి దమ్ముంటే స్టిక్కర్ ఇంటికి కాదు... కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్తపన్ను మీద, ఇంటి పన్ను మీదా వెయ్యాలి.

## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్!

జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్. జగన్ మహిళల్ని నమ్మించి ముంచేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహి ళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు.

## కష్టాలు చూశాను, కన్నీళ్లు తుడుస్తాను!

2వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు 3) దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం:- మహిళలకు ఉచిత ప్రయాణం.

## యువత భవితను దెబ్బకొట్టాడు!

జగన్ యువత భవిష్యత్తు పై దెబ్బకొట్టాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

## మోటార్లకు మీటర్లు - రైతు మెడకు ఉరితాళ్లు

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురు గుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మ హత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పు డు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20వేలు ఇస్తాం. జగన్ ఉద్యోగ స్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్య లేదు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# జగన్ పనైపోయింది... ఎవర్ని చూసినా భయపడుతున్నాడు!

4వ పేజీ తరువాయి

పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది.

## బిసిలంటే జగన్‌కు చిన్నచూపు

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. సైకోపాలనలో 26వేల బిసిలపై అక్రమకేసులు, నిధులు, కుర్చీలులేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. 15ఏళ్ల పిల్లాడిని పెట్రోల్ పోసి తగలబెట్టి చంపేస్తే సీఎం స్పందించలేదు. అమర్నాథ్‌గౌడ్ చేసిన తప్పేంటి? తన అక్కని వేధిస్తున్న వైసిపి కార్యకర్త వెంకటేశ్వరరెడ్డిని అడ్డుకున్నాడు.బీసీలుఅంటే జగన్‌కి చిన్నచూపు.అమర్నాథ్‌గౌడ్ బీసీ కాబట్టే జగన్ కుటుంబాన్ని పరామర్శించాడనికి కూడావెళ్లలేదు.మేం వచ్చాక అమర్నాథ్ గౌడ్‌ని చంపినవారిని కఠినంగాశిక్షిస్తాం.

## దళితులను చంపడానికి స్పెషల్ లైసెన్సులిచ్చాడు

డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు.దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దుచేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. తాడిపత్రిలో వైసిపి నేతల ఒత్తిడి తట్టుకోలేక దళిత సిఐ ఆనందరావు గారు ఆత్మహత్య చేసుకున్నారు. టిడిపి నేత జేసి ప్రభాకర్‌రెడ్డి, కార్యకర్తలపై కేసులు పెట్టాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఒత్తిడి చెయ్యడంతోనే ఆనందరావు గారు ఫ్యాన్‌కి ఉరి వేసుకొని చనిపోయారు. తాడిపత్రి వచ్చినప్పటి నుండి నాన్నకి టెన్షన్స్ పెరిగి ట్రాన్స్‌ఫర్ కోసం ప్రయత్నం చేసారని పెద్ద కుమార్తె భవ్యశ్రీ చెప్పింది.జగన్ ఆ కుటుంబానికి అన్యాయం చేసాడు. ఆనందరావు కుటుంబాన్ని టిడిపి ఆదుకుంటుంది.

## మైనారిటీలకూ చిత్రహింసలు

జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హజీరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్,విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధికి నిధులుకూడా ఇవ్వడంలేదు. టిడిపి అధికారంలోకి వచ్చినవెంటనే పాతపథకాలు అమలు చెయ్యడంతో పాటు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. రెడ్డి సోదరులు కూడా ఆలోచించాలి. 2019 ఎన్నికల్లో మీరు ఎంతో డబ్బు ఖర్చు చేసి కష్టపడి జగన్‌ని గెలిపించుకున్నారు.

## కావలిని అరాచకాలకు అడ్డాగా మార్చిన ఎమ్మెల్యే

కావలి కనకపట్నంగా మారుతుందని బ్రహ్మం గారు చెప్పారు. కావలిని కనకపట్నంగా మార్చేస్తారని మీరు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని రెండు సార్లు గెలిపించారు. ఆయన కావలిని కష్టాల పట్నంగా మార్చేసాడు. ఆయనకి పేరులో మాత్రమే ప్రతాపం ఉంది మనిషిలో ప్రతాపం లేదు. ప్రశాంతంగా ఉండే కావలి అరాచకాలకు అడ్డాగా మార్చేసాడు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాకు కావలిని కేర్ ఆఫ్ అడ్రస్‌గా మార్చేసాడు.ఆయన చేసిన అవినీతి గురించి, అరాచకాల గురించి తెలుసుకున్న తరువాత ఆయనకి ముద్దుగా అనకొండ అని పేరు పెట్టాను. దోచుకోవడం, దాచుకోవడం కావలి అనకొండ స్పెషాలిటీ. ఆఖరికి సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలను కూడా వదలడం లేదు ఈ అనకొండ. కప్పరాల తిప్పలో బిసి గురుకుల పాఠశాలకు చెందిన 4ఎకరాల భూమిని అనకొండ, ఆయన బినామీ బాల మురళీరెడ్డి కబ్జా చేసాడు.

## సెంటు పట్టాల పేరుతో భారీ స్కామ్

సెంటు స్థలాల పేరుతో భారీస్కాంకి పాల్పడ్డాడు అనకొండ. 15లక్షలు కూడా విలువచేయని భూములను తన బినామీల యాదగిరి, సుబ్బారావు, ప్రభాకర్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, రాణమ్మ, శివ కుమార్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి ద్వారా కొని ఎకరం 50లక్షలకు ప్రభుత్వానికి అమ్మేసాడు ఈ అనకొండ. సెంటు భూముల్లో అనకొండ అవినీతి ఎంతో తెలుసా? అక్షరాలా రూ.100కోట్లు. అవినీతికి సహకరించలేదని ఏకంగా కలెక్టర్‌నే ట్రాన్స్‌ఫర్ చేయించాడు అనకొండ. అనకొండ అనుచరులు వివేక్‌రెడ్డి, ప్రసాద్, మహేష్‌నాయుడు, రఘు, వెంకట్‌తో కలిసి కావలి రూరల్, బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాలో విచ్చలవిడిగా గ్రావెల్‌ను తవ్వి కోట్లు సంపాదించారు. ప్రతిరోజూ 300లారీల గ్రావెల్ లేపేస్తున్నాడు అనకొండ.

## పొరుగు రాష్ట్రాలకు ఇసుక అక్రమ రవాణా

ఇసుక అక్రమరవాణాకు కావలిని అడ్డాగామార్చేసాడు. సముద్రపు ఇసుక మిక్స్‌చేసి మరీ ఇతర రాష్ట్రాలకు అమ్మేస్తున్నాడు ఈ అనకొండ.రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని కలక్షన్ పాయింట్‌గా మార్చుకున్నాడు అనకొండ. ప్రతిరిజిస్ట్రేషన్‌కి కప్పం కట్టాల్సిందే. రిజిస్ట్రేషన్ కార్యాలయంద్వారా అనకొండ ఒక రోజు కలక్షన్ ఎంతో తెలుసా? రూ.15లక్షలు. కావలిని అక్రమ లే అవుట్లకు కేంద్రంగా మార్చేసాడు. అక్రమ లేఅవుట్లు వేసేవారి దగ్గర ఎకరాకు 5 నుండి 10లక్షలు వసూలు చేస్తున్నాడు ఈ అనకొండ.

## కరుణాకరణ్‌ను వేధించి చంపేశారు!

కావలికి చెందిన దళితుడు కరుణాకర్‌ని వేధించి చంపేసాడు ఈ అనకొండ. కరుణాకర్ సాగు చేసుకుంటున్న చేపల చెరువుని లాక్కుని హింసించి ఆత్మహత్య చేసుకునేలా చేసారు. కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శించడానికి నేనువస్తే అడ్డుకునే ప్రయత్నం చేసారు. అనకొండ దళితుడు కరుణాకర్‌ని మింగేస్తే, మీ లోకేష్ కరుణాకర్ కుటుంబాన్ని ఆదుకున్నాడు. తనకా పెట్టిన ఇంటిని విడిపించి కరుణాకర్ కుటుంబానికి ఇచ్చింది మీ లోకేష్. కరుణాకర్ ఏ పార్టీకి చెందిన వాడో మీకు తెలుసా? వైసిపి. అంటే సొంతపార్టీ కార్యకర్తలను కూడా మింగేసాడు ఈ అనకొండ. దళిత యువకుడు హర్ష ను పార్టీలో చేరమని అక్రమ కేసులు పెట్టి వేధించాడు అనకొండ. ఎమ్మెల్యే ఇంటి ముందు హర్ష పురుగుల మందు తాగాడు. అతనికి వైద్యం చేయించింది టిడిపి పార్టీ. పెట్రోల్ బంక్‌లో పనిచేసే దళిత యువకుడు తేజపై అనకొండ గ్రావెల్ మాఫియా దాడి చేసి దారుణంగా కొడితే నో కేస్. అనకొండ అవినీతిని ప్రశ్నిస్తే మహిళల మీద దాడులు, మీడియా వారిపై దాడులు, దళితులపై దాడులు.

## టిడిపి హయాంలోనే కావలి అభివృద్ధి!

టిడిపి హయాంలో కావలి అభివృద్ధి లో నంబర్ 1. రోడ్లు, సిసి రోడ్లు, పేదలకు ఇళ్లు, సాగు, తాగు నీటి ప్రాజెక్టులు నిర్మించింది టిడిపి. అక్వా ఎగుమతుల్లో కావలిని నంబర్1 చేసాం. నీరుచెట్టు పథకం కింద చెరువులను అభివృద్ధి చేసాం. మత్స్యకారులకు వలలు,సైకిళ్లు, మోటారు బోట్లు, ఆటోలు, ట్రక్కులు, ఐస్ బాక్స్‌లు ఇచ్చాం. ఫిషింగ్ హార్బర్ తెచ్చింది టిడిపి. కానీ మీరు ఏంచేసారు. పాలిచ్చే ఆవుని వద్దనుకోని తన్నేదున్న పోతును తెచ్చుకున్నారు. అనకొండ ఎంత చేతగాని వాడో నేను చెప్పడం కాదు, నియోజకవర్గంలో వైసిపి నేతలు, కార్యకర్తలే ఒక పాంప్లెట్ వేసి పంచుతున్నారు. ఇదిగో నాకు కూడా ఇచ్చారు.

## దోచుకోవడం తప్ప చేసిందేమిటి?

అనకొండ కావలిని దోచుకోవడమే తప్ప చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా అని ప్రశ్నిస్తూ పాంప్లెట్ వేసారు. అనకొండే కాదు, జగన్ కూడా కావలి ప్రజల్ని మోసం చేసాడు. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కోసం రూ.35 కోట్లు, బైపాస్ కెనాల్ కు రూ.20 కోట్లు, ట్రంక్ రోడ్డు విస్తరణకు రూ.15 కోట్లు, ఇందిరమ్మ కాలనీలో మౌలిక సదుపాయాల కోసం రూ.80కోట్లు కేటాయించాడు. కావలికి సీఎం కేటాయించిన రూ.150కోట్లు ఎక్కడ? ఒక్క రూపాయి వచ్చిందా? ఒక్క పని పూర్తి అయ్యిందా? అనకొండ వేసిన శిలాఫలకాలు తప్ప అభివృద్ధి అడ్రస్ లేదు. ట్రంక్ రోడ్డు విస్తరణ పనులు బబుల్ గమ్‌లా సాగుతూనే ఉన్నాయి. పనులు పూర్తి చెయ్యడు. తుమ్మలపెంట రోడ్డు ఘోరంగా ఉంది. ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతున్నా అనకొండ రోడ్డు వెయ్యడు. కావలి టౌన్‌ని 100 గ్రామాలతో అనుసంధానం చేసే పెద్దపవని ఫ్లైఓవర్ పనులు పూర్తిచెయ్యలేని వేస్ట్ ఎమ్మెల్యే ఈ అనకొండ.

## కావలిలో డ్రైనేజి వ్యవస్థ దారుణం

కావలిలో డ్రైనేజ్ వ్యవస్థ దారుణంగా ఉంది. చిన్న వర్షం వస్తే డ్రైనేజ్ పొంగి ప్రజలు నరకం చూస్తున్నారు. కావలి పట్టణ ప్రజలు దాహంతో అల్లాడిపోతుంటే, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించి నీటిని అందించింది టిడిపి. మిగిలిన పనులు పూర్తి చెయ్యలేని చెత్త ఎమ్మెల్యే ఈఅనకొండ. కావలి టౌన్‌లో కరెంట్ ఎప్పుడు ఉంటుందో,ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. అది అనకొండ పనితనం. రకరకాల పన్నుల పేరుతో ప్రజల్ని, వ్యాపారస్తులను వేధించి మున్సిపాలిటీ పరిధిలో పన్నులు వసూలు చేస్తున్నారు. కానీ ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడం లేదు. మున్సిపాలిటీ నిధులు మాత్రం స్వాహా చేస్తున్నాడు అనకొండ.

## శిలాఫలకాలు ఏమయ్యాయి?

అనకొండ వేసిన శిలాఫలకాల లిస్ట్ చదువుతాను అవన్నీ అయ్యాయో లేదో మీరే చెప్పాలి. పార్కులు, రోడ్లు, బ్రిడ్జ్‌లు, శ్మశానాలు, ఇండోర్ స్టేడియం, కేంద్రీయ విద్యాలయం,ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్, ఇందిరమ్మ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్... వీటిలో ఒక్క పని అయినా పూర్తి అయ్యిందా? ఎలాగో అనకొండ ఇంటికి పోయే టైం దగ్గర పడింది. ఆయన వేసిన శిలాఫలకాలు అన్ని ఆయన ఇంటికే పంపుదాం.అతని చేతగాని తనానికి గుర్తుగా ఇంట్లో పెట్టు కుంటాడు.

## భూఅక్రమాలపై సిట్ వేస్తాం!

వరి రైతులు అనేక ఇబ్బందుల్లో ఉన్నారు టిడిపి హయాంలో ఎకరాకు రూ.20వేల పెట్టుబడి అయితే జగన్ పాలనలో రూ.40వేలు అవుతుంది. ఒక్క నెల్లూరుజిల్లాలోనే నాలుగేళ్లలో రైతులు రూ.3,400 కోట్లు నష్టపోయారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వరి రైతులకు పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం. అనకొండ భూఅక్రమాలపై సిట్ వేస్తాం.మింగిన డబ్బుమొత్తం కక్కిస్తాం. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని అనకొండ వేధించాడు. టిడిపి కార్యకర్తల జోలికి వచ్చిన ఏఒక్కరినీ వదిలి పెట్టను.

మార్పు కోసం యువగళం

చైతన్యరథం

# డ్రెయిన్లను కూడా వదలని వైకాపా బకాసురులు!



కావలి నియోజకవర్గం అమలదిన్నె వద్ద వైసిపి నేతలు డ్రెయిన్ ను ఆక్రమించి లేఅవుట్ వేసిన ప్రాంతంలో యువనేత లోకేష్ సెల్ఫీదిగారు. రాష్ట్రంలో వైసిపి దొంగలు కబ్జాకు కాదేది అనర్హమంటూ యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతున్నారు. కొండలు, గుట్టలు, శ్మశానాలు, డ్రెయిన్లను సైతం వదలకుండా మింగేస్తున్నారు. ఇది కావలి నియోజకవర్గం ఆములదిన్నె బిట్-2 పరిధిలో రోడ్డు వెంట ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి అనుచరుడు కాటా శ్రీనివాస రెడ్డి కొండపి డ్రెయిన్ ను పూడ్చేసి వేసిన లే అవుట్. రోడ్డును అనుకొని 15ఎకరాల డ్రెయిన్‌ను ఆక్రమించడమేగాక రతూములను కూడా పూడ్చేశారు. ఫలితంగా రైతుల పొలాలు ముంపునకు గురవుతున్నాయి. ఎవరు ఏమైపోయినా ఫర్వాలేదు, తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నిండాలన్న జగన్‌రెడ్డి గారి సిద్ధాంతాన్నే అయన సామంతరాజులు ఫాలో అవుతున్నారు. తమకు లైవ్ లో నరకం చూపిస్తున్న జె-గ్యాంగ్ కు చుక్కలు చూపించేందుకు జనం వేయికళ్లతో ఎదురు చూస్తు న్నారంటూ లోకేష్ విరుచుకుపడ్డారు.

## ఫేక్ జగన్ జనాన్ని వంచించాడు!

వైఎస్ జయంతిరోజుకు అవ్వాతాతలకు 3వేల పెన్షన్ ఇస్తానని మాటతప్పి, మడమ తిప్పిన జగన్ పై టిడిపి యువనేత నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరరుచుకుపడ్డారు. జగన్‌రెడ్డి చదువు ఫేక్. బతుకు ఫేక్. పెట్టిన పార్టీఫేక్. ఇచ్చిన హామీలు ఫేక్. మొత్తం పాలనే ఫేక్. ప్రతీ ఏటా జనవరి 1న జాబ్ కేలండర్ ఇస్తానని నిరుద్యోగుల్ని నిండాముంచాడు. వారంలోగా సీపీఎస్ రద్దు అని ఉద్యోగుల్ని వంచించాడు. 2021లో పోలవరం పూర్తి చేస్తానంటూ ప్రజల్ని మోసగించాడు. మద్యనిషేధం చేస్తానని గద్దెనెక్కి ప్రాణాంతక మద్యం అమ్ముతూ మహిళల తాళిబొట్లు తెంపేస్తున్నాడు. చివరికి తన మోసపు హామీలకి తండ్రిని సాక్షిగా పెట్టిన దుర్మార్గుడు సైకో జగన్. తన తండ్రి జయంతి రోజైన 2023 జూలై8 నాటికి అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగుల పింఛను రూ.3000 చేస్తామని నిండుసభలో ముఖ్యమంత్రి హెూదాలో హామీ ఇచ్చి నిస్సహాయులైన పింఛనర్లని వంచించాడు సైకో జగన్. జనం నిన్నెందుకు నమ్మాలి జగన్‌అంటూ లోకేష్ నిలదీశారు.

## ఇళ్లు నిర్మించి ఇవ్వాలి : తుమ్మలపెంట పట్టపుపాలెం గ్రామస్తులు

కావలి అసెంబ్లీ నియోజకవర్గం తుమ్మలపెంట పట్టపుపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామం సముద్ర తీరానికి సమీపంలో ఉంది. గ్రామంలో నివసించేవాళ్లు మొత్తం మత్స్యకారులే. మాకు ఇళ్ల పట్టాలు లేవు. అటవీ భూమిని మార్పిడి చేసి బీసీలకు గృహ నిర్మాణ పథకం చేయాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి.

### స్థలాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇస్తాం

జగన్మోహన్ రెడ్డికి మత్స్యకారుల ఓట్లపై తప్ప వారి సంక్షేమంపై శ్రద్ధ లేదు. సముద్రతీర ప్రాంతాల్లో మత్స్యకారుల సంక్షేమాన్ని చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తుమ్మలపెంట పట్టపుపాలెం గ్రామస్తులకు ఇళ్లస్థలాలతో ఇళ్లు నిర్మించి ఇస్తాం. మత్స్యకారుల సంక్షేమానికి గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం.



## రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తిచేయాలి: కావలి పట్టణ ప్రజలు

కావలి వైకుంఠపురం సర్కిల్‌లో పట్టణ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. వైకుంఠపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయాయి. దీంతో కావలి ట్రంక్ రోడ్డుకు వెళ్లాలంటే జనతాపేట వైపు మెయిన్ రోడ్డుకు వెళ్లాల్సివస్తోంది. చుట్టూ తిరిగి వెళ్లాలంటే 6కిలో మీటర్లు అదనంగా తిరగాల్సి వస్తోంది. సంవత్సరాల తరబడి మేం ఈ విధంగా సమస్యల్ని ఎదుర్కొంటున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక అగిపోయిన రైల్వే ఓవర్ బ్రిడ్జి పనిని పూర్తిచేయాలి.

### పనులు పూర్తిచేస్తాం

జగన్మోహన్‌రెడ్డి పాలనలో విధ్వంసమే తప్ప అభివృద్ధికి తావులేదు. రకరకాల పేర్లతో పన్నుల బాదుడు తప్ప పట్టణాల్లో ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలేదు. పట్టణాల్లో రోడ్లన్నీ గోతులమయమైన తట్టమట్టి పోసే దిక్కులేకుండా పోయింది. కాంట్రాక్టర్లకు జగన్‌రెడ్డి ప్రభుత్వం 1.30 లక్షల కోట్ల బిల్లులు పెండింగోరు ప్రభుత్వాన్ని చూసి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకురావడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వైకుంఠపురం రైల్వే బ్రిడ్జి పనులను పూర్తిచేస్తాం. కావలిలో మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం.

## తాగునీటకి కొత్త పైపులైన్లు వెయ్యాలి: కొనదిన్నె గ్రామస్తులు

కావలి నియోజకవర్గం కొనదిన్నె గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 200కుటుంబాలు నివసిస్తున్నాయి. మా గ్రామంలో తాగునీటి పైపులైన్లు నిత్యం రిపేర్లు వస్తున్నాయి, కొత్త లైన్లు వేయాలి. గ్రామంలో డ్రైనేజీలు లేకపోవడంతో మురికినీరు రోడ్లపైకి వచ్చి దోమల బెడద అత్యధికంగా ఉంది. గౌడ కులస్తులకు శ్మశానవాటిక చుట్టూ ప్రహరీగోడ, గేటు నిర్మించాలి. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు అప్పు చేసి కట్టాం. కానీ బిల్లులు ఇవ్వడం లేదు.

### గ్రామసీమలకు గతవైభవం

జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామాలను పూర్తిగా నిర్లక్ష్యంచేశారు. గ్రామ పంచాయితీలకు చెందిన 9వేలకోట్లను సర్పంచ్‌లకు తెలియకుండా జగన్ ప్రభుత్వం దొంగిలించింది. ప్రస్తుతం పంచాయితీ ల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేని దుస్థితి నెలకొంది. శ్మశానాలను సైతం వైసిపి పిశాచాలు వదలకుండా కబ్జా చేస్తున్నాయి. పేదల ఇళ్లకు కేంద్రం ఇచ్చిన డబ్బును కూడా జగన్ పక్కదారిపట్టించారు. టిడిపి అధికారంలోకి రాగానే గ్రామసీమలకు గతవైభవం తెస్తాం. పేదల ఇళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తాం.

## అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలి

### మాల మహానాడు ప్రతినిధులు

కావలి అంబేద్కర్ సెంటర్‌లో కావలి డివిజన్ మాలమహానాడు ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కావలి రెవెన్యూ డివిజన్ హెడ్ క్వార్టర్ అయినా నేటికీ అంబేద్కర్ భవన్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. టీడీపీ పాలనలో భవనం కోసం నిధులు మంజూరు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రికి దరఖాస్తులు ఇచ్చినా ఫలితం లేదు. దళితులు ఎక్కువగా ఉన్న కావలి, ఉదయగిరి ప్రాంత ప్రజలకు అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలి.

### నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం

దళితుల ఓట్లతో అధికారాన్ని చేపట్టిన జగన్.. దళితులపైనే కక్షగట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు. గత నాలుగేళ్లలో రూ.28,147కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళితద్రోహి జగన్. దళితుల సంక్షేమానికి గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27సంక్షేమ పథకాలను రద్దుచేశారు. బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్, అంబేద్కర్ విదేశీవిద్య వంటి పథకాలను రద్దుచేసి తీవ్ర అన్యాయంచేశారు. జగన్ ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించిన దళితులపై వైసిపి గూండాలు దాడులు, హత్యలకు తెగబడుతున్నారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేయడానికి జగన్ ప్రభుత్వం అరాచకశక్తులకు స్పెషల్ లైసెన్సులు ఇచ్చింది. డాక్టర్ సుధాకర్ నుంచి డాక్టర్ అచ్చన్న వరకు ఎందరో దళితులను జగన్ ప్రభుత్వం పొట్టనబెట్టుంది. దళితుల సంక్షే మానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది. అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ ప్రభుత్వం రద్దుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. కావలిలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.



# ప్రభంజనం.. యువగళం 2,000 కి.మీ. మైలురాయి నేడే!

ఎంతో రాజకీయ ఉత్కంఠ, విభిన్న అంచనాల నడుమ మొదలైన తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు 'యువగళం' పాదయాత్ర నేడు సగభాగం పూర్తిచేసుకుని మరో మైలు రాయిని దాటనుంది. 400 రోజుల్లో 4,000 కిలో మీటర్ల పాదయాత్ర లక్ష్యంతో ఈ సంవత్సరం జనవరి 27న కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం నుండి ప్రారంభమైన ఈ చారిత్రాత్మక ప్రయత్నం 153వ రోజైన మంగళవారం కావలి నియోజకవర్గంలోని కొత్తపల్లి వద్ద 2,000 కిలోమీటర్ల మైలురాయిని దాటనుంది.

- అపూర్వం.. అనూహ్యం.. అవిరామంగా లోకేశ్ యాత్ర
- పెల్లుబుకుతున్న నిశ్శబ్ద ప్రజా విప్లవం
- రానున్న మార్పుకు సంకేతం
- యువగళం దెబ్బకు గుడుల్లో ప్రమాణాలు చేస్తున్న అవినీతి తిమింగలాలు
- లోకేష్‌ని అవహేళన చేసి రెచ్చగొట్టిన జగన్ బృందం పశ్చాత్తాపం

ప్రజాస్వామ్యంలో తామెన్నుకున్న నేతల పాలన ప్రజాకంటకంగా సాగుతున్నప్పుడు ప్రజల్లో అసంతృప్తి, అసహనం, నిరసన, నివురుగప్పిన నిప్పులా రగులుతుంటాయి. అట్టి ప్రజాభిప్రాయానికి ఒక గొంతుకగా మారి ఒక నాయకుడు ప్రజల మధ్యకొచ్చి మీకోసం నేనున్నానంటూ నడుం కట్టి నిరంతరం ఆ ప్రజల తరపున గళం విప్పినప్పుడు ప్రజలు బయటికొచ్చి ఒక ఉద్యమాన్ని సృష్టిస్తారు. యువనేత లోకేశ్ ఎంతో సంకల్పంతో చేపట్టిన యువగళంయాత్ర గత 5 నెలలుగా రాష్ట్రంలో ఒక మహా ఉద్యమానికి కేంద్ర బిందువై... రోజు రోజుకి ప్రభంజనంలా మారుతూ.. నిర్లిప్తతకు, నిర్వేదానికి గురైన ప్రజల్లో ఒక స్పష్టమైన ఆశా జ్యోతిని వెలిగించి, ప్రజలు ఆశిస్తున్న మార్పు దిశగా ఎంతో విశ్వాసంతో వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతోంది.

## ప్రజా గళానికి ప్రత్యేక యువగళం

ఈఉద్యమాన్ని నడిపిస్తున్న యువనేత లోకేష్ యువగళం యాత్రకు అద్వితీయమైన,అనూహ్యమైన ప్రజాస్పందన లభించటం రాష్ట్రంలో సాగుతున్న జగన్‌రెడ్డి ప్రజాకంటక పాలనపట్ల ప్రజల్లో పెల్లుబుకుతున్న వ్యతిరేకతకు అద్దం పడుతోందని రాజకీయ పరిశీలకుల భావన. సరైన సమయంలో ప్రజలమధ్యకు వచ్చివారి గళానికి ప్రతీకగామారి.. జగన్ పాలన వైఫల్యాలను, వాటి స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక అరిష్టాలను వివరిస్తూ జనగళమే యువగళమంటూ నినదిస్తున్న యువనాయకుడు లోకేష్ అన్నివర్గాల ప్రజలమన్ననలు పొందుతున్నారు.

## జగన్ కుటిలత్వం

యువగళం యాత్రను అడ్డుకోవడానికి జగన్‌రెడ్డి రాజకీయ,అధికార గణం ఎన్నిప్రయత్నాలుచేసినా ఎంతో ప్రణాళికాబద్ధంగా, వినూత్నంగా సాగుతున్న యువగళం యాత్ర ఒక సంచలనంగా మారింది. ముఖ్యంగా.. రాజకీయ ప్రత్యర్థుల నిరంతర సవాళ్ల నడుమ సంయమనం కోల్పోకుండా ఎంతో రాజకీయ పరిణితితో నారా లోకేష్ వ్యవహరిస్తున్న తీరు, ఆశించిన లక్ష్యాలను సాధించే వైనం అందరినీ అబ్బురపరుస్తోంది. వినూత్న రీతిలో ప్రజలకు చేరువ అవుతూ, వారి కష్ట నష్టాలను పూర్తిగా అవగాహన చేసుకుంటూ కొనసాగుతున్న లోకేష్ యువగళం యాత్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి, ఆయన భజన గణానికి ముచ్చె మటలు పట్టిస్తోంది.

లోకేష్ యాత్రను అడ్డుకునే దురుద్దేశంతో యాత్ర ప్రారంభమైన చిత్తూరు జిల్లాలో రెండు రోజులకి ఒక కేసు చొప్పున జగన్ ప్రభుత్వం 25 కేసులు పెట్టించింది. లోకేష్‌పై పెట్టిన కేసులే కాక పలువురు టీడీపీ సీనియర్ నాయకులు అచ్చెన్నాయుడు, అమర్నాథ్‌రెడ్డి, పులివర్తి నాని, నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తదితరులపై కూడా పోలీసులు అక్రమకేసులు బనాయించారు. లోకేష్ ప్రచారరథం, సౌండ్ సిస్టమ్, మైక్, స్టూల్‌తో సహా అన్నింటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లోకేష్‌పై వ్యక్తిగత నిందలకు దిగజారారు. అయితే.. ఈ ప్రభుత్వ దుశ్చర్యల వల్ల యాత్రకు,లోకేష్‌కే మేలు జరుగుతుందన్న సమాచారంతో జగన్ ప్రభుత్వం కొంత మేరకు వెనకడుగు వేయాల్సిన పరిస్థితి యువ గళం యాత్ర విజయానికి నిదర్శనమని పరిశీలకులు భావిస్తున్నారు.

## నవ్యత-నిబద్ధత

వినూత్న రీతిలో నారా లోకేష్ వివిధ వర్గాల ప్రజలతో మమేకమౌతూ, వారి సమస్యలను, కష్ట నష్టాలను ఆకళింపు చేసుకుంటూ వాటి పరిష్కారానికి రానున్న తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టే చర్యలపై హామీలిస్తూ తన యాత్రను ఎంతో నిబద్ధతతో నడుపుతూ దానికి ఒక సార్థకతను కల్పించటం యువగళం యాత్ర విశేషం. యాత్రకు వచ్చినవారితో సెల్ఫీలు, జగన్ ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్‌లు ఈ యాత్రకు ప్రత్యేక ఆకర్షణలుగా మారాయి. ప్రతి రోజు ఇప్పటివరకు తనను కలవటానికి వచ్చిన 2,25,000 మంది కార్యకర్తలు, అభిమానులతో లోకేష్ సెల్ఫీలు దిగటమే కాక ఆఫొటోలను వారందరికి పంపే ఏర్పాట్లు చేశారు. సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా టీడీపీ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల విజయగాథలు, ఆరంభ శూరత్వంతో కూడిన జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ లోకేష్ విసిరే 'సెల్ఫీ ఛాలెంజ్' జగన్ ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టింది. పెనుకొండ నియోజకవర్గంలో యాత్ర సాగుతున్నప్పుడు పాలసముద్రం కియా కార్ల ఫ్యాక్టరీ వద్ద యువనేత విసిరిన సెల్ఫీ ఛాలెంజ్ ప్రజల్లోకి బాగా చొచ్చుకుపోయి జగన్ నిర్వాకాన్ని వెల్లడించింది.



చైతన్యరథం

# ప్రభంజనం.. యువగళం

# 2,000 కి.మీ. మైలురాయి నేడే!

## యువగళం ప్రభావం

యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంచనాలకు మించి తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగించటంలో లోకేష్ కృషి, యువగళం యాత్ర వలన ప్రజల్లో వచ్చిన మార్పు కొంతమేరకు ప్రతిబింబించాయని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ఇట్టి శుభారంభంతో కదులుతున్న యువగళం యాత్ర నాలుగు వేల కిలోమీటర్లు పూర్తయ్యే సరికి దీని ప్రభావం ఇంకా తీవ్రంగా మారి జగన్‌రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనకు తప్పక చరమ గీతం పాడుతుందని వారంటున్నారు.

వివిధ ప్రజా సముదాయాలతో సమావేశమై వారి సమస్యలను అవగాహన చేసుకోవటంతో పాటు నారా లోకేష్ పాల్గొంటున్న ప్రత్యేక కార్యక్రమాలకు ఆయా వర్గాల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ దిశలో... నెల్లూరులో 'మహాశక్తితో లోకేష్' పేరున చేపట్టిన మహిళలతో ముఖాముఖి కార్యక్రమం, కడపలో 'మిషన్ రాయలసీమ' పేరుతో మేథావులు, ప్రముఖులతో జరిగిన చర్చలు, తిరుపతిలో 'హలో లోకేష్' పేరున యువతతో సమావేశం, అనంతపురం జిల్లాలో సింగనమలలో నిర్వహించిన 'రైతన్నతో లోకేష్ ' కార్యక్రమం, ఆదోని నియోజకవర్గంలో తుంబళం క్రాస్ వద్ద జరిగిన 'పల్లె ప్రగతి కోసం లోకేష్', కర్నూలులో ముస్లిం మైనార్టీలతో నిర్వహించిన 'లోకేష్‌తో గుప్తగు' విజయవంతమయ్యాయి.

## అవినీతి అనకొండలకు హడల్

యాత్రలో భాగంగా వివిధ నియోజకవర్గాల్లో ఆయా వైసీపీ ఎమ్మెల్యేల అరాచకాలు, ఆక్రమణలు, అవినీతి దందాలపై ఆధారాలతో సహా ధ్వజమెత్తుతూ అధికార పార్టీ అవినీతి తిమింగలాల బండారాలను బయట పెడుతుండటంతో.. లోకేష్ వస్తున్నారంటే ఎమ్మెల్యేలు భయపడే పరిస్థితి నెలకొంది. ఈ నెల 7న నెల్లూరు లో జరిగిన బహిరంగ సభలో మాజీ మంత్రి అనిల్ కుమార్ కు చెందిన అక్రమాలను ఎండగట్టడమే కాక, మరుసటి రోజు అక్రమాస్తుల తాలూకు డాక్యుమెంట్లను సైతం విడుదల చేసి సంచలనం సృష్టించారు లోకేష్. దీంతో.. అనిల్ తానెలాంటి అక్రమాలకు పాల్పడలేదని దేవుని గుడిలో ప్రమాణం చేయాల్సి వచ్చింది.





## నినాదాలతో జోష్

పదునైన నినాదాలతో లోకేష్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, ఆయన అనుచరగణాన్ని హడలెత్తిస్తూ.. టీడీపీ కార్యకర్తలు, అభిమానుల్లో జోష్ కలిగిస్తున్నారు. 'కటింగ్.. ఫిటింగ్ మాస్టరు' జగన్ అని వివరిస్తూ... ఎన్నికల అనంతరం తొలి ఫలితాలు చూసే జగన్ పారిపోతాడని... ఆడపడుచులవైపు కన్నెత్తి చూడాలంటే భయపడేలా చేస్తామని... రాష్ట్ర భవిత కోసం విజన్‌ఉన్న చంద్రబాబు కావాలా... ప్రిజన్‌లో ఉండే జగన్ కావాలా అంటూ కార్యకర్తలను చైతన్య పరుస్తున్నారు యువనేత.



## రాయలసీమలో సూపర్ సక్సెస్

ఇప్పటివరకు నారా లోకేష్ 53 అసెంబ్లీ నియోజకవర్గాలలో 135మండలాలు, 1,297 గ్రామాల మీదుగా యాత్రచేశారు. 5రచ్చబండ కార్యక్రమాలు, 49 బహిరంగ సభలు, 118 ముఖాముఖి సమావేశాల్లో ఆయనపాల్గొన్నారు. వివిధవర్గాల ప్రజల నుంచి 2,895రాత పూర్వక వినతిపత్రాలు ఆయన స్వీకరించారు. ఇప్పటి వరకు యువనేత లోకేష్ సుమారు 30లక్షల మంది ప్రజలను కలుసుకోవటం,చర్చించటం, వారిని ఉద్దేశించి ప్రసంగించటం చేశారు. రాయలసీమలో యాత్రకు వచ్చిన విశేషస్పందన మార్పుకు చిహ్నంగా భావిస్తున్నారు. ఆధార రహితమైన వ్యక్తిగత దూషణలతో లోకేష్ ఆత్మ స్థైర్యాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బకొట్టాలనే దురుద్దేశంతో జగన్ భజనగణం ఆయనను అవహేళన చేసింది. అయినా ఎమ్మెల్సీగా, మంత్రిగా నిబ్బరంతో, సంయమనంతో వ్యవహరించిన లోకేష్ గత 5 నెలలుగా సంకల్పబలంతో యువగళం యాత్రను చేస్తూ వ్యక్తిగా,రాజకీయ నాయకుడిగా ఎన్నో మెట్లు పైకి ఎదగటంతో రానున్న కాలంలో ఆయన ఓ పెద్ద సవాల్‌గా మారారని గుర్తించి,మొదట్లో లోకేష్‌ను అవహేళనచేసిన జగన్ భజనగణం తప్పుచేశామని అనుకుంటున్నట్లు భోగట్టా.

"నియంతృత్వం వాస్తవమైనప్పుడు విప్లవం చేయటం హక్కు"అని 19వ శతాబ్దపు ప్రముఖ ఫ్రెంచ్ రచయిత విక్టర్ హ్యూగో వ్యాఖ్యానించారు. మనసా, వాచా అన్ని విషయాల్లో జగన్‌రెడ్డి నియంతగా వ్యవహరిస్తున్నప్పుడు ఆవైఖరికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయటం ప్రజల హక్కు. పీడిత ప్రజలు అట్టి తమ హక్కును సద్వినియోగం చేసుకోవటంలో నారా లోకేష్ ఒక ప్రబల సాధనంగా మారటం ప్రశంసనీయం. ఆయన ప్రయత్న విజయం మన రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా.







చైతన్యరథం

# యువతే రాష్ట్రానికి భవిత !

మహాత్మాగాంధీ. యువకులారా లేవండి, ధైర్యసాహసాలతో ముందుకు కదలండి అంటూ దేశ సంగ్రామం జరుగుతున్న రోజుల్లో వివేకానందుడు చెప్పిన మాటలు ఆంధ్రప్రదేశ్ లో వున్న యువతకి మేలుకొలుపు కావాలి. నవ్యాంధ్రా నవనాడులను నలుచుకు తింటున్న,తమ బతుకులను, భవిష్యత్‌ను నాశనం చేస్తున్న అవినీతి, అరాచక, అనైతిక, అసమర్ధ పాలకులను పార ద్రోలేవిధంగా మరో స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో క్విట్ జగన్ అనే నినాదంతో యువజనం కదం తొక్కాలి.దార్శనికత మచ్చుకైనా కనపడని వ్యక్తి ఏలుబడిలో యువతకి వర్తమానమే కాదు భవిష్యత్ కూడా లేదని యువత గుర్తించాలి. నేడు దోచుకొనే వారు కాదు దోవచూపే వారు కావాలి యువతకి.నైతిక విలువలు ప్రజ్వరిల్లంప చేసి ప్రగతి పథం వైపు నడిపించే సమర్ధవంత మైన, దార్శనికత వున్న నాయకత్వం అవసరం. ఆదర్శాలు నూరిపోసి యువతని బురిడి కొట్టించి అధికారం లోకి వచ్చి యువత భవితను అంధకారం చేసిన వాస్తవాన్ని గుర్తించాలి. అసమర్ధత, అవినీతి, అవ్యవస్థ, స్వార్ధం వంటి సమస్యలు యువత ముందు వున్న సవాళ్ళు.యువత క్రియాశీలంగా వ్యవహరించవలసిన తరుణం ఇది.రాష్ట్రంలో ఎక్కడ చూసినా యువతే కనిపిస్తున్నారు.వారిలో అత్యధికులు స్వయం ఉపాదికల్పన,ఉద్యోగ ప్రయత్నాల్లో వున్న వారే.తమ భవిష్యత్ ను తీర్చి దిద్దు కోవాల్సిన భాధ్యత యువతదే. అసమర్థుల, అక్రమార్కుల, అవినీతి పరుల పాల పడిన భావి నవ్యాంధ్రా నిర్మాణం గాడిలో పడాలి అంటే యువజనమే కీలకం. ఆ దిశగా యువతరం ముందడుగు వెయ్యాలి. గత ఎన్నికల ముందు యువతకు ఎన్నో హామీలిచ్చి యువతని బులిపించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమను ఉద్దరించింది ఏమిటని ప్రశ్నించుకోవాలి. ప్రశ్నవినపడకుండా గొంతు నొక్కే నియంతలను నిలదీసే నైతిక బలిమికి యువతే ప్రాతిపదిక కావాలి.అసమర్ధ పాలన యువత గౌరప్రద జీవనాన్ని నాశనం చేసింది.నిరుధ్యోగం,పేదరికం బారిన పడి యువత కుంగి పోతుంది. ప్రజలేన్నుకొన్న ప్రభుత్వం ప్రజల అవసరాలు తీర్చడానికి కాకుండా దోపిడి విధానాన్ని కొనసాగిస్తూ ప్రజలను ఆస్తులను తమ ఆస్తులుగా భావించి అమ్మేస్తున్నారు. దోపిడీ చేస్తున్నారు. అయిన వారికి కోట్ల విలువ చేసే ఆస్తులు కారు చౌకగా అమ్మేస్తున్నారు. తాయిలాల ఉరవడిలో కొట్టుకు పోతున్న యువత విచక్షణ లేకుండా ఓట్లు వేయడం వలన ఇలాంటి పరిస్థితులు ఉత్పన్న మవుతున్నాయి. నేడు నిజం తెలుసు కొని ప్రతి దాన్ని ప్రశ్నించే సంస్కృతికి యువత అలవాటు పడాలి. యువత తలుచుకొంటే సాధ్యం కానిది లేదు. యువత కొత్త ఎజెండాతో తమ భవిష్యత్‌ను నిర్ధే శించుకోవాలి. ప్రశ్నించే అవసరం, అవకాశం, హక్కు రాజ్యాంగం కల్పించింది. తమ వైఫల్యాలకు, అవినీతికి సమాధానం చెప్పలేక ప్రభుత్వం బలవంతంగా, క్రూరంగా నోరు మూయించే ప్రయత్నం చేస్తున్నది. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో యువతకు కొత్తగా జరిగిన మేలు ఏమిటో ప్రశ్నించుకోవాలి.జగన్ కి రాజ్యాధికారం. ఆయన వెంటవున్న రాజకీయ నిరుధ్యోగులకు పదవులు దక్కాయి తప్ప, యువతకు, నిరుధ్యోగులకు కలిగిన మేలు ఏమిటి? ఎన్నో ఆశలతో జగన్మోహన్ రెడ్డికి అధికారం అప్పగించిన యువత, నిరుధ్యోగులు నేడు ఇంకా మౌనం



వహిస్తున్నారు. స్వార్ధ పరుల ఏర్పాటు చేసిన రాజ్యంలో నిరుధ్యోగుల భవిత దయనీయంగా తయారైంది. నిరుధ్యోగం రాష్ట్రం నెత్తిన ఉరుముతోంది. ఉధ్యోగం,ఉపాది, శిక్షణ అందుబాటులో లేక నిరుధ్యోగులు కుంగుతున్న తీరు ఆందోళనకరం. యువతే రాష్ట్ర ఖజానా, ఉధ్యోగిత లేని రాష్ట్రం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య చదువుకున్న యువజనం ఉధ్యోగ అవకాశాలు కానరాక పడుతున్న వేదన అంతు లేనిది.అధికారం కోసం యువతకి తియ్యటి మాటలు చెప్పి వారిని భ్రమల్లో ముంచి గద్దెనెక్కాక వారి మొర ఆలకించడం లేదు.ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసీసీ ప్రభుత్వం వారిని దగా చేసింది. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా పారిశ్రామిక ప్రగతి సాధించినట్లు జగన్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒప్పందాలు,భూ కేటాయింపులు జరిగి పనులు ప్రారంభం అయిన పరిశ్రమలను తన ఖాతాలో వేసుకొంటూ రాష్ట్రానికి భారీగా కొత్త పరిశ్రమలు మా వల్లే వస్తున్నాయని,తాము తెచ్చినట్లు బిల్డప్ ఇస్తున్నారు.జగన్ జమానా లో యువతని ఉద్ధరించే దిశగా ఒక్క అడుగు పడలేదు. అధికారం కోసం యువతకి గంపేడు ఆశలు కల్పించి గద్దెనెక్కాక నిరుధ్యోగ యువతను దారుణంగా దగా చేశారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.అధికారం లోకి రాగానే మొట్ట మొదట చేసే పని ప్రభుత్వ ఉధ్యోగాల్లో కాళీ గా వున్న 2.30 లక్షల ఉధ్యోగాలు భర్తీ చేయ్యడమే అన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని యువతని బులిపించి అధికారంలోకి వచ్చారు. నాలుగేళ్లుదాటిన దాటినా ఎటువంటి జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యకుండా నిరుధ్యోగులను వంచించారు. తెలుగుదేశం హయాంలో రూ.17లక్షల కోట్ల ఎంవోయూలు కుదుర్చుకొని 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే కాకా 34 లక్షల మంది ఉపాధి, ఉద్యోగావకాశాలకు ప్రణాళికలు రూపొందించడం జరిగింది. 5 ఏళ్లలో అయిదు లక్షల మందికి ఉద్యోగాలిచ్చినట్లు అసెంబ్లీలో అప్పటి పరిశ్రమల మంత్రి చెప్పారు. కొత్త పరిశ్రమలు తేకపోగా ఉన్న కంపెనీలు తరిమేసి 34 లక్షల మంది యువతకు ఉఫాధి దూరం చేశారు. టీడీపీ హయాంలో యువతకు కార్పోరేషన్ల ద్వారా సబ్సీడీ, బ్యాంకు రుణాలు ఇస్తే వైసిపి ప్రభుత్వం వాటిని ఆపేశారు.సెంటర్ పర్ మోనిటరింగ్ ఇండియన్ ఎకానమీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4.0 శాతం ఉన్ననిరుద్యోగిత రేటు 2022 ఫిబ్రవరి నాటికి 13 శాతానికి పెరగడం ప్రభుత్వం చేతకాని తనానికి అద్దం పడుతుంది. ఉద్యోగ, ఉపాధి కల్పన కేంద్రంగా ఉన్న అమరావతిని ఆపేసి 15 లక్షల? ఉద్యోగాలకు గండి కొట్టారు.ఉపాధికి ఊతం ఇచ్చే విదేశీ విద్య, స్వయం ఉపాధి రుణాలు స్కిల్ డెవలప్ మెంట్, ఎన్టీఆర్ స్టడీ సర్కిల్స్ రద్దు చేశారు, యువతకి స్వయం ఉపాధి రుణాలు ఇవ్వలేదు. తెలుగుదేశం హయాంలో ఐటీ అభివృద్ధితో 34వేల మందికి ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధితో 64వేలమందికి ఉద్యోగావకాశాలు ఉద్యోగ కల్పన జరిగింది, నైపుణ్యాభివృద్ధి శిక్షణలో దేశంలో మొదటి స్థానం సాధించింది. గత ప్రభుత్వం ఐదేళ్లలో 2 సార్లు డీఎస్సీ నిర్వహించి 17591 ఉద్యోగాలిస్తే ప్రతి ఏటా డీఎస్సీ అన్న జగన్ రెడ్డి కనీసం ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు. బ్యూరో ఆఫ్ పోలీసు రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ (బిపిఆర్ డి) గణాంకాల ప్రకారం 2020 జనవరి 1నాటికి రాష్ట్రంలో 14,341 పోలీసు ఉద్యోగాలు ఖాళీలుంటే? ఇంతవరకు ఒక్క ఉద్యోగం భర్తీ చేయ్యలేదు. ఐటీ అభివృద్ధి ద్వారా 34 వేల ఉద్యోగాలు,స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 64,000 మందికి ఉద్యోగాలు ఇవ్వగా, జగన్ ఐటి కంపెనీలు తరిమేశారు. అమరావతి నిర్మాణంతో 15లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుడితే జగన్ అమరావతిని నిర్వీర్యం చేశారు. అయిదేళ్ళ తెలుగుదేశం పాలనలో యువత ఉపాధికి గణనీయమైన కృషి జరిగింది. టీడీపీ ప్రభుత్వం ప్రతి నెలా రూ 2,000 చొప్పున 6 లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇస్తే దానిని జగన్ రెడ్డి రద్దు చేసి నిరుద్యోగులకు ద్రోహం చేశారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పోరేషన్లు, సబ్సిడితో బ్యాంకు రుణాల ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రెడ్డి వాటిని రద్దు చేసి నిరుద్యోగుల పొట్టకొట్టారు. పలువిభాగాల్లో కాళీగా వున్న ఉద్యోగాల భర్తీకి కార్యాచరణ లేదు. వచ్చిన పెట్టుబడులు వెనక్కి వెళ్ళిపోయి, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు లేక నవ్యాంధ్రంలో నిరుద్యోగాభివృద్ధి దిన, దినాభివృద్ధి చెందుతుంది. నిరుద్యోగం పెరిగి ఆర్ధిక అసమానతలు పెరిగిపోతున్నాయి ఉపాది అవకాశాలు క్షీణించడం యువతలో అశాంతికి దారితీస్తుంది. యువత అసంతృప్తికి లోనయి అసాంఘిక శక్తులుగా మారే ప్రమాదం లేకపోలేదు. గతప్రభుత్వం పారిశ్రామిక రంగానికి కేటాయించిన భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకోవడంతో యువత ఉపాధికల్పనకు మరో విఘాతం అయింది. 25 మంది ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హెూదా సాధించి ఉధ్యోగాల విప్లవం తెస్తానని యువతకు ఆశపెట్టారు జగన్.అధికారంలోకి వచ్చాక హెూదా పై పిల్లిమొగ్గలు వేసి తన కేసుల మాఫీకోసం హెూదాను కేంద్రానికి తాకట్టు పెట్టారు. ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక యువత గంజాయి, డ్రగ్స్,వంటి మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి వడు చేసుకొంటున్నారు. అడుగడుగునా వంచించే ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు యువత వివేకవంతం కావాలి. యువతీ, యువకులు రాష్ట్రంలో నిర్ణాయక శక్తులుగా ఎదిగి తమ భవిష్యత్‌కి మేలు బాటలు వేసుకోవాలి. నవ సమాజ స్థాపన అయినా, జాతిహిత నిర్మాణమైనా యువశక్తితోనే సాధ్యం. రాష్ట్ర సంపద యువత, ఏ దేశ, రాష్ట్ర పురోగమనంలో నైనా యువతరానిదే కీలకపాత్ర. ఉత్తేజంలోనూ, ఉత్పత్తిలోనూ, ముందుండాల్సిన రాష్ట్రం మనది. జగన్ రెడ్డి పాలనలో స్వార్ధ రాజకీయ కాలుష్యం కూడా యువతను పెడ తోవ పట్టిస్తోంది. కావునా యువతరమే నవసమాజ నిర్మాణానికి సారథులై, నవ్యాంధ్రా నిర్మాణానికి వారధులై. రాష్ట్ర ప్రగతికి నిచ్చెన మెట్లవ్వాలి. ఆ దిశగా యువతరం ముందడుగు వెయ్యాలి.

# మార్పు కోసం యువగళం















## 152వ రోజు కావలిలో దుమ్మురేపిన యువగళం పాదయాత్ర

యువగళం పాదయాత్రకు కావలి పట్టణ ప్రజలతో వీధులన్నీ జనప్రవాహంగా మారి కిటకిటలాడాయి. దారిపొడవునా డప్పుల చప్పుడు, బాణాసంచా మోతలతో అడుగడుగునా మహిళలు, యువకులు యువనేతకు గజమాలలు, పూలవర్షంతో లోకేష్‌ను ముంచెత్తారు.











చైతన్యరథం



# రాష్ట్ర జీవనాడి పోలవరాన్ని నిలువునా ముంచేసింది జగన్ రెడ్డే

- ప్రమాణస్వీకారం చేసిన రోజే కాంట్రాక్టర్‌ను ఎందుకు మార్చావు?
- పోలవరం ప్రాజెక్టు అథారిటీ పర్యవేక్షణలో పనులు జరిగే సంగతి తెలియదా?
- నీ వైఫల్యాలను ఎదుటివారికి అంటగడతావా?

నవ్యాంధ్రకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు మరో పదేళ్లకు కూడా పూర్తయ్యే అవకాశం లేదనే వార్తలు గాఢంగా ముసురుకుంటున్న నేపథ్యం లో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మరో కపట నాటకానికి తెరతీశారు. తన అక్రమ మానస పత్రిక అయిన సాక్షి జులై 10 సంచికలో ఈ మేరకు నిస్సిగ్గుగా అబద్ధపు రాతలు రాయించి పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి గత తెలుగుదేశం ప్రభుత్వం కారణమంటూ నిందాలాపనకు దిగజారారు.

సొంత బాబాయి వివేకానందరెడ్డి తన అను చరుల గొడ్డలి వేట్లకు నిర్దాక్షిణ్యంగా బలైతే అయన గుండెపోటుతో చనిపోయినట్లు నిస్సిగ్గుగా, అనైతికం గా పచ్చి అబద్దాలు పబ్లిక్ గా చెప్పిన జగన్ రెడ్డికి పోలవరం విషయంలో బొంకటం ఒక పెద్దలెక్కా? కానేకాదని స్వయాన సాక్షే నిరూపించింది.

స్పిల్ ఛానల్, స్పిల్ వే, అప్పర్ కాఫర్ డ్యామ్ కట్టకుండా నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దయాఫ్రం వాల్ నిర్మించటంవల్లనే 2019 అక్టోబర్‌లో గోదావరి నదిలో వచ్చిన భారీ వరదల వలన దయాఫ్రం వాల్ దెబ్బతిందని కపట సాక్షి రాసింది. వాస్తవంగా గోదావరి వరద 2020లో వచ్చింది. వాస్తవాలకు కపట సాక్షి ఏమాత్రం విలువ నివ్వదని దీంతో రూఢీ అవుతోంది.

ఇట్టి కపట వార్తతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి గానీ, ఆయన అక్రమ మానస పుత్రికకు గానీ పోల వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగే తీరుపట్ల కనీస అవ గాహన లేదని స్పష్టమవుతోంది. ఈ ప్రాజెక్టు నిర్మా ణం సెంట్రల్ వాటర్ కమిషన్ డిజైన్‌కి అను గుణంగా, డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానెల్ పర్యవేక్షణలో పోలవరం ప్రాజెక్టు అథారిటీ అనుమతితో జరుగు తుంది. ఏ పనులు చేయాలన్నా, ఎలాంటి మార్పులు చేపట్టాలన్నా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా చేయ డానికి ఏ మాత్రం వీలు లేదు. కనుక ఏ పనులు ఎప్పుడు చేయాలి అనే విషయం అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడి విచక్షణా పరిధిలో ఏ మాత్రం లేదు. కనుక డయాఫ్రం వాల్ దెబ్బతినడా నికి ఆయన ఏ మాత్రం బాధ్యులు కారు.

వాస్తవంగా డయాఫ్రం వాల్ ఎందుకు దెబ్బతిం ది? ముఖ్యమంత్రి జగన్ నిర్వాకం వల్లనే అలా జరిగిందనేది వాస్తవం. ఎలా అనే విషయాన్ని పరిశీలించటం అవసరం.

పోలవరం ప్రాజెక్టు ప్రధాన పనులన్నీ సమాంతరంగా చేపట్టి వీలైనంత త్వరగా ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యంతో గత తెలుగుదేశం ప్రభుత్వం పనిచేసింది. ఈ ప్రతిపాదనను పోలవరం ప్రాజెక్టు అథారిటీ, డ్యామ్ డిజైన్ రివ్యూ కమిటీలు కూడా ఆమోదించాయి. అప్పటి ప్రభుత్వం పోలవరం పనులను శరవేగంగా చేసిన తీరు చూసి రైతులు, మేధావులు, రాష్ట్ర ప్రతిపక్ష నాయులు, నిపుణులతోపాటు కేంద్ర ప్రభుత్వ సీనియర్ మంత్రులు కూడా పలుసార్లు ప్రశంసించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగి వుంటే అదేవేగంతో పనులు జరిగి 2020 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తయివుండేది.

కానీ... జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో పోలవరం గతే రివర్స్ అయింది. ఆయన మే 30, 2019న ప్రమాణస్వీకారం చేసిన రోజే అప్పుడు పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌ను పనులు నిలిపి వేయా లని ఆదేశించారు. గుత్తేదారుడిని తొలగించడంతో ఫ్లడ్ మేనేజ్ మెంట్ చేసే దిక్కులేక మే 2019 నుండి అక్టోబర్ 2020 వరకు.. అనగా 15 నెలల సుదర్ఘ కాలం పాటు పనులు ఆగిపోయాయి. చంద్రబాబు హయాంలో మిగిలిపోయిన ఎగువ కాఫర్ డ్యాం, దిగువ కాఫర్ డ్యామ్ కు సంబంధించిన మట్టి పనులు కూడా జగన్ ప్రభుత్వం చేయకపోవడంతో 2020 వరదల్లో దయాఫ్రం వాల్ దెబ్బతిన్నది. అయితే... పోలవరం పట్ల ఎటువంటి చిత్తశుద్ధిలేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఈ వరదల వల్ల జరిగిన నష్టాన్ని మార్చి 22, 2022న మాత్రమే అసెంబ్లీలో వెల్లడించారు. అంత సుదీర్ఘకాలం ఈ విషయాన్ని ఎందుకు దాచినట్లు?

బాధ్యతా రహితంగా కాంట్రాక్టర్లను మార్చడం వలన, దీర్ఘకాలం ప్రాజెక్టు పనులు జరగనందున 2020లో వచ్చిన వరద వల్లనే డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం స్పష్టం చేసింది. పనులను ముమ్మరంగా సాగిస్తున్న అప్పటి కాంట్రాక్టర్‌ని మార్చవద్దని ఆనాడే చెప్పినప్పటికీ, జగన్ ప్రభుత్వం వినకపోవడం వల్లనే దయాఫ్రం వాల్ దెబ్బతిందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీకి లేఖ కూడా రాసింది. కేవలం పోలవరం పట్ల ముఖ్య మంత్రి జగన్ రెడ్డి నిర్లక్ష్యం, నిర్లిప్తత, బాధ్యతా రాహిత్యాల వల్లనే డయాఫ్రం వాల్ సమస్య ఏర్పడిందని దీనిని బట్టి స్పష్టమౌతోంది. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఇప్పటిదాక 4 కాల పరిమితులను నిర్ణయించి.. 2022 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని కాలయాపన చేస్తూ వచ్చిన జగన్ రెడ్డి వైఫల్యంతో... మరో పదేళ్లకు కూడా పోలవరం మన జీవనాడిగా వెలుగుచూసే అవకాశం లేక పోవటం మన దౌర్భాగ్యం.

వాస్తవాలు ఈవిధంగావుంటే జగన్‌రెడ్డి అక్రమ మానస పుత్రిక సాక్షి మాత్రం ముఖ్యమంత్రిని సమర్థించే ప్రయత్నంలో బోర్లపడింది. సత్యమేవజయతే!

---

ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళ క్షేమంగా తిరిగొస్తుందనే ధీమా లేదు. కాలేజీకి వెళ్లిన యువతి, పాఠశాలకు వెళ్లిన బాలిక తిరిగొచ్చేవరకూ తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటూ ఎదురు చూడాల్సిందే. వైసీపీ నాలుగేళ్ల పాలనలో మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, యాసిడ్ దాడులు, నిత్యకృత్యమైన ఈ రాష్ట్రంలో ... మహిళల భద్రతకు చాలా సురక్షితమైన వాతావరణం ఉందని ముఖ్యమంత్రి దగ్గర నుంచి మంత్రుల వరకు, అధికారుల నుంచి అధికార పార్టీ నేతల వరకు ఊదరగొడుతున్నారు. మహిళలపై అఘాయిత్యాలు లేకుండా ఒక్క రోజు కూడా తెల్లారని ఈ రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితిని కళ్లకు కట్టే గణాంకాలివి.



## జగన్ రెడ్డి పాలనలో మహిళలపై నేరాలు

| సంవత్సరం | కేసుల నమోదు | చార్జ్ షీట్ నమోదైన కేసులు | అరెస్టైన వ్యక్తులు | వ్యక్తులపై చార్జీషీట్ నమోదు | మహిళలపై నేరాలపై నమోదైన కేసులు | చిన్నారులపై నేరాలపై నమోదైన కేసులు | మిస్సింగ్ కేసులు |
|---|---|---|---|---|---|---|---|
| 2019 | 1886 | 235 | 452 | 344 | 17746 | 2524 | 6252 |
| 2020 | 1899 | 314 | 475 | 446 | 17089 | 2648 | 7057 |
| 2021 | 1875 | 374 | 363 | 515 | 17752 | 2669 | 8969 |
| 2022 | 2285 | 425 | 328 | 625 | 18792 | 3029 | 9609 |

చైతన్యరథం

# అంగన్వాడీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న జగన్ రెడ్డి

- వారి న్యాయమైన డిమాండ్లు తీర్చకుండా పోలీస్ జులుం
- వచ్చే ఎన్నికల్లో మహిళల చేతిలో ఓటమి ఖాయం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

తెలంగాణ కంటే ఎక్కువ జీతాలిస్తానంటూ ఎన్నికల ప్రచారంలో అబద్ధాలతో ఊదరగొట్టిన జగన్‌రెడ్డి తీరా అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల విషయంలో కక్షపూరితంగా వ్యవహరించడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. మాట తప్పను-మడమ తిప్పను అంటే ఇదేనా జగన్ రెడ్డీ? కనీస వేతనం రూ. 26 వేలు చేయడంతో పాటు తమ న్యాయబద్ధమైన డిమాండ్లు అమలు చేయాలని నాలుగేళ్లుగా అంగన్వాడీలు శాంతియుత అందోళన చేస్తున్నా జగన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు.



పైగా చలో విజయవాడకు వచ్చిన అంగన్వాడీలపై పోలీసులతో లాఠీ దెబ్బలు కొట్టించిన ఘనత జగన్ రెడ్డిదే. ఆదాయ పరిమితి నిబంధన తెచ్చి అంగన్వాడీలకు సంక్షేమ పథకాల్లో కోత పెట్టారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం చెల్లించాలని, పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీవంటివి అమలుచేయాలని నాలుగేళ్లుగా అంగన్‌వాడీ ఉద్యోగులు కోరుతున్నా జగన్ ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది. కేంద్రాల పర్యవేక్షణ పేరుతో వివిధ కమిటీలు, రాజకీయ నాయకులు అంగన్‌వాడీ సిబ్బందిని వేధిస్తూ అవమానాలకు గురిచేస్తున్నా జగన్ రెడ్డిలో చలనం లేదు. అంగన్వాడీలకు పూర్తిస్థాయిలో సంక్షేమం అందించి వేతనాలు పెంచిన ఘనత చంద్రబాబు గారిదే. అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవ వేతనం రూ. 10, 500 చేశారు. జీతాల పెంపుతో పాటు గడిచిన ఐదేళ్లలో 18,301 అంగన్వాడీ కేంద్రాలను నిర్మిస్తే జగన్ రెడ్డి నాడు-నేడు కింద అంగన్వాడీల అభివృద్ధి పేరుతో నాలుగేళ్లుగా కాలం వెళ్లదీస్తున్నారు. ఇకనైనా జగన్ రెడ్డి కల్లబొల్లి మాటలు కట్టిపెట్టాలి. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి, వారి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని సోమవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

## టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్‌గా బుచ్చి రాంప్రసాద్

అమరావతి: తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్‌గా బుచ్చి రాంప్రసాద్‌ను నియమించారు. పార్టీ తరఫున బ్రాహ్మణ సమావేశాలు, కార్యక్రమాలకు సంబంధించిన అన్ని వ్యవహారాలను పార్టీ ఇన్‌చార్జ్‌లు, కో అర్డినేటర్లు, నాయకులు ఇక మీదట బుచ్చి రాంప్రసాద్‌తో సమన్వయం చేసుకోవాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులను కూడా నియమిస్తున్నట్లు అయన ప్రకటించారు.

సభ్యుల వివరాలు..

1. ధర్మపురి అనిల్ శర్మ (శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం)
2. రాపర్తి త్రివేణీ వరప్రసాద్ (అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం)
3. ముత్య వీర వెంకట సత్యనారాయణ (రాజమండ్రి నగరం)
4. ఈమని సూర్యనారాయణ (ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం)
5. గార్లపాటి విజయ్ కుమార్ (విజయవాడ సెంట్రల్)
6. చింతపల్లి వెంకట రమణారావు (గుంటూరు వెస్ట్)
7. గూడూరు శేఖర్ (పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం)
8. టీవీ శ్రీరామమూర్తి (ఒంగోలు)
9. తడకపల్లి సుధా రవీంద్ర (నెల్లూరు రూరల్)
10. చిత్రపు హనుమంతరావు (తిరుపతి)
11.సముద్రాల హనుమంతరావు (కర్నూలు)

## శ్రీకాళహస్తి ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి: తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తి సమీపంలోని మిట్టకండ్రిగ వద్ద కారు, లారీ ఢీకొన్న ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దైవ దర్శనానికి వెళ్లిన విజయవాడ వాసులు రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. వాహనంలో ఏడుగురు ప్రయాణిస్తుం డగా జరిగిన ప్రమాదంలో 6 గురు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలను ఆదుకోవా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని చంద్రబాబు కోరారు.

### నేడు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఆధ్వర్యంలో
## సంఘీభావ పాదయాత్రలు

అమరావతి: నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈ నెల 11 నాటికి 2000 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకుంటున్న సంద ర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో నియోజకవర్గ స్థాయి సంఘీభావ పాదయాత్రలు నిర్వహించా లని టీడీపీ కేంద్ర కార్యాలయం ఆదేశించింది. ఈ సంఘీభావ పాదయాత్రలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో పాటు 2000 మంది పార్టీ శ్రేణులు పాల్గొనున్నారు. నియోజకవర్గంలోని ప్రధాన కేంద్రాలలో 3 కిలోమీటర్ల మేర ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ పాదయాత్రలు చేపట్టనున్నారు. పాదయాత్ర కంటే ముందు నియోజకవర్గ ప్రజలతో సమావేశం నిర్వహించి భవిష్యత్తు గ్యారెంటీ హామీలపై చర్చిస్తారు. టీడీపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరి స్తారు. రాయలసీమ ప్రాంతంలోని నేతలు మాత్రం భవిష్యత్తుకు గ్యారంటీ మేనిఫేస్టో పాటు మిషన్ రాయలసీమపై చర్చిస్తారు.

# ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలపై సావనీర్ ఆవిష్కరణ



వాషింగ్టన్ డీసీ(అమెరికా): అమెరికా వ్యాప్తంగా ఏడాదిపాటు ఘనంగా నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలపై రూపొందించిన సావనీర్‌ను భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అవిష్కరించారు. ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కోఆర్డినేటర్ జయరాం కోమటి, గుంటూరు మిర్చియార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు ఈ సావనీర్ ను రూపొందించారు. ఈ ఉత్సవాలు భారతదేశానికే పరిమితం కాకుండా అమెరికా వ్యాప్తంగా అత్యంత వైభవోపేతంగా జరిగాయి. బోస్టన్ మహానగరం వేదికగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు 2022 మే 21వ తేదీన ప్రారంభమై ఇప్పటికీ కొనసాగుతూవే ఉన్నాయి. 23వ తానా మహాసభల వేదికగా అంగరంగ వైభవంగా జరిగాయి. అమెరికాలో అనేక నగరాల్లో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల మధురానుభూతులను నిక్షిప్తం చేస్తూ ఈ సావనీర్ ను తీసుకురావడాన్ని అభినందించారు. వంశీ కోట, భాను మాగులూరి రూపొందించిన ఎన్టీఆర్ ప్రసంగాలు- పాటల సీడీని కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు.



# వైసీపీ పాలనలో

# అరాచకం, అక్రమం, విధ్వంసం రాజ్యమేలుతున్నాయి

- నాలుగేళ్ల పాలనలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయించి ఆయన ఆస్తులు పెంచుకున్నారు -

- తండ్రి వైఎస్ఆర్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి.. -

- తాను సిఎం అయ్యాక మరో మూడున్నర లక్షల కోట్లు దోచుకున్నారు -

- చైతన్య రథయాత్రల్లో టీడీపీ నేతల ధ్వజం -





**తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి పిలుపు మేరకు జరుగుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర (బస్సు యాత్ర) కార్యక్రమం సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మాట్లిడుతూ వైసీపీ పాలనలో అరాచకం, అక్రమం, విధ్వంసం రాజ్యమేలుతున్నాయని మండిపడ్డారు**

**జోన్-1** పరిధిలోని అరకు పార్లమెంట్, పార్వతీపురం నియోజకవర్గంలో నియోజకవర్గం ఇంచార్జీ బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నాలుగేళ్ల పాలనలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయించి ఆయన ఆస్తులు పెంచుకున్నాడని ఆరోపించారు. తన తండ్రి రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి తాను సిఎం అయ్యాక మరో మూడున్నర లక్షల కోట్లు దోచుకున్నాడని యనమల ఆరోపించారు.

కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం ఇంఛార్జి పార్లమెంట్ పరిధిలోని ముఖ్యనాయకులు, స్థానిక నాయకులతో కలిసి బస్సుయాత్రను ప్రారంభించారు. యాత్ర ప్రారంభించిన అనంతరం సీతానగరం మండలం అప్పయ్యపేటలో మూసివేసిన సుగర్ ఫ్యాక్టరీ ను సందర్శించారు. కార్యక్రమం అనంతరం జెండా వూపి బస్సు యాత్ర ప్రారంభించారు. అనంతరం సీతానగరంలో 380 మోటార్ సైకిల్లతో ర్యాలీగా వెళ్లి సువర్ణముఖి నదిపై అసంపూర్తిగా వున్న బస్సు బ్రిడ్జిని పరిశీలించి సెల్ఫీ తీసుకోవటం జరిగింది. పార్వతీపురం పట్టణం నందుగల సీ కన్వెన్షన్ హాలులో బహిరంగ సభ గ్రామాలనుండి వచ్చిన జన సమూహంలో భారీగా జరిగింది. అనంతరం పార్వతీపురం పట్టణంలో గల అర్. ఓ.బి బ్రిడ్జిని పరిశీలన చేసిన అనంతరం అడ్డపుసీల వద్ద గల తిడ్కో గృహ సముదాయము పరిశీలించి సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం ఇటీవల తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మిని మేనిఫెస్టో ను ప్రజలకు వివరించడం జరిగింది. కార్యక్రమం నియోజకవర్గంలో విజయవంతం అయింది.

ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ కావాలి ప్రతిభా భారతి, పోలిట్‌బ్యూరో సభ్యులు గుమ్మిడి సంధ్యారాణి, కిమిడి కళా వెంకటరావు, అయ్యన్నపాత్రుడు , ఎస్‌కోట నియోజకవర్గ ఇన్చార్జి కోళ్ల లలితకుమారి, , రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి ద్వరపురెడ్డి జగదీష్, పాలకొండ నియోజకవర్గ ఇన్చార్జి నిమ్మక జయకృష్ణ , కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి తోయక జగదీస్వరి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆర్పీ భంజు దేవ్, పార్వతీపురం నియోజకవర్గ పరిశీలకులు గోవిందరాజులు , రాష్ట్ర పార్టీ అర్గనైజింగ్ సెక్రెటరీ పీలా గోవింద్, విజయనగరం జిల్లా యూత్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు, పార్వతీపురం జిల్లా ముఖ్య నాయకులు అన్ని మండలాల మండలపార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

**జోన్-2 లో..**

జోన్-2 టిడిపి చైతన్య రథయాత్ర అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో నిర్వహించారు. ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు(రాంబాబు) ఆధ్వర్యంలో తాళ్ళరేవు మండలం పాత ఇంజరం వద్ద బస్సుయాత్రను ప్రారంభించారు. అక్కడ నుండి పాండిచ్చేరి యానాం మీదుగా ఎదుర్లంక బ్రిడ్జి నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. వందలాది ట్రాక్టర్లు, కార్లు, వేలాది మోటారు బైకులతో వేలాది మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఎదుర్లంక వంతెన వద్ద భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, దివంగత లోకసభ స్పీకర్ జీఎంసి బాలయోగి విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే బుచ్చిబాబు, టిడిపి అమలాపురం పార్లమెంట్ ఇంచార్జి గంటి హరీష్ బాలయోగి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పశువుల్లంక వద్ద వంతెన నిర్మాణం వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. అక్కడ నుండి మురమళ్ళ, గాడిలంక మీదుగా ముమ్మిడివరం వరకూ చైతన్యరథ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో సభ నిర్వహించారు.

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అరాచకం, అక్రమం, విధ్వంసం రాజ్యమేలుతున్నాయని మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి రాగానే వైసీపీ అరాచకాలపై కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. టిడిపి నాయకులు, కార్యకర్తలపై జగన్ రెడ్డి ప్రభుత్వం నమోదు చేసిన అక్రమ కేసులన్నింటినీ ఒక్క జిఓతో రద్దు చేస్తామని ప్రకటించారు. నాలుగేళ్ల పాలనలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయించి అయన అస్తులు పెంచుకున్నాడని ఆరోపించారు. తన తండ్రి రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి తాను సిఎం అయ్యాక మరో మూడున్నర లక్షల కోట్లు దోచుకున్నాడని యనమల ఆరోపించారు. ఉమ్మడి జిల్లాలో 19కి 19 సీట్లు గెలుస్తామని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుందామని చెప్పారు. సంక్షేమ పథకాలకు దేశంలో శ్రీకారం చుట్టిందే తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. నాడు ఎన్టీఆర్ తిండి, బట్ట, ఇల్లు ప్రతి పేదవాడి సంక్షేమానికి శ్రీకారం చుట్టారని అయన తెలిపారు.

ఆ తరువాత చంద్రబాబు ప్రతి పేదవాడూ ఆనందంగా జీవించాలనే లక్ష్యంతో మరిన్ని సంక్షేమ పథకాలు సృష్టించారని తెలిపారు. జగన్ సంక్షేమ పథకాల అమలులో కూడా ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డాడని, అప్పులు తెచ్చి పేదవాడి పేరు అడ్డం పెట్టుకుని సొంత ఖజానాకు తరలించుకున్నాడని ఆరోపించారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగానే మహిళలు, యువత, రైతులు, బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకుని ఈ మినీ మేనిఫెస్టోలో హామీలిచ్చామని చెప్పారు. ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని సృష్టించి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామని యనమల ప్రకటించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, తిరిగి రాష్ట్రం ప్రగతిపథంలో పయనించాలంటే చంద్రబాబును సిఎం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

14లో..

**నేటి (11-07-2023) భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్రలు**

**జోన్-1:**

అరకు పార్లమెంట్‌లోని కురుపాం నియోజకవర్గంలో గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర జంక్షన్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-2:**

అమలాపురం పార్లమెంట్‌లోని అమలాపురం నియోజకవర్గంలో భట్నవల్లి గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-4 :**

రాజంపేట పార్లమెంట్‌లోని రాయచోటి నియోజకవర్గంలో గుట్టపల్లి నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-5 :**

నంద్యాల పార్లమెంట్‌లోని నందికొట్కూరు నియోజకవర్గంలో సూర్యనారాయణ టెంపుల్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

# వైసీపీ పాలనలో

# అరాచకం, అక్రమం, విధ్వంసం రాజ్యమేలుతున్నాయి

13వ పేజీ తరువాయి..

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ వైసీపీ పాలనలో విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగు చేసుకోవాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్ళాలని కోరారు.

ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన నాయకుడైనప్పటికీ ఆ సామాజిక వర్గానికి తగిన న్యాయం చేయడం లేదన్నారు. ఇక్కడ సముద్రంలో జిటీపిఎస్ కార్యకలాపాల మూలంగా మత్స్యకారుల ఉపాధి దెబ్బతింటోందని ఆయన ఆరోపించారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది టిడిపి హయాంలోనని గుర్తు చేశారు. దివంగత లోకసభ స్పీకర్ జిఎంసి బాలయోగి, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, తన హయాంలోనే ఈ నియోజకవర్గ అభివృద్ధి జరిగిందన్నారు. వైసీపీ ప్రజాప్రతినిధులకు అవినీతి అక్రమార్జనలు తప్ప మరో పని లేదని, వారికి ప్రజా సమస్యలు పట్టవని ఆయన మండిపడ్డారు.

అమలాపురం పార్లమెంట్ టిడిపి ఇంఛార్జి గంటి హరీష్ బాలయోగి మాట్లాడుతూ జగన్ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టో ప్రకటించారని, అదే విధంగా ఈ ప్రాంత భవిష్యత్తుకు తాను గ్యారంటీ ఇస్తున్నానని హరీష్ చెప్పారు. తన తండ్రి దివంగత లోకసభ స్పీకర్ జిఎంసి బాలయోగి ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ఇక్కడి ప్రజలు కూడా ఆయనకు అన్నీ వేళలా అండగా నిలిచారని గుర్తు చేశారు. తనకు, బుచ్చిబాబుకు కూడా అదే మాదిరి అండగా నిలుస్తున్న ఈ ప్రాంతవాసుల రుణం తీర్చుకుంటానని తెలిపారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి మాట్లాడుతూ మినీ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ హామీల గురించి వివరించారు. ముఖ్యంగా చంద్రబాబు ప్రకటించిన తల్లికి వందనం, మహాశక్తి, దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరమని ఆమె అన్నారు.

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తోందన్నారు. పోలీసులు సైతం జైలుపాలయ్యే పరిస్థితి వచ్చిందంటే జగన్ పాలనలో అవినీతికి అద్దం పడుతుందన్నారు. ఈ సభలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు, మాజీ ఎంపి ఎజెవి బుచ్చిమహేశ్వరరావు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్, రామచంద్రపురం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జిరెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, బండారు సత్యానందరావు, చెల్లి వివేకానంద, అయితాబత్తుల ఆనందరావు, పెందుర్తి వెంకటేష్, దాట్ల బుచ్చిబాబు, ప్రత్తిపాడు టిడిపి ఇంఛార్జి వరుపుల సత్యప్రభ, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు మెట్ల రమణబాబు, నామన రాంబాబు, డొక్కా నాథ్ బాబు, బొడ్డు వెంకటరమణ చౌదరి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి, ముమ్మిడివరం నియోజకవర్గ పరిశీలకులు కాలా సత్తిబాబు, జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, జిల్లా తెలుగురైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు పేరాబత్తుల రాజశేఖర్, మందాల గంగ సూర్య నారాయణ, గుత్తుల సాయి, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తాడి నరసింహరావు, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శులు ధూళిపూడి బాబి, దంతులూరి వాసురాజు, దాట్ల పృథ్వీరాజు, మండల అధ్యక్షులు రాయపరెడ్డి నీలకంఠేశ్వరరావు, టేకుమూడి అనంత లక్ష్మి, నడింపల్లి సుబ్బరాజు, అర్ధాని శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు ముదునూరి రామలింగరాజు, పిన్నమరాజు శివ, సాగి సూరిబాబు రాజు, పెరబత్తుల రాజశేఖర్, కడలి ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ వనచర్ల వెంకటేశ్వరరావు, బీర సత్య కుమారి, కట్టా సత్తిబాబు, రెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**జోన్-3లో..**

జోన్-3 నందిగామ నియోజకవర్గంలో భవిష్యత్తు గ్యారంటీ బస్సు యాత్ర ఇన్‌చార్జి తంగిరాల సౌమ్య అధ్వర్యంలో జరిగింది. తెదేపా చైతన్య రథయాత్రకు ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు.. తొలుత కంచికచర్ల మండలం పరిటాల సెంటర్‌లో మాజీ మంత్రి దేవినేని వెంకట రమణ, మాజీ ఎమ్మెల్యే తంగిరాల ప్రభాకర్ గార్ల విగ్రహాలకు పూలమాలవేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, నందిగామ ఇన్‌చార్జి తంగిరాల సౌమ్య, తిరువూరు ఇన్‌చార్జి శావల దేవదత్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, మండల పార్టీ అధ్యక్షులు మేకల సుధాకర్, కోగంటి బాబు, వీరంకి వీరాస్వామి, కోంద్రగుంట శ్రీనివాస్‌కుమార్, పార్టీ నాయకులు, శ్రేణులు భారీగా పాల్గొన్నారు. అనంతరం పరిటాల పాతగ్రామ పంచాయితీ బిల్డింగ్ కూల్చేసి అదే స్థలంలో ఆర్‌బీకే, గ్రామ సచివాలయంలకు 2020లో పనులు మొదలుపెట్టి నేటికీ పూర్తికాలేదు పూర్తికాని కట్టడాల వద్ద సెల్ఫీచాలెంజ్ విసిరారు. అనంతరం కీసర గ్రామంలో టోల్‌ప్లాజాకు సమీపంలో ఉన్న ఇసుక డంప్ నుండి అనధికారికంగా రాత్రికి రాత్రి వేల ట్రిప్పుల ఇసుకను పక్క రాష్ట్రాలకు తరలిస్తూ కోట్లు గడిస్తున్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అవినీతి ఎండగడుతూ, అధికారుల అలసత్వాన్ని ఖండిస్తూ ఇసుక డంప్ వద్ద సెల్ఫీ చాలెంజ్ విసిరారు.

నందిగామ పట్టణం 19వార్డు హనుమంతపాలెం గ్రామం నందు గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో సామాన్యులు కార్పొరేట్ స్థాయిలో జీవించాలని 22 ఎకరాల స్థల సేకరణ చేసి, 2496 టిడ్కో గృహాలను పూర్తిచేసి ఎన్నికల కోడ్‌తో లబ్ధిదారులకు అందజేయలేకపోయాం, వైసీపీ ప్రభుత్వం వచ్చాక కనీస అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించకుండా, లబ్ధిదారులకు కేటాయిస్తే టీడీపీకి పేరు వస్తుందనే కక్ష్యపూరిత వైఖరితో వ్యవహరించి నేటికి టిడ్కో గృహ సముదాయాన్ని కేటాయించలేదు, దీనిని ఖండిస్తూ సెల్ఫీచాలెంజ్ విసిరారు.

ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పరిపాలన కాలంలో ఎంతటి విధ్వంసాన్ని సృష్టించాడనేందుకు నిదర్శనం ఈ టిడ్కో ఇళ్లేనన్నారు. టీడీపీ ప్రభుత్వంలో 2లక్షల 75వేల ఇళ్లను పూర్తిచేశాము, మౌలిక సదుపాయాలు మాత్రమే మిగిలాయి, ఎన్నికల్లో జగన్ వాగ్దానం చేశాడు చంద్రబాబు కట్టిన ఇళ్లను నేను అధికారంలోకి వస్తే డిపాజిట్ అక్కర్లేదు, లబ్ధిదారుల మార్జిన్ మనీ అక్కర్లేదు ఉచితంగా ఇస్తానని చేసిన వాగ్దానాన్ని నమ్మి లబ్ధిదారులు మోసపోయారు. ప్రభుత్వ పూచీతో రుణాలు తీసుకున్న లబ్ధిదారుల వెంటపడుతున్న బ్యాంకులు, 2లక్షల 75వేల ఇళ్ల లబ్ధిదారుల ఉసురు జగన్‌మోహన్‌రెడ్డికి తగిలి తీరుతుందన్నారు, ఇలాంటి అసమర్థ పరిపాలన ఎందుకని సీఎం జగన్‌ని ప్రశ్నించారు.

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దసరాకు చంద్రబాబు ప్రకటించనున్న మేనిఫెస్టోతో వైసిపి బంగాళాఖాతంలో కలవడం ఖాయమన్నారు. సమాజానికి పట్టెడు అన్నం పెట్టే రైతు ఆరు గాలం కష్టించిన పండించిన పంట అమ్ముకోలేక దళారీల భారిన పడి మోసపోతున్నాడు, అందుకే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతీ రైతుకు ప్రతి సంవత్సరం రూ.20,000 అందిస్తాం, ఆడబిడ్డ నిధి క్రింద ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం, కుటుంబంలో చదువుకుంటున్న ప్రతి బిడ్డకు ఒక్కొక్కరికి 15000 ఇస్తాం, పూర్ టూ రిచ్ కింద ప్రతి పేదవాడు ధనవంతుడ్ని చేసే కార్యక్రమం చేపడతాం, ఇసుక దోపిడీ సొమ్ములు ప్రతి పది రోజులకు ఒక్కో జిల్లాకు ఏడు కోట్లు చొప్పున పన్ను కడుతున్నారు, బామ్మర్ది చేత మైలవరం ఎమ్మెల్యే నెలకు ఇరవై ఒక్క కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కప్పం కడుతున్నాడు, నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పన. నెలకు 3000 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తాం, ఈ సైకో 9సార్లు కరెంటు చార్జీలు పెంచారు. సామాన్యుడు నిత్యావసర సరుకులు కొనే పరిస్థితి లేదన్నారు. నందిగామ ఇన్‌చార్జి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మా ప్రభుత్వంలో పూర్తిచేసిన టిడ్కో గృహ సముదాయాన్ని వైసీపీ ప్రభుత్వం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు న్యాయం జరిగేంతవరకు టీడీపీ పోరాడుతుందన్నారు.

15లో..





# వైసీపీ పాలనలో
# అరాచకం, అక్రమం, విధ్వంసం రాజ్యమేలుతున్నాయి

14వ పేజి తరువాయి..

నందిగామ మండలం పల్లగిరి గ్రామంలో వైసీపీ ప్రభుత్వం ఈ నాలుగేళ్ల కాలంలో స్థానిక అధికార పార్టీ నేతల అవినీతి, ధనదాహానికి కనుమరుగై పోయిన పల్లగిరి-రాఘవాపురం కొండలను అక్రమ గ్రావెలింగ్‌తో పూర్తిగా కనుమరుగైన పరిస్థితిని చూపిస్తూ సెల్ఫీచాలెంజ్ విసిరారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం మాట్లాడుతూ నందిగామ -జగ్గయ్యపేట ఈ రెండు నియోజకవర్గాల మధ్య ప్రకృతి ప్రసాదించిన ఎర్రమట్టి పల్లగిరి కొండలను ఈ రోజున జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంసకారుడై వారియొక్క నాయకులు, ఎమ్మెల్యేల చేత ఇలాంటి కొండల్ని గర్భం నుంచి తొలిచి అమ్ముకుంటున్నారు, సంపదను దోపిడీ చేస్తున్నారు. ప్రజలకు తెలియజేయాలని మేము ఇక్కడకు వచ్చామని పేర్కొన్నారు. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో కూడలి గ్రామంనందు 3.5 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిన బ్రిడ్జిని ఈ వైసీపీ ప్రభుత్వం రాగానే స్థల సేకరణ చేయకుండా రోడ్డు నిర్మాణాన్ని, బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిన పడకేసిన నందిగామ, వీరులపాడు మండలాల గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను, అసంపూర్ణంగా మిగిలిపోయిన బ్రిడ్జి నిర్మాణాన్ని చూపిస్తూ సెల్ఫీచాలెంజ్ విసిరారు. వీరులపాడు మండలం పల్లంపల్లి గ్రామంలో పత్తి రైతులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతన్న కంట కన్నీరు పెట్టిస్తుందని, పండించిన పంటకు కనీసం మద్దతు ధర కల్పించట్లేదని, పత్తి విత్తనాలను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితిని వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. వీరులపాడు గోకరాజపల్లి గ్రామ కూడలిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు, పల్లెనిద్ర చేశారు. టిడిపి బస్సు యాత్ర నందిగామ నియోజకవర్గం టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపింది.

**జోన్-4లో..**

జోన్-4 భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్రను రాజంపేట పార్లమెంట్ పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలం నందు వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి గుడి దగ్గర నుండి అంగరంగ వైభవంగా బాణాసంచా, కేరళ డ్రమ్స్, డీజే, బైక్ ర్యాలీ తో ప్రారంభించడం జరిగింది. అక్కడి నుంచి సబ్ జైలు వద్దకు వెళ్లి సెల్ఫీ చాలెంజ్ దిగిన అక్కడ నుండి బయలుదేరి వాల్మీకిపురం టౌన్ లోకి ప్రవేశించి గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పట్టణంలో పాత బస్టాండ్ నుండి కోర్టు వరకు ర్యాలీ నిర్వహించారు. అటు నుంచి బయలుదేరి గుర్రంకొండ మండలం తరిగొండకు చేరుకోగానే మండల నాయకులు సాధర స్వాగతం పలికి ర్యాలీగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ వరకు విచ్చేసినారు. హజ్ రత్ మురాద్ షా వల్లి బాబా దర్గ వద్ద సెల్ఫీ దిగి అటు నుంచి బయలుదేరి గుర్రంకొండ టౌన్‌కు చేరుకుని ర్యాలీగా పట్టణంలో సప్తగిరి బ్యాంకు నుండి నక్క మధు కల్యాణ మండపం చేరుకొని మీటింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం భోజనం విరామం అనంతరం భారీ కార్ల ర్యాలీ తో ఎల్లుట్ల గ్రామం శీలంవారిపల్లికి చేరుకున్న ముఖ్య నాయకులు, కార్యాకర్తలకు మహిళలు హారతులతో, బాణాసంచాతో ఘన స్వాగతం పలికారు. శీలంవారిపల్లి లో వెలిసిన శ్రీ కాలభైరవ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే గ్రామస్తులు ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించినారు. అక్కడే పల్లె నిద్ర నిర్వహించినారు. ఈరోజు పీలేరు















నియోజకవర్గం వాల్మీకిపురం మండలంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బస్సు యాత్ర చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గారు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి గారు,తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ గారు, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి గారు, మాజీ ఎమ్మెల్సీ , రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ,మాజీ ఎమ్మెల్యే షాజహాన్ , రాష్ట్ర యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు , రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి సోమల సురేష్,రాజంపేట పార్లమెంట్ బీ సీ సంఘం అధ్యక్షులు సురేంద్ర యాదవ్, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆసూరి బాలాజీ, పీలేరు యువత అధ్యక్షులు మహేందర్ రెడ్డి, రాయచోటి నియోజకవర్గం ముఖ్య నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి,రాజంపేట నియోజకవర్గం నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు, రాష్ట్ర / నియోజకవర్గ / మండల / గ్రామ నాయకులు, తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కలసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**జోన్ -5లో..**

జోన్ -5 పాణ్యం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గౌరు చరిత అధ్వర్యంలో నిర్వహించారు. ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామంలో గల గ్రామ దేవత వద్ద పూజలు చేసి, అక్కడ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది, డాక్టర్ అంబేత్కర్ విగ్రహానికి పూల మాలు వేసి నాయకులు,కార్యకర్తలు అందరూ హాజరై బస్సు యాత్ర ను ప్రారంభించడం జరిగింది. నంతరం ఓర్వకల్ మండలం లొద్దిపల్లి గ్రామం చేరుకొని టీడీపీ జెండాను అవిష్కరించడం జరిగింది. భోజన విరామం అనంతరం ర్యాలీగా బయలుదేరి ఓర్వకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో పాదయాత్ర చేసి ఊరి సెంటర్ లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఓర్వకల్ మండలం ఉప్పలపాడు గ్రామంలో పాదయాత్ర చేసి డాక్టర్ అంబేత్కర్ విగ్రహానికి పూల మాలు వేసి ఊరి సెంటర్ లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఓర్వకల్ మండలంలో కర్నూలు అల్ట్రా మెగా సోలార్ పార్క్-గని గ్రామం, ఏపిఐఐసి పారిశ్రామిక కేంద్రం, జై రాజ్ ఇస్పాత్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ఫ్యాక్టరీ, విమానాశ్రయం, ఉర్దూ విశ్వవిద్యాలయం దగ్గర సెల్ఫీ ఛాలెంజ్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు ఫరూక్, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, పార్లమెంట్ ఇంచార్జి మంద్ర శివానంద రెడ్డి, కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు బీటి నాయుడు,నియోజకవర్గ ఇంచార్జ్ లు శ్రీమతి గౌరు చరిత, బీసీ జనార్దన్ రెడ్డి, ఎం సుబ్బారెడ్డి, జయ సూర్య మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి ,రాష్ట్ర కమిటీ కార్యదర్శి వలసల రామకృష్ణ, ఏవీఆర్ ప్రసాద్ ,నంద్యాల పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, కర్నూలు పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముంతాజ్ బేగం, నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున, పాణ్యం, ఓర్వకల్, గడివేముల, కల్లూరు మండల అధ్యక్షులు ముఖ్య నాయకులతో పాటు జిల్లాలో గల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

## జగన్మోహన్‌రెడ్డి తలతిక్క నిర్ణయాలతో

# 8 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వబడులకు దూరమయ్యారు



- ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభమయ్యాక ఇప్పటివరకు నమోదైన విద్యార్థులు 37.59 లక్షలు
- గత ఏడాది ఇదే సమయంలో ప్రభుత్వపాఠశాలల్లో ఉన్న విద్యార్థులు 45.71 లక్షలు
- కేవలం సంవత్సరానికే 8లక్షలకుపైగా విద్యార్థులు ఎందుకు మానేశారో ముఖ్యమంత్రి, మంత్రులు సమాధానం చెప్పాలి.
- జగన్మోహన్ రెడ్డి ఏం చదివారని.. తలతిక్క నిర్ణయాలతో విద్యార్థుల్ని విద్యకు దూరం చేస్తున్నారు?
- అన్ని దేశాల్లోనూ మాతృభాషలోనే విద్యాబోధన
- ఇక్కడ మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ఇంగ్లీష్ మీడియాన్ని బలవంతంగా రుద్దుతున్నారు
- టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు

అమరావతి (చైతన్యరథం): పాఠశాలలు ప్రారంభమయ్యాక రాష్ట్రవ్యాప్తంగా నమోదైన విద్యార్థుల సంఖ్య 37.59 లక్షలని, ఇదే రోజున 2021-22 విద్యా సంవత్సరంలో 45.71లక్షల మంది ఉన్నారని, గత ఏడాదితో పోలిస్తే 8లక్షలకు పైగా విద్యార్థులు ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలకు స్వస్తి చెప్పారని ఈ స్థాయిలో విద్యార్థుల బడి మానేయటంపై ముఖ్యమంత్రి, మంత్రులు ఏం సమాధానం చెబుతారని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు నిలదీశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జగన్మోహన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం విద్యావ్యవస్థను గొప్పగా సంస్కరించినట్టు, రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్టు, నాడు-నేడు పథకంతో విద్యా రంగాన్ని పటిష్టపరిచినట్టు గొప్పలు చెప్పుకుంటోంది. విద్యారంగం బలోపేతమైతే విద్యార్థుల సంఖ్య పెరగాలిగానీ ఎందుకు తగ్గిందన్నారు.

### జగన్ బలవంతంగా విద్యార్థులపై రుద్దిన ఇంగ్లీష్ మీడియం, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ విధానాలే 8లక్షల డ్రాపవుట్స్‌కు కారణం.

రెండు సంవత్సరాల్లో 8లక్షల మంది విద్యార్థులు డ్రాపవుట్ అవ్వడానికి ప్రధానకారణం, ముఖ్యమంత్రి తీసుకొచ్చిన ఇంగ్లీష్ మీడియమేనని అశోక్‌బాబు విమర్శించారు. ఇంగ్లీష్ మీడియాన్ని ఐచ్ఛికంగా అమలుచేయకుండా బలవంతంగా విద్యార్థులపై రుద్దడం వల్లనే డ్రాపవుట్స్ పెరిగాయి. రెండో కారణం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని అర్థంతరంగా అమలు చేయడం. మూడోతరగతి వరకు ప్రాథమిక విద్య, అక్కడినుంచి నేరుగా హైస్కూల్‌కు వెళ్లేలా విద్యావిధానం మార్చడం. మూడో తరగతి వరకు తమకు అందుబాటులో ఉండే పాఠశాలల్లో చదివిన పిల్లలు, నాలుగో తరగతికి చేరగానే ఎక్కడోదూరంగా ఉండే హైస్కూళ్లకు వెళ్లాల్సిరావడం భారమైనందునే డ్రాపవుట్స్ పెరిగాయి. తమపిల్లల్ని దూరం పంపించడం ఇష్టంలేని తల్లిదండ్రులు వారిని దగ్గర్లో ఉండే ప్రైవేట్ స్కూళ్లలో చేర్చేందుకు మొగ్గుచూపారు. అలానే ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టేశాం.. చదువు చెప్పండి అని ప్రభుత్వం ఉన్నపళంగా ఆదేశించడంతో అటు ఉపాధ్యాయులు, ఇటు విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. గతంలో టీడీపీ ప్రభుత్వం కేవలం మున్సిపల్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం అమలుకు సిద్ధమైతే, అది కూడా విద్యార్థులు తమకు నచ్చిన మీడియం ఎంచుకోవచ్చనే వెసులుబాటు కల్పిస్తే, దానిపై సాక్షి మీడియా, జగన్మోహన్ రెడ్డి నానా రాద్ధాంతం చేశారు. 70శాతం మంది విద్యార్థులు మున్సిపల్ పాఠశాలల్లో విద్యార్థులు చదువు మానేశారని సాక్షి మీడియా విషప్రచారం చేసింది. నాడు అలా మాట్లాడిన జగన్ రెడ్డి, ఇప్పుడు ఒకే సారి అన్ని పాఠశాలల్లో బలవంతంగా ఇంగ్లీష్ మీడియాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు? ఇంగ్లీష్ మీడియంతో ఈ ముఖ్యమంత్రి సాధించేదేమిటి?

### బైజూస్ కంటెంట్, ట్యాబ్‌ల కోసం వందల కోట్లు వృథా చేసిన ముఖ్యమంత్రి ఏం సాధించారు?

విదేశాల్లో అందరూ ఆంగ్లమే మాట్లాడినా, అక్కడ నిరుద్యోగం, ఇతర సమస్యలు ఎందు కున్నాయని అశోక్‌బాబు ప్రశ్నించారు. ఆ దేశాల్లో బిచ్చగాళ్లుకూడా ఇంగ్లీష్ లోనే అడుక్కుంటారన్నారు. పేదవాళ్లు ఇంగ్లీష్ చదవకూడదా అనే డొంకతిరుగుడు మాటలు మాట్లాడే ముఖ్యమంత్రి, విద్యార్థులపై బలవంతంగా ఆంగ్లబోధనను ఎందుకు రుద్దుతున్నారు? ఎవరికి నచ్చిన మాధ్యమంలో వారు చదువుకునే స్వేచ్ఛను ఎందుకు కల్పించరు? 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చి, బైజూస్ కంటెంట్‌లో పాఠ్యాంశాల బోధనకు శ్రీకారం చుట్టారు. ఆ విధానం ఏమైంది. బైజూస్ కంటెంట్, ట్యాబ్‌ల కోసం ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు తగలేసింది. ఆన్‌లైన్ విధానంలో బైజూస్ కంటెంట్‌లో పాఠ్యాంశాలు బోధిస్తే, విద్యార్థులు రాణిస్తారు అనుకోవడం మూర్ఖత్వమే. దానికి నిదర్శనమే ఈ ఏడాది పెరిగిన డ్రాపవుట్స్. ఇంగ్లీష్ మీడియం, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకి తోడు, హాస్టళ్లలో సౌకర్యాల కొరత, స్కాలర్ షిప్పులు సక్రమంగా అందక పోవడం వంటి అనేక కారణాలు విద్యార్థుల్ని విద్యకు దూరం చేశాయి.

### రాజకీయ ప్రయోజనాల కోసమే..

జగన్మోహన్‌రెడ్డి ఏం చదివారని ఈ విధంగా తలతిక్క నిర్ణయాలతో విద్యార్థుల్ని విద్యకు దూరం చేస్తున్నారని అశోక్‌బాబు ప్రశ్నించారు. విద్యా రంగానికి సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకునేటప్పుడు, మేథావులు, విద్యారంగ నిపుణుల తో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలిగానీ, ఏక పక్షంగా నచ్చినట్టు చేయడం కాదు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు మాతృభాషలో విద్యాబోధన సాగిస్తుంటే, ఈ ముఖ్యమంత్రి మాత్రం ఇంగ్లీష్ మీడియంతోనే అన్నీ సాధ్యమవుతాయన్నట్టు తననిర్ణయాన్ని సమర్థించుకున్నారు. పేదపిల్లలకు నాణ్యమైన విద్యకావాలిగానీ, ఇంగ్లీష్ మీడియమా.. తెలుగు మీడియమా అనేది ముఖ్యంకాదు. ఇప్పటికే దేశంలో ఇంగ్లీష్ ప్రజలభాషలో భాగమైంది. చదువురానివాడుకూడా ఇంగ్లీష్ పదాల్ని అనువుగా పలుకుతున్నాడు. ఇంగ్లీష్ పదాలు చాలా వరకు మన వాడుకభాషలో కలిసిపోయాయి. తెలుగును చంపేసి ఇంగ్లీష్‌కు పెద్దపీట వేస్తాననడం ముమ్మాటికీ ముఖ్యమంత్రి తెలివితక్కువతనమే. కస్తూరి రంగనాథన్, ఇతర ప్రముఖుల నివేదికలన్నీ 8వతరగతి వరకు విద్యార్థులకు విద్యాబోధన తెలుగులోనే ఉండాలని అభిప్రాయపడ్డాయి. తన రాజకీయ ప్రయోజనాల కోసమే జగన్‌రెడ్డి ఇంగ్లీష్ మీడియాన్ని బలవంతంగా విద్యార్థులపై రుద్దారు. ఆయన మంత్రివర్గంలో చాలా మంది మంత్రులకు తెలుగు మాట్లాడటమే సరిగా రాదు. ఇక ఇంగ్లీష్, హిందీ ఏం మాట్లాడతారు?

### నచ్చిన మాధ్యమంలో విద్యార్థులు చదువుకునే అవకాశం కల్పించాలి

రాష్ట్రంలో దాదాపు 25వేల ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాల్సి ఉందని అశోక్‌బాబు చెప్పారు. విద్యార్థులపై బల వంతంగా ఇంగ్లీష్ మీడియం రుద్దిన ముఖ్యమంత్రి, దానికి అనుగుణంగా ఉపాధ్యాయులకు ఎందుకు శిక్షణ ఇవ్వలేరు? ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్ని ఎందుకు భర్తీ చేయలేదు? ప్రాథమికంగా చేయాల్సిన పనులు చేయకుండా ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చాము.. అమ్మఒడి ఇస్తున్నాము.. నాడు-నేడు అమలు చేశామని చెబితే ఒరిగిందేమీలేదు. అమ్మఒడి పేరుతో కళాశాలలకు ఇవ్వాల్సిన సొమ్ముని తల్లుల ఖాతాల్లో వేయడంవల్ల, ఆ సొమ్ముని వారి అవసరాల కోసం వాడుకొని, తరువాత సకాలంలో విద్యా సంస్థలకు చెల్లించకపోవడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వసతి గృహా ల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. హాస్టళ్ల గోడలకు రంగులేసిన జగన్ రెడ్డి, లోపలమాత్రం విద్యార్థులు పడుకోవడానికి బెడ్‌లు లేకుండాచేశారు. ఇక విద్యార్థులకు పెట్టే భోజనం, టాయ్‌లెట్ల వంటివి అధ్వాన్నంగా తయారయ్యాయి. అలానే హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన కాస్మోటిక్ ఛార్జీల వంటి వాటిని పూర్తిగా నిలిపేసింది. 8లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారంటే దానికి కారణం ముమ్మాటికీ ముఖ్యమంత్రి అసమర్థ విధానాలే. బైజూస్ లాంటి దివాళా కంపెనీలతో ఒప్పందం చేసుకొని జగన్ రెడ్డి, విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టారు. నచ్చిన మాధ్యమంలో విద్యాభ్యాసం కొనసాగించే స్వేచ్ఛను ముఖ్యమంత్రి తక్షణమే విద్యార్థులకు కల్పించాలి. అలానే నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అమలుపై నిపుణులతో కమిటీలు వేసి, వాటి సూచనలకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాలి. స్కూళ్ల విలీనం వల్ల విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. డ్రాపవుట్స్ పెరగకుండా ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోకుంటే, పాలకులు తగిన మూల్యం చెల్లించుకుంటారని అశోక్ బాబు హెచ్చరించారు.

చైతన్యరథం

# వైసీపీ ప్రభుత్వంపై దళితులు కన్నెర్ర చేయాల్సిన సమయం వచ్చింది

- దళిత జాతిని అవమానించిన ప్రభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతం
- దళితుల్ని హింసిస్తూ, వారి హక్కుల్ని కాలరాస్తున్న జగన్
- దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఆత్మపరిశీలన చేసుకోవాలి.
- దళితులు ఆగ్రహిస్తే ఈ ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఎంత?
- - టీడీపీ హెచ్.ఆర్.డీ ఛైర్మన్ బీ.రామాంజనేయులు



**అమరావతి (చైతన్యరథం):** దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలోనే దళితులపై దాడులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని దళితబిడ్డలకు తాను మేనమామను, దళితులు తన బంధువులని మాయ మాటలు చెప్పిన జగన్మోహన్ రెడ్డి, అయన ప్రభుత్వంలో దళితులపై జరిగే దమనకాండను ఎందుకు నిరోధించలేక పోతున్నాడని టీడీపీ హెచ్.అర్.డీ ఛైర్మన్ రామాంజనేయులు ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం అయన విలేకరులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దళితులకు ప్రత్యేకంగా అమలుచేసిన 27 పథకాల్ని రద్దుచేసి, దళితులకు దక్కాల్సిన సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిన జగన్మోహన్ రెడ్డి, తన పార్టీ ఎన్.ఆర్.ఐ చేత దళితులపై ఉమ్మి వేయించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. దళితజాతికి జరుగుతున్న అవమానంపై ప్రభుత్వంలోని దళిత మంత్రులు, అధికారులు, యావత్ దళిత వర్గమంతా ఆత్మపరిశీలన చేసుకోవాలి. దళితజాతిని దారుణంగా అవమానించిన పంచ్ ప్రభాకర్ రెడ్డిపై వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో యావత్ దళితజాతి ఆలోచించాలి.

## చంద్రబాబు తీసుకొచ్చిన జీవోలను జగన్మోహన్ రెడ్డి ఎందుకు అమలు చేయడంలేదు?

కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ని పిచ్చివాడిగా ముద్రవేసి ప్రాణాలు కోల్పోయేలా చేశారు. మాస్క్ ధరించలేదని కిరణ్ అనే యువకుడిని కొట్టిచంపారని రామాంజనేయులు అన్నారు. నాశిరకం మద్యంపై ముఖ్యమంత్రిని ప్రశ్నించినందుకు ఓంప్రతాప్‌ని చంపేశారు. ఇసుక అక్రమరవాణాపై ప్రశ్నించాడన్న అక్కసుతో వరప్రసాద్‌కు శిరోముండనం చేశారు. ఇక దళితమహిళలపై జరిగిన దారుణాలు, హత్యలు, అత్యాచారాలు అన్నీఇన్నీ కావు. నాగమ్మ, అనూష, స్నేహతల, రమ్య ఇలాఎందరో దళిత ఆడబిడ్డలు జగన్ ప్రభుత్వ అసమర్ధతకు బలైపోయారు. మహిళలపై దాడులు, నేరాలు, ఘోరాల్లో రాష్ట్రమే అగ్రస్థానంలో ఉందని ఎన్.సీ. అర్.బీ నివేదిక చెబుతోంది. రాష్ట్రంలో దళిత మహిళలపై 1290కి పైగా దాడులు జరిగితే, వాటిలో 834 లైంగిక దాడులని ఎన్.సీ.అర్.బీ నివేదిక చెప్పడం వైసీపీ ప్రభుత్వానికి తలవంపులు కాదా? రాజ్యాంగం దళితులకు కొన్ని ప్రత్యేక హక్కులు కల్పించింది. ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడి బతకాల్సిన అగత్యం, అవసరం దళితులకు లేదు. దళిత జాతికి ఎదురవుతున్న అవమానాల్ని చంద్రబాబునాయుడు ప్రత్యేకచట్టంతో కట్టడి చేయగలిగారు. సమాజంలో దళితులు ఎదుర్కొంటున్న అవమానాలను శాశ్వతంగా నిరోధించేందుకు చంద్రబాబునాయుడు పున్నయ్య కమిషన్ వేసి, ఆ కమిటీ సిఫార్సులను జీవోల రూపంలో అమలు చేశారు. ఆ జీవోలను జగన్మోహన్ రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదో దళితులు ఆలోచించాలి.

## దళితజాతిని దూషిస్తూ, వారి హక్కులు, స్వేచ్ఛను కాలరాస్తుంటే, ఎన్నాళ్లు భరించాలి

టీడీపీ నేతలు వర్లరామయ్య, మహాసేన రాజేశ్‌లపై వైసీపీ సోషల్ మీడియాకు చెందిన పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఇష్టమొచ్చినట్టు నోరుపారేసుకున్నారని రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని వ్యక్తిగతంగా విమర్శించడమే కాకుండా, యావత్ దళితజాతిపై ప్రభాకర్ రెడ్డి ఉమ్మివేయడాన్ని ఏమనాలి? ప్రజాస్వామ్యంలో తమ భావప్రకటనను వెలిబుచ్చే హక్కు ప్రజలకు ఉంది. అలాంటి హక్కుల్ని కాలరాస్తూ యావత్ జాతినే దూషిస్తుంటే, ఇంకా చూస్తూ ఉండాలా? ప్రభుత్వంలోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఈ పరిణామాలపై స్పందించాలి. ప్రభాకర్ రెడ్డి దూషించింది కేవలం ఒకరిద్దరు దళితుల్నికాదు...యావత్ దళితజాతిని అని గుర్తించండి. దళితజాతి ఏమైనా చిన్నదా? దేశ జనాభాలో 20 కోట్లకు పైగా దళితులున్నారు. ఏపీలోనే కోటికిపైగా దళితులున్నారు. ప్రజాస్వామ్యాన్ని శాసించే విషయంలో, ప్రభుత్వాల్ని కూలదోయడంలో దళితులంతా ఒక్కతాటిపైకి వస్తే, జగన్ అయన ప్రభుత్వంలాంటి ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోవడం తథ్యం.

## దళితులు కన్నెర్రచేస్తే ఈ ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఎంత?

హార్వర్డ్ ప్రొఫెసర్ జాన్ లెవస్కీ 'హౌ డెమోక్రసీ ఈజ్ డై' (ప్రజాస్వామ్యం ఎలా చనిపోతుంది) అనే పుస్తకం రాశారు. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వం, ప్రభుత్వనేత నిరంకుశ చర్యలవైపు మొగ్గి, అరాచక పాలన ప్రారంభిస్తే, ఏ ప్రజలైతే ఎన్నుకున్నారో, ఆ ప్రజల గొంతునే అణచివేయాలనిచూస్తే వారే ఆ ప్రభుత్వంపై, పాలకులపై తిరగబడతారు అని ఆయన తన పుస్తకంలో అభిప్రాయపడ్డారు. జాన్ ఫ్లాయిడ్ అనే నల్లజాతీయుడి గొంతునొక్కే ప్రయత్నం చేసినందుకే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అధికారాన్ని కోల్పోయాడు. అలాంటివారితో పోలిస్తే జగన్మోహన్ రెడ్డి, ఈ ప్రభుత్వం పెద్దవేం కావు. రాష్ట్రంలో దళితులపై జరిగే దారుణాలు, ప్రభాకర్ రెడ్డి లాంటివారి వ్యాఖ్యలపై ప్రతి దళితుడు ఆలోచించాలి. దళితుడిగా పుట్టిన ప్రతిబిడ్డ, తనజాతికి జరిగిన అవమానంపై ఆత్మపరిశీలన చేసుకొని తగిన నిర్ణయం తీసుకోవాలి. వైసీపీ ప్రభుత్వంపై దళితులు తీవ్ర ఆగ్రహావేశాలతో ఉన్నారని పసిగట్టిన పాలకులు కావాలనే ప్రభాకర్ రెడ్డిలాంటి వారితో మాట్లాడించి, దళితజాతిని దారిమళ్లించే ప్రయత్నం చేస్తున్నారని రామాంజనేయులు స్పష్టం చేశారు.

---

# ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి హక్కుల కోసం "ఆళ్ళ" చేస్తున్న కృషి ప్రశంసనీయం

**- తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి**

**- తానా మహాసభల్లో "ఆళ్ళ"కు ఘన సత్కారం**

**ఉత్తర అమెరికా :** తానా మహాసభల్లో భాగంగా జరిగిన రైతు సదస్సులో జలవనరులు, నీటి వినియోగం, నీటి ప్రాముఖ్యత అనే అంశంపై జలవనుల రంగ నిపుణులు, సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ మనకు అందుబాటు లో ఉన్న నీటిలో 97శాతం సముద్ర జలాల్లో ఉప్పు నీరుగా ఉంటుందని, 2శాతం ఐసు రూపంలో ఉంటుందని మిగిలిన 1శాతం మాత్రమే మంచినీరుగా అందుబాటులో ఉంటుందని దీనిలో 70 శాతం నీటిపారుదల రంగానికి 22శాతం పరిశ్రమలకు, 8శాతం గృహ అవసరాలకు వాడుకుంటున్నామని నీటిని వృథా చేయకుండా పరిమితంగా వాడి భవిష్యత్తు తరాలకు అందించవలసిన అవసరం అందరి ప్రజల సామాజిక బాధ్యత అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దశ, దిశ నిర్దేశంతో జలవనరులే జాతికి జీవనాదారం అని గుర్తించి ప్రాజెక్టులను పరుగులు తీయించటం జరిగిందనీ, భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాల్లోని 665 మండలాల్లో నీరు ప్రగతి ద్వారా అందుబాటులో ఉన్న నీటి అవసరం,దాని కొరతను అంచినావేసి దీనిని అధిగమించడానికి చెరువులు పూడికతీత, అనుసంధానం, చెక్ డ్యాంల నిర్మాణం, పంట సంజీవని పంట కుంటల నిర్మాణం తదితర నీటి సంరక్షణ చర్యలు చేపట్టి రాష్ట్రంలోని భూగర్భ జలాలను పెంచటం జరిగిందని వివరించారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కృష్ణా - గోదావరి నదులను అనుసంధానం చేసి పట్టిసీమ ద్వారా 2015 నుంచి 2019 వరకు 358 టిఎంసిలు కృష్ణా డెల్టా పరిధిలోని కృష్ణా,గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలోని మొత్తం 13 లక్షల ఎకరాల ఆయకట్టులోని వరి,చేపల చెరువులు, రొయ్యల చెరువులకు నీరు ఇవ్వటం వల్ల రైతులకు రూ.45,000 కోట్ల ఆదాయం రాటమే కాకుండా కృష్ణాజిల్లా భారతదేశంలోనే జిడిపిలో రెండవ



స్థానంలో నిలిచిందన్నారు. తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని రైతుల నీటి హక్కుల కోసం "ఆళ్ళ" నిరంతరం పోరాటం చేస్తున్నారని నీటి యాజమాన్యంలో రైతుల భాగస్వామ్యం కోసం ఆయన చేస్తున్న కృషి ఆంధ్రప్రదేశ్‌కి గర్వకారణమని అన్నారు. అనంతరం తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి, తానా సర్వీసెస్ కోఆర్డినేటర్ కసుకుర్తి రాజా చేతుల మీదుగా "ఆళ్ళ"ను దృశ్యాలువతో ఘనంగా సత్కరించి (అవర్డ్ అఫ్ రికగ్నైజేషన్) మెమొంటోను అందజేశారు.

చైతన్యరథం

# ప్రజలకు ఏ కష్టం వచ్చినా టీడీపీ ఉందనే భరోసా ఇవ్వాలి

- ఆత్మకూరు మండలంలో కక్ష సాధింపులు ఎక్కువయ్యాయి
- రాప్తాడులో ప్రశాంతత రావాలంటే తోపుదుర్తి కుటుంబం పోవాల్సిందే
- మినీ మ్యానిఫెస్టోని జనంలోకి తీసుకెళ్లండి.. వచ్చే ఎన్నికల్లో విజయం మనదే
- ఆత్మకూరు మండల నాయకులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు



**రాప్తాడు (చైతన్యరథం):** ప్రజలకు ఏ కష్టం వచ్చినా టీడీపీ ఉందనే భరోసా ఇవ్వాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజక వర్గంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగు తున్న దౌర్జన్యాలు బెదిరింపుల మీద ప్రజలకు వివరి ంచాలన్నారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కుటుంబ సభ్యులకి అడ్డుకట్ట పడాలంటే వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా టీడీపీ గెలుపొంది తీరాలని అభిప్రాయపడ్డారు. అనంతపురం నగరంలోని కల్యాణ దుర్గం రోడ్‌లో ఉన్న జేఎస్పీ కళ్యాణమండపంలో ఆత్మకూరు మండల నాయకులతో సునీత సమావేశమ య్యారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, సెక్షన్ ఇన్ చార్జిలు, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, మహిళలు, యువత, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ కమిటీల నాయకులు, సాధికార కమిటీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఇటీవల రాజమండ్రి వేదికగా మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. ఇప్పటికే ఈ పథకాల గురించి జనంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందన్నారు. అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా ఉన్న ఈ పథకాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉపయోగపడే విధంగా మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ అమ్మకు వందనం కార్యక్రమం, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం 1500 ఆర్థిక సాయం వంటి పథకాలు మహిళలను ఎంతగానో ఆకర్షిస్తున్నాయన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు 3000 రూపాయల భృతి 20 లక్షల ఉద్యోగాలు రైతులకు ప్రతి ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం బీసీలకు రక్షణ చట్టం వంటి ఆరు అద్భుతమైన పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని సునీత అభిప్రాయపడ్డారు. బీసీలకు రక్షణ చట్టం వంటివి కూడా ఎంతగానో ఉపయోగపడనున్నాయన్నారు. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీదేనని సునీత స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గంలో మళ్లీ ప్రశాంతత రావాలంటే కచ్చితంగా టిడిపి రావాలన్నారు. మరోవైపు ఇటీవల క్రాప్ ఇన్సూరెన్స్ విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. చాలా రకాల పంటలకు అసలు ఇన్సూరెన్స్ వేయలేదని వైసిపి ప్రభుత్వం రైతులకు చేసిన మోసం ఇదని సునీత అన్నారు. ఇలాంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. నాయకులంతా ఈసారి గట్టిగా కష్టపడి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

# ప్రతి ఇంటికి కుళాయి ఎందుకివ్వరు: మొహమ్మద్ నసీర్



**గుంటూరు (చైతన్యరథం):** ప్రతి ఇంటికి కుళాయి ఎందుకివ్వరని మొహమ్మద్ నసీర్ మండిపడ్డారు. గుంటూరు తూర్పులోని శివారు కాలనీలలో సూపర్ స్ట్రక్చర్ల పేరుతో పేద పురిగుడిసెల్లో ఉండే వారి దగ్గర నుండి పన్నులు వసూలు చేస్తు, వారి ఇళ్లకు కుళాయి కనెక్షన్ ఇవ్వకుండ నిబంధనల పేరుతో అధికారుల అలసత్వం సహించారానిదని, వెంటనే అటువంటి కాలనీలైన ప్రగతినగర్, మద్దిరాల కాలనీలలో కొత్తగ పన్నులు నీటి కుళాయి కనెక్షన్ల అందించటానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, అలాగే 1వ డివిజన్ తారకరామానగర్‌లో కాలువలు, డ్రైన్లు నిర్మాణం చెప్పటి అప్రాంతంలో ఇళ్లలకు చేరుతున్న మురికి నీటి సమస్యను నిర్మూలించాలని నగరంలో అనేక ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది కనీసం తొంగిచుడక పోవడంపై అధికారులు దృష్టి సారించాలని నసీర్ కార్పొరేటర్లతో కలిసి కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముప్పావారపు భారతి, పోతురాజు సమత, శ్రీను నాయక్, గోళ్ళ ప్రభాకర్, వాసు ఖాసీం బాబు, ఎలచూరి కిరణ్, మహంకాళి నర్సింహారావు, చిలకా వెంకటేశ్వరావు, షేక్ ఉస్మాన్, రెహ్మాన్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాల్లో లోకేష్ నూతన వెలుగులు



**గుంటూరు (చైతన్యరథం):** యువగళం మేనిఫెస్టోతో "ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగేళ్లుగా వైసీపీ చిమ్మిన చీకట్లతో అంధకారంలో కూరుకుపోయిన యువత, విద్యార్థి నిరుద్యోగలోక జీవితాల్లో నూతన వెలుగులు యువనేత నారా లోకేష్ దేదీప్యమానంగా వెలిగించబో తున్నారని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర నేడు 2000కి.మీ పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో గుంటూరులోని సాయిబాబారోడ్డు వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద యువనేతకు సంఘీభావంగా కాగడాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన ప్రజారంజకమైన మ్యానిఫెస్టోలో "యువగళం" మ్యానిఫెస్టో ప్రధాన భూమిక పోషించబోతున్నదని ఈ యువగళంతో గత నాలుగేళ్లుగా వైసీపీ చిమ్మిన చీకట్లతో అంధకారంలోకి కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ యువజన విద్యార్థి, నిరుద్యోగలోక జీవితాల్లో 20లక్షల ఉద్యోగాలతో యువగళ సారథి నారా లోకేష్ సుదీర్ఘ పాదయాత్ర ద్వారా వెలిగించబోతున్నా రని అంతే కాకుండా తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొస్తే రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు నెల నెల మూడువేల రూపాయలు నిరుద్యోగ భృతి కలిపించబోతున్నారని అన్నారు. నిరుద్యోగ యువత విద్యార్థిలోక యువగళమై యువనేత నారాలోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారని యావత్ పౌర సమాజం నారా లోకేష్‌కు సంఘీభావం తెలియజేసి తెలుగుదేశానికి మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వలన ఇబ్బందులకు గురి అవుతున్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి గళాన్ని తన గళంగా మొద్దు నిద్రపోతున్న ఈ ప్రభుత్వానికి వినిపించడానికి యువగళం పాదయాత్రతో బయలుదేరి వారి భవిష్యత్తుకి నేను గ్యారెంటీ అని వారిలో ఆత్మవిశ్వాసం నింపుతూ యువనేత నారా లోకేష్ 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగు యువత ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన కార్యక్రమం ద్వారా సంఘీభావాన్ని తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరావు, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు,ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్ ,కొండెపు శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రజినికి వసూళ్లపై ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేదు: మాజీమంత్రి ప్రత్తిపాటి

- మురుగునీటి శుద్ధి కేంద్రం, బొందిలిపాలెం వద్ద ఉన్న ఓగేరు వాగుపై ఉన్న వంతెన వద్ద ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్
- వైసీపీ పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయి: ప్రత్తిపాటి పుల్లారావు



మంత్రి రజినికి వసూళ్లపై ఉన్న శ్రద్ధ చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలపై లేదని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. చిలకలూరిపేటలో మురుగునీటి శుద్ధి కేంద్రం, పసుపర్రు వంతెన వద్ద ప్రత్తిపాటి సెల్ఫీ తీసుకుని మంత్రి రజిని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ మంత్రి రజిని అసమర్ధత, చేతకానితనం, అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం, ఓట్లేసిన ప్రజలకు కనబడకుండా పోవడం, ప్రజలకు న్యాయం చేద్దామనే ఉద్దేశం లేకపోవడంతోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయని విమర్శించారు. తెదేపా ప్రభుత్వంలో రూ.16 కోట్లతో మురుగునీటి శుద్ధి కేంద్రం పనులు ప్రారంభించామని.. వైకాపా 4.3 ఏళ్లలో అంగుళమూ కదల్లేదని ప్రత్తిపాటి అన్నారు. అమృత్ పథకంలో భాగంగా కేంద్రం ప్రభుత్వం మురుగునీటి శుద్ధి కేంద్రం మంజూరు చేసిందని.. 2018లో శంకుస్థాపన చేశామని తెలిపారు. దాన్ని పూర్తి చేసి ఉంటే ప్రజలు అంటువ్యాధులు, అనారోగ్యాల బారినపడకుండా ఎంతో ఉపయోగపడేదని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. బ్రిడ్జి టు బ్రిడ్జి మధ్య 3 కిలోమీటర్లు ఉంటే మంజూరు చేయకూడదనే జీవో ఉందని.. నిబంధనలు అధిగమించి ఆనాడు చంద్రబాబు ప్రత్యేకంగా పసుమర్రు వంతెనకు రూ.7.68 కోట్లు మంజూరు చేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైకాపా 4.3 ఏళ్ల పాలనలో గుత్తేదారుకు రూపాయి కూడా చెల్లించలేదని... రూ.7.68 కోట్ల పనులను పూర్తి చేయలేని అసమర్ధ మంత్రి రజిని నియోజకవర్గ ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. వంతెన పూర్తయితే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండేదని... వారి భూముల ధరలు పెరిగేవని అన్నారు. మంత్రి స్పందిస్తారని కాదని... సమస్యను ప్రజలకు తెలియజేయడానికే సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. మంత్రి కుటుంబం బాగుపడటానికి తప్ప నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపించారు. శ్మశానానికి దారి లేకుండా కూడా చేశారని.. ఎవరైనా చనిపోతే శ్మశానానికి ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఎక్కడ ఏం చేస్తే డబ్బులు వస్తాయనే వాటిపై ఉన్న దృష్టి ఓట్లేసిన ప్రజల గురించి ఒక్క క్షణమైన ఆలోచించడం లేదని మండిపడ్డారు. వంతెనను రజిని తీసుకొచ్చినట్లు రూ.20 లక్షలు ఖర్చు చేసి పైలాన్ మాత్రం పెట్టించుకున్నారని ఎద్దేవా చేశారు. పైలాన్ వేయించుకోవడం కాదని.. పనులు పూర్తి చేయాలన్నారు. డబ్బులు వసూలు చేసుకోవడం కాదని... ఓట్లేసిన ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మంత్రిపై ఉందన్నారు. పైలాన్ లాంటివి సామాజిక మాధ్యమాల్లో పెట్టుకోవడానికి ఉన్న శ్రద్ధ ఓట్లేసిన ప్రజల గురించి ఒక్క క్షణమైనా ఆలోచించాలని మంత్రి రజిని ప్రత్తిపాటి ఛాలెంజ్ చేశారు. వైకాపా ప్రభుత్వానికి, మంత్రి రజినికి ప్రజలు వీఆర్ఎస్ ఇవ్వడం ఖాయమని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలను ధనికులుగా చేయడమే టీడీపీ లక్ష్యం

- చదలవాడ అరవిందబాబు ఆదేశాలతో ఐటీడీపీ వారియర్స్ విస్తృతస్థాయిలో మేనిఫెస్టో ప్రచారం
- ఎస్సీ వృద్ధ మహిళ పూరి గుడిసెకు 9000 కరెంట్ బిల్
- ఇంటింటికి తిరుగుతూ టీడీపీ సంక్షేమ పథకాల ప్రచారం



**నరసరావుపేట(చైతన్యరథం):** పేదలను ధనికులు చేయడంమే టీడీపీ లక్ష్యమని ఐటీడీపీ వారియర్స్ గ్రామస్తులకు వివరిం చారు. నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో నరస రావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదేశాలతో ఐటీడీపీ వారియర్స్ విస్తృత స్థాయిలో టీడీపీ మినీ మ్యానిఫెస్టో ప్రచారం చేశారు. నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పునాటి శ్రీనివాసరావు ఆధ్వర్యం లో ఇంటింటికి తిరుగుతూ జగన్ ప్రభుత్వం పన్నుల పేరుతో ఎలా దోచ కుందో వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకా లతో పేదలను ధనికులు చేస్తారని ఐటీడీపీ వారియర్స్ గ్రామస్తులకు వివరిం చారు. ఐటీడీపీ వారియర్స్ ప్రచారంలో భాగంగా ఎస్సీ వృద్ధ మహిళ పూరి గుడిసెలోకి వెళ్ళగా ఆమె 9000 కరెంటు బిల్లు వచ్చిందని చెప్పడంతో ఐటీడీపీ వారియర్స్ జగన్ రెడ్డి మోసాలను కరెంట్ బిల్లు చూపించి గ్రామ స్తుల కళ్ళు తెరిపించారు. జగన్ రెడ్డి పేదల శత్రువుని పన్నుల పేరుతో పేద ప్రజల రక్తాన్ని తాగే జలగ రెడ్డి అని ఎద్దేవా చేశారు. పేదల రక్త మాంసా లతో వ్యాపారం చేసే జగన్ రెడ్డిని ఓడించి సంక్షేమంతో పేదలను సంపన్ను లను చేసే చంద్రబాబు నాయుడుని గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

ఓటు అనే ఆయుధంతో...

## జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలి

- టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** రాష్ట్రం నుంచి జగన్ ను వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉందని ప్రజలు ఓటు అనే ఆయుధంతో జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని మహానాడు వేదికగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని పథకాల కరపత్రాలన ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఎటువంటి నిబంధనలు వివక్షతకు తావు లేకుండా ఆరు సంక్షేమ పథకా లతో ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తున్న చంద్రన్న హామీల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను పెద్ద ఎత్తున ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు పై ఉందని శ్రీరాం తాతయ్య పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న వనరుల ద్వారా సంపద సృష్టించడం ఒక చంద్ర బాబుకే సాధ్య మని ఆ సంపద ద్వారానే సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేయడం చంద్రబాబుకే సాధ్యమవుతుందన్నారు. ధన దాహంతో రాష్ట్రంలో అన్ని వనరులు దోచుకు తింటున్న సైకో సీఎం జగన్మోహన్ రెడ్డి అధికా రంలో ఉంటే అన్ని వ్యవస్థలు నాశనమై పిల్లల భవిష్యత్తు సర్వనాశనం అవుతుందన్నారు. ఇప్పటికే అన్ని వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టిం చిందని మండిపడ్డారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో హత్యలు, దౌర్జన్యాలు, బెదిరింపులు, అరాచకాలు, అక్రమ కేసుల బనాయింపులు తప్ప సాధించింది శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణం భాస్కరరావు, అత్తులూరి కృష్ణ, గుత్తా సురేష్, నూకపోగు సురేష్, బట్టు వెంకయ్య, పచ్చిపాల రామారావు, అల్లిక నాగేశ్వరరావు (ఎర్రమల్లెలు),గూటి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ సోదరులకు చంద్రబాబు హయాంలో అనేక సంక్షేమ పథకాలు

- ఘర్ ఘర్ క నారా చంద్రబాబు హమారా కార్యక్రమం
- పాల్గొన్న శాసన మండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్, జిల్లా అధ్యక్షుడు బికే పార్థసారథి, మడకశిర నియోజకవర్గ ఇంచార్జి గుండుమల తిప్పేస్వామి



**మడకశిర (చైతన్యరథం):** గత ప్రభుత్వ హయాంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు మైనారిటీ సోదరులకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని మడకశిర నియోజకవర్గ ఇంచార్జి గుండుమల తిప్పేస్వామి అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర పట్టణం యాదవ కళ్యాణమంటపంలో జరిగిన జిల్లా స్థాయి " ఘర్ ఘర్ క నారా చంద్రబాబు హమారా " కార్యక్ర మం లో పాల్గొన్న మాజీ శాసన మండలి మహమ్మద్ చైర్మన్ షరీఫ్, జిల్లా అధ్యక్షులు బి కె పార్థసారథి, రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ హమ్మద్మాజీ మంత్రి పల్లే రఘు నాథరెడ్డి ,మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. మైనారిటీ సోదరులకు 50% సబ్సిడీతో కూడు కున్న రెండు లక్షల వరకు రుణాలు మంజూరు. నూర్ భాషా ఫెడరేషన్ ఏర్పాట్లు, పేదల ముస్లిం విద్యార్థులకు విదేశీ విద్య, ఇమామ్ మౌజన్లకు గౌరవేతనం పెంపు, దుల్హన్ పథకం ద్వారా 50 వేల రూపాయలు, మూడు వందలకు 300కు పైగా షాదీ ఖానాలు ఏర్పాట్లు, రంజాన్ తోఫా, పండుగ కానుకలు, ముస్లిం యువతకు ఉపాధి అవకాశాలు, టిడిపి హయాంలో వేలాది మసీదులు మరమ్మతులు విస్తీర్ణం పునర్ని ర్మాణం పలు అనేక కార్యక్రమాలను చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని మడకశిర నియోజక వర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు భక్తర్ సాబ్, నాగూర్ హుస్సేన్, మైనారిటీ నాయకులు,మాజీ గ్రంథా లయ చైర్మన్ గౌస్ బాషా, రాష్ట్ర దూదేకుల అధ్యక్షుడు శుభన్ , పర్వీన్ తాజ్, షఫీ, డైమండ్ బాబా, హుజర్ ఉల్లా, పుట్టపర్తి టరఫిక్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు, అబ్బాస్, బాబ్ జాన్, అత్తర్ ఖదీర్, ఉమర్ సాలర్ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బాబ్ జాన్, మడకశిర నియోజకవర్గ అన్ని మండలాల కన్వీనర్లు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు,జిల్లా రాష్ట్ర, జిల్లా, అనుబంధ సాంగ నాయకులు వేల సంఖ్యలో మైనారిటీ సోదురులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



**కొత్తపేట (చైతన్యరథం):** కొత్తపేట నియోజకవర్గం మందపల్లి గ్రామంలో , రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలోని జగ్గిరెడ్డి కాలనీకి చెందిన పలువురు వైసీపి నుండి పలువురు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు ఆద్వర్యంలో వైసీపీ నుండి భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ.. కుంపట్ల బుజ్జి సారథ్యంలో మంద పల్లి గ్రామం నుండి పార్టీలో చేరిన వారికి హృదయపూర్వక ఆహ్వానం పలుకు తున్నానని అన్నారు.వారి సారథ్యంలో మందపల్లి యువకులు కలసికట్టుగా మీ వెనుక వుండి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలియ జేయడం ఆనందదాయకం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుంద ని,చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారని రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని తెలిపారు. జగన్ పార్టీ వారి ఎమ్మెల్యేలు అవినీతికి పోటీదారులని ఎద్దేవా చేశారు.నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు. అరాచకాలు, దౌర్జన్యాలు, కబ్జాల తో రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆరోపిం చారు.అభివృద్ధిలో గాని,సంక్షేమంలో గాని తెలుగుదేశం పార్టీతో పోటీపడే పార్టీ ఇంతవరకూ పుట్టలేదని అన్నారు.గ్రామ,నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచితమైన స్థానం కల్పిస్తామని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటు ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శిఆకుల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీను, బూసి జయలక్ష్మి భాస్కరరావు,బండారు సంజీవ్, చిలువూరి సతీష్ రాజు, మిద్దె ఆదినారాయణ, పల్లి భీమారావు, ముత్యాల బాబ్జి, యల్లమిల్లి జగన్మోహన్, బండారు వెంకటసత్తిబాబు, చవల జగన్నాధం, సాదే శ్రీను, బండారు ధనరాజు, నాయకులు, కార్యకర్తలు మొదలగువారు పాల్గొన్నారు.

# తునిలో 'మీ ఇంటికి మీ దివ్య' కార్యక్రమం



**తుని (చైతన్యరథం) :** తుని నియోజకవర్గం కోటనందూరు మండలం పాత కొట్టాం గ్రామంలో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తుని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య, సీనియర్ నాయకులు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యనమల కృష్ణుడు హాజరయ్యారు. వీరికి ముందుగా మహిళలలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ.. నవ్యాంధ్ర అన్ని విధాలుగా నష్టపోయింది అని పేద ప్రజలు వేరే రాష్ట్రాల కు వలస పోయే పరిస్థితి వచ్చింది అని ఈ భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యాని ఫెస్టో పేద ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగ పడుతుంది అని ఆమె అన్నారు. అంతేకాకుండా పేద వాళ్ళను ధనుకులని చెయ్యాలనే ముఖ్య ఉద్దేశ్యం తో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ మ్యాని ఫెస్టోని రూపొందించారు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో యనమల శివరామకృష్ణన్ గాడి రాజుబాబు, సుర్ల లోవరాజు, మొత్కురి వెంకటేష్,అంకంరెడ్డి రమేష్,షేక్ నవాబ్ జానీ, షేక్ బడేశాహేబ్, సలాది రాజుబాబు, దేవుడు, శేఖర్, వెంకయ్య, శ్రీనివాసరావు, గౌరిస్వరారవు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించలేదంటూ నిరసన



**పుట్టపర్తి (చైతన్యరథం):** బీసీ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించ లేదంటూ మాజీ మంత్రి పల్లె కొత్తచెరువు తాసిల్దార్ కార్యాలయం ఎదుట బేటాయించి నిరసన తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజక వర్గం పరిధిలోని కొత్తచెరువు మండలం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు కొత్తచెరువులో ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ విధానంలో బీసీ కాలనీ నిర్వహించడం జరిగిందని అప్పట్లో తాము చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు ఏర్పడిన వైసిపి ప్రభుత్వం కనీసం త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ, డ్రైనేజీ, వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫల మయ్యారని, ఎవరైనా ప్రశ్నిస్తే పెన్షన్, రేషన్ పీకేస్తామంటూ బెదిరిం పులకు సైతం దిగుతున్నారని ఇలాంటి నీతిమాలిన చర్యలు మానుకొని ఇప్ప టికైనా బీసీ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని లేని పక్షం లో అమరణ నిరాహార దీక్ష చేసి హక్కులను సాధిస్తామని పల్లె పేర్కొన్నారు.

చైతన్యరథం

రాష్ట్ర వ్యాప్తంగా..

# ప్రభుత్వంపై అంగన్‌వాడీ కార్యకర్తల ఆగ్రహావేశాలు

- విజయవాడతో సహా, పలుచోట్ల 36 గంటల మహాధర్నా చేపట్టిన అంగన్‌వాడీ కార్యకర్తలు
- తమ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే తాడేపల్లిలోని సీఎం ఇంటిని ముట్టడిస్తామన్న అంగన్‌వాడీలు



**విజయవాడ (చైతన్యరథం):** జగన్మోహన్ రెడ్డి తమకు చేసిన మోసం, అన్యాయంపై రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ మహిళలు ఆగ్రహావేశాలు వ్యక్తంచేశారు. కలెక్టరేట్లవద్ద ధర్నాలకు దిగిన వారు, ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. తమసమస్యల్ని జగన్మోహన్ రెడ్డి వెంటనే పరిష్కరించాలని లేకుంటే భారీస్థాయిలో తరలివెళ్లి, తాడేపల్లిలోని ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

వేతనంతోకూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, అరకొరవేతనం మాకొద్దు-కనీస వేతనమే ముద్దు, పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి, పెండింగ్ టీఏ బిల్లుల్ని వెంటనే చెల్లించాలి అనే నినాదాలతో హోరెత్తించారు. విజయవాడ ధర్నా చౌక్?కు భారీగా తరలివచ్చిన అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వం తమపై పనిభారంమోపి వేధిస్తోందన్నారు. ప్రభుత్వం తక్షణమే తమసమ్యలపై స్పందించ కుంటే సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి పాద యాత్రలో అంగన్ వాడీ లకు ఇచ్చిన హామీల్ని పూర్తిగా విస్మరించాడని, వాటి పరిష్కారంపై తక్షణమే ఆయనచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒంగోలులో జరిగిన ధర్నాలో అంగన్‌వాడీలు భారీసంఖ్యలో పాల్గొన్నారు. అంగన్ వాడీ వర్కర్ల కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, నిత్యావసరాలు సహా అన్నిధరలు పెరిగిన నేపథ్యంలో కుటుంబపోషణ భారమైందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద జరిగిన ధర్నాల్లో వేలాదిసంఖ్యలో అంగన్‌వాడీలు పాల్గొని ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నిరసనగళం వినిపించారు.



# మంచి దళిత నాయకుడిని టీడీపీ కోల్పోవడం విచారకరం

- దానియేల్ పార్టీకి చేసిన సేవలు వెలకట్టలేనివి
- మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, మాజీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నివాళి



**విజయవాడ(చైతన్యరథం):** మంచి దళిత నాయకుడిని తెలుగుదేశం పార్టీ కోల్పోవడం విచారకరమని, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా డానియేల్ అందించిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు అన్నారు.విజయవాడ తూర్పు నియోజక వర్గం రాణిగారి తోటకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఇస్రం దానియేలు (50) అనారోగ్య సమస్యల కారణాలతో మరణించారు.తెలుగుదేశంపార్టీకి క్రమశిక్షణ తో, నిబద్ధతతో పని చేసిన నాయకుడు డానియేల్ అని, సామాన్య కార్యకర్తగా, డివిజన్ అధ్యక్షుడిగా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడి ఆయన పార్టీకి అందించిన సేవలు వెలకట్టలేనివన్నారు. వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన మాజీ మంత్రి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు ,విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు గద్దె రామ్ మోహన్, రాష్ట్ర తెదేపా మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర ,ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, తెదేపా రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు నియోజకవర్గం పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస రావు ,తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం గౌడ్ డానియేల్ మృతిపై సంతాపం వ్యక్తంచేశారు. అయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబానికి తమ సహాయ సహకారాలు ఉంటా యని చెప్పారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు నివాళులు అర్పించారు.

# 13 నుంచి జరిగే 'భవిష్యత్తుకు గ్యారెంటీ' బస్సు యాత్రను విజయవంతం చేయండి

- నారా లోకేష్ పాదయాత్రతో వైసీపీకి నిద్రపట్టడం లేదు
- ఓటమి భయంతోనే టీడీపీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్నారు.
- డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



**బేతంచర్ల (చైతన్యరథం):** పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం పార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది. సమావేశానికి మండల టీడీపీ అధ్యక్షులు ఎల్లా నాగయ్య, షేక్షావలి చౌదరి అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డోన్ ఇన్ ఛార్జ్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 13 నుంచి జరిగే "భవిష్యత్‌కు గ్యారెంటీ" బస్సుయాత్రను విజయవంతంచేయాలని, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని వైసీపీప్రభుత్వ దుర్మార్గపు పాలనపై నిరసన వ్యక్తంచేయాలన్నారు. బస్సుయాత్ర తొలుత సిమెంట్ నగర్ గ్రామంలో మొదలై, బేతంచర్ల పట్టణంమీదుగా సాగి, గొర్లగుట్ట గ్రామంచేరడంతో పూర్తవుతుందన్నారు. ఇప్పటికే నారాలోకేశ్ యువగళం పాదయాత్రతో ప్రభుత్వానికి నిద్రపట్టడం లేదన్న సుబ్బారెడ్డి, బాదుడే-బాదుడు, ఇదేంఖర్మ కార్యక్రమాలతో టీడీపీలో కొత్తజోష్ వచ్చిందన్నారు.ఓటమి భయంతోనే ఆర్థికమంత్రి బుగ్గన టీడీపీ నాయకులు, కార్యకర్తల్ని ఇబ్బందులకు గురిచేస్తూ, అక్రమకేసులతో వేధిస్తున్నాడని సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. టీడీపీనేతలు, కార్యకర్తల జోలికొస్తే బుగ్గన భారీ మూల్యంచెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నంద్యాల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు బెస్తా మల్లికార్జున, తిరుమలేశ్ చౌదరి, ఉన్నం చంద్రశేఖర్, ఉన్నం సుధాకర్, రామమూర్తి, వెంకటేశ్వర్లు, టీడీపీ క్రిష్టియన్ సెల్ రాష్ట్ర నాయకులు మేకల నాగరాజు, నంద్యాల జిల్లా టీడీపీ కార్యదర్శి గోవిందు, కౌన్సిలర్లు గోపాల్, రామాంజనేయులు, సర్పంచ్ లు శ్రీనివాసులు, నాగరాజు, మధు, రూబెన్, టైలర్ రాముడు బేతంచర్ల మండల, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

## ప్రజలకు నాణ్యమైన తాగునీరు..

# అందించలేని అసమర్థ ప్రభుత్వం

- గడప గడపకూ అంటూ ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకుని వెళ్తారు
- టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వర్మ ప్రశ్న



**పిఠాపురం, (చైతన్యరథం) :** ప్రజల కనీస అవసరాల్లో ఒకటైన తాగునీటిని అందించలేని అసమర్థ ప్రభుత్వం వైసీపీప్రభుత్వమని, వేసవిలో ప్రజలదాహార్తి తీర్చడంలో విఫలమైన వైసీపీనేతలు, ఏ ముఖంపెట్టుకొని గడపగడపకు అంటూ ప్రజలముందుకు వెళ్తున్నారని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వర్మ ప్రశ్నించారు. సోమవారం అయన కొండెవరం గ్రామంలో పర్యటించిన సందర్భంలో స్థానిక మహిళలు తాగునీరు కలుషితం అయ్యి, రోగాలబారినపడుతున్నామని వాపోయారు. ఈ సందర్భంగా వర్మమాట్లాడుతూ, వేసవిలో మండలంలోని చాలాగ్రామాలకు ప్రభుత్వం శుద్ధమైన తాగునీరు అందించలేక పోయింద న్నారు. ఉప్పాడ, సుబ్బంపేట, అమీనాబాద్, కొండెవరం, కొత్తపల్లి మూలపేట గ్రామాలకు తాగునీటిని అందించడంలో అధికారులు, ప్రభుత్వం విఫలమయ్యాయన్నారు. కొళాయిలనుంచి వచ్చే తాగునీరు అం కలుషితమై పసుపురంగులో ఉండి, చిన్నచిన్నపురుగులు వస్తున్నా కూడా అధికారులు పట్టించుకోకపోతే ఎలాగన్నారు. నాగులపల్లి తాగునీటి శుద్ధికేంద్రంలో నీటిని క్లోరినేషన్ చేయకుండా, అలానే గ్రామాలకు సరఫరా చేస్తున్నా రని, దానివల్లే ప్రజలు రోగాలపాలు కావాల్సి వస్తోందన్నారు. తక్షణమే నీటిఎద్దడిఉన్న అన్ని గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని, లేకుంటే ఎం.డీ.వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని వర్మ హెచ్చరించారు. తాగునీటి సమస్యపై స్థానిక కలెక్టర్ దృష్టిపెట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. వర్మ వెంట మాజీ జడ్పీటీసీ బత్తుల రాజేష్, గాది రాజుబాబు, వేమగిరి రాంబాబు, దూళ్ల సత్తిబాబు, కురాకుల సుధాకర్, రావు అక్షయ్, కుక్కల రామకృష్ణ, బత్తిన శ్రీనివాస్, పిల్లి చిన్న, గాది సత్తిపండు, గుత్తుర్తి శ్రీను, రమణ, రాపర్తి నాగబాబు, గొర్ల శ్రీను, గాది రాజేష్, పిల్లి శ్రీను, తదితరులు ఉన్నారు.

## పేదల జీవితాల్ని కాపాడుతున్న బాలయ్యకు కృతజ్ఞతలు



**హిందూపురం, (చైతన్యరథం) :** స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సేవా ధృక్పథంలో భాగం గా నియోజకవర్గానికి ఆయన అందిం చిన ఎన్టీఆర్ ఆరోగ్యరథం సిబ్బంది సోమవారం లేపాక్షి మండలంలోని నాయనపల్లిలో వైద్యసేవలు అందించారు.

పేదల జీవితాలు కాపాడేక్రమంలో వారి ఆరోగ్యసమస్యలు తెలుసుకొని, ఉచితంగా పరీక్షలు నిర్వహించి, రోగులకు అవసరమైన మందులు అందించారు. ఎన్టీఆర్ ఆరోగ్య రథంతో తమ గ్రామంలోని వారికి వైద్యసేవలు అందించిన శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణకు గ్రామస్థులు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యరథం సిబ్బం దితోపాటు గ్రామ సర్పంచ్ రత్నమ్మ, లక్ష్మీ నారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి, వీరశేఖర్, వెంకటరెడ్డి, టీడీపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## తిరువూరులో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం

- నియోజకవర్గ ఇన్‌ఛార్జి శావల దేవదత్ ఆధ్వర్యంలో..



**తిరువూరు (చైతన్యరథం):** భవిష్యత్‌కి గ్యారెంటీ కార్యక్రమంలోభాగంగా టీడీపీ ఇంటింటి ప్రచారం తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ సోమవారం భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తిరువూరు నియోజకవర్గంలోని గంపలగూడెం, ఎన్టీఆర్ కాలనీలో కార్యక్రమంలో భాగంగా చంద్రబాబునాయుడు ప్రజలకోసం ప్రకటించిన మిని మేనిఫెస్టోలని పథకాల గురించి ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి , గ్రామ పార్టీఅధ్యక్షులు కాజా రవికుమార్, గ్రామసర్పంచ్ కోట పుల్లమ్మ, నల్లగట్ల రాధమ్మ, యాసారపు ముత్యాలరావు , యాసారపు నాగరాజు, తాటికొండ వాసు, కొల్లా నాగరాజు, శ్రీకాకుళపు శివ, వాకా బసవయ్య, యాసారపు రామకృష్ణ , చింతల మల్లేష్, కోట కాంతారావు, వేల్పుల రామారావు, కోటేశ్వరరావు, రేగళ్ల నాగిరెడ్డి, లోబిశెట్టి రామకృష్ణ , రేగళ్ల పిచ్చిరెడ్డి, మేకల భూషణం, కోట వెంకటేశ్వరరావు, దోర్నాల రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తికానున్న తరుణంలో జ్యోతుల నెహ్రూ, నవీన్‌ల సంఘీభావ యాత్ర

**జగ్గంపేట (చైతన్యరథం) :** యువగళం పాదయాత్ర నేటికి 2వేలకిలోమీటర్లు పూర్తి అవుతున్న సందర్భం గా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ సీనియర్ నేత, జ్యోతుల నెహ్రూ నెహ్రూ సోమవారం మీడియాతో మాటా డారు. యువగళం పాదయాత్రకు సంఘీభావంగా నేడు (11వతేదీన) ఉదయం 9 గంటలకు టీడీపీనేతలు పాదయాత్ర చేపట్టనున్నట్లు నెహ్రూ తెలిపారు. గోకవరం మండలం కృష్ణుని పాలెం చర్చిలో ముందుగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, అక్కడ నుండి గోకవరం దేవి చౌక్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం, గోకవరం టౌన్ లోని శివాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. యువగళం పాదయాత్ర చారిత్రాతకమైనదని 400 రోజులు నాలుగు వేల కిలోమీటర్లు ఎండనకా వాననకా నడవడం సామాన్యవిషయం కాదని నెహ్రూ చెప్పారు. వైసీపీ ప్రభుత్వ దుర్మార్గపు పాలనను ఎదిరిస్తూ, లోకేశ్ చేపట్టిన పోరుబాట ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని, రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని నెహ్రూ పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో



కాకినాడ జిల్లా టీడీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కన్నబాబు, గండేపల్లి మండల టీడీపీ అధ్యక్షులు పోతుల మోహనరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు కుంచే రామకృష్ణ, కిర్లంపూడి మాజీ ఎంపీపీ కంచుమర్తి రాఘవ, జగ్గంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్, అల్లం చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# కాకాణి ధనదాహానికి చెరువులు సర్వనాశనం

- నెల్లూరు కలెక్టర్ హరినారాయణ్ పై టీడీపీ నేత సోమిరెడ్డి ఫైర్
- ప్యాంట్లు వేసుకున్నవారు రైతులెలా అవుతారని అడిగారని అగ్రహం
- పంచెలు కట్టుకుని కలెక్టరేట్ వద్దకు వచ్చిన సోమిరెడ్డి, పలువురు రైతులు
- రైతులు బయటకు వచ్చినప్పుడు ప్యాంట్లు వేసుకోకూడదా అని ప్రశ్న?
- మట్టి, గ్రావెల్ తవ్వకంతో చెరువులు నాశనం అవుతున్నాయని ఫిర్యాదు
- మట్టి, గ్రావెల్ మాఫియాను అరికట్టాలని జేసీకి వినతిపత్రం ఇచ్చిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు(చైతన్యరథం):** కాకాణి దెబ్బకు సర్వేపల్లి నియోజకవర్గంలోని చెరువులు సర్వనాశన మైపోతున్నాయని నెల్లూరులోని కలెక్టరేట్ అవరణలో మీడియాతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడూరు చెరువు నుంచి కనుపూరు చెరువు వరకు దేనినీ వదలకుండా మట్టి, గ్రావెల్ తవ్వేసి నామరూపాల్లేకుండా చేశారని సోమిరెడ్డి దుయ్యబట్టారు. బ్రిటీష్ పాలకులు నిర్మించిన కనుపూరు చెరువులో ఒకసారి 10 వేల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకానికి అనుమతిచ్చారు.. మరోసారి 20 వేలకు ఇచ్చారు. ఇప్పుడు మళ్లీ 70 వేల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకానికి పర్మిషన్లు ఇచ్చారు. పేరుకు లక్ష క్యూబిక్ మీటర్లకు అనుమతులు తెచ్చి 15 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా మట్టిని తవ్వి అమ్మేసుకున్నారని ఆయన అన్నారు. రైతుల పొలాలు మెరక చేసుకోవడానికి సంబంధించిన జీఓ నెం 2026ను దుర్వినియోగం చేస్తూ క్యూబిక్ మీటర్ రూ.1 మాత్రమే చెల్లిస్తూ మట్టిని ప్రైవేటు లేఅవుట్లకు తోలుకుంటున్నారు. లేవుట్లకు మట్టిని తరలిస్తే నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి క్యూబిక్ మీటర్‌కు రూ.231 చెల్లించాలి. కానీ రూ.1 మాత్రమే చెల్లించి మిగిలిన మొత్తమంతా కాకాణి ఖజానాకు జమ చేసుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాకాణి ధన దాహంతో ఏర్పడిన మట్టి, గ్రావెల్ గుంతల్లో పడి అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తోడేరు చెరువులో మట్టి తవ్వకాలు జరిపి ఆరుగురు యువకులను బలిగొన్నారు. వెంకటాచలం మండలంలోని చాకలి చెరువులో పడి ఏడేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.

చెరువులో ప్లాట్లు వేసి అమ్మేసుకుంటున్న స్థానిక నాయకులు భారీ బిల్డింగులు కడుతున్నారు. నియోజకవర్గం మొత్తం దోచేస్తున్న మంత్రి కాకాణి 450 అంకణాల విస్తీర్ణంలో విదేశీ వస్తువులతో భారీ భవంతి కట్టుకుంటున్నాడు. జనం డబ్బు దోచేసి పోగేసు కుంటున్న ఈ ఆస్తులన్నీ రేపు నెత్తిన పెట్టుకుని పోతారా అని ప్రశ్నించారు. వైసీపీ నేతల ధన దాహం కోసం చెరువుల విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా తుంగలో తొక్కేస్తున్నారని అన్నారు.

### మట్టి అమ్ముకునే స్థాయికి మంత్రి కాకాణి దిగజారిపోయాడు

స్పందనలో ఫిర్యాదు చేయడానికి రైతులు వస్తే ప్యాంట్లు వేసుకొచ్చిన మీరేం రైతులు అని కలెక్టర్ అవమానకరంగా మాట్లాడుతున్నారంట..
రైతులు పనుల మీద బయటకు వచ్చేటప్పుడు ఫ్యాంట్లు వేసుకో కూడదా...కలెక్టరేమైనా పైనుంచి దిగొచ్చారా..అని అన్నారు. అన్నదాతలతో అవమానకరంగా మాట్లాడిన కలెక్టర్‌తో తాడోపేడో తేల్చుకుందామని వచ్చాం...కానీ ఆయన లేరని అన్నారు. రైతులంటే మర్యాద లేదా... ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలంటే లెక్కలేకుండా పోయిందా కలెక్టర్‌కు ప్రత్యేకమైన చట్టాలు లేవని గుర్తుంచుకోవాలి. రైతుల్ని అవమానించే హక్కు మీకు లేదు. పోలీసలు కూడా మట్టి మాఫియాకు తొత్తులుగా మారిపోవడం దురదృష్టకరమన్నారు. రైతులు కనుపూరు చెరువులో నిరసన తెలపకూడదని వెంకటాచలం సీఐ బెదిరిస్తున్నారన్నారు. మట్టి మాఫియా చెరువును సర్వనాశనం చేస్తుంటే అడ్డుకోవడం చేతకాదు కానీ రైతులపై మాత్రం జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు ఏం చేస్తున్నాయి

జనం డబ్బుతో జీతాలు తీసుకుంటున్నది రైతుల కోసమని గుర్తుంచుకోండి..కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం కాదని తెలుసుకోండి. అధికారులు ఆ చెరువును పరిశీలించి కొలతలు వేయాలి..ఎంత పరిణామంలో మట్టి ఎత్తారో తేల్చాలన్నారు. జీఓ నెం 2026 దుర్వినియోగం అవుతుందా..లేదో విచారించాలి. లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని ఎత్తేస్తుంటే చెరువుల మనుగడ ఏమై పోవాలన్నారు. కేవలం మట్టి వ్యాపారం కోసమే కనుపూరు చెరువు పరిధిలో రెండో పంటకు నీళ్ళు ఇవ్వకుండా ఆపేయడం దుర్మార్గ మని వాపోయారు. జిల్లాలో ఏ సమస్య ఆయన దృష్టికి తీసుకెళ్లినా చివరకు దోచుకునే వాళ్లు ఏం చెబితే అదే చేస్తున్నారు. ఒక నిబంధన, ఒక చట్టం అంటూ లేకుండా పోయాయన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసి స్పందన వేదికపై కూర్చుని రాజకీయాలు మాట్లాడటం కలెక్టర్‌కు తగదన్నారు. కనుపూరు చెరువును కాపాడు కునేందుకు ఎందాకైనా సిద్ధం..రైతులతో కలిసి ఏ పోరాటా నికైనా సిద్ధంగా ఉన్నామని సోమిరెడ్డి హెచ్చరించారు.



# యువగళం పాదయాత్రకు సంఘీభావంగా కాగడాల ర్యాలీ

- యువనేత 2000వేల కిలో మీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా...

**తిరుపతి(చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర రెండు వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతిలో తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు కాగడాల ర్యాలీ నిర్వహించి ఆయన కు సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు యువత నాయకులు. ఆర్పి శ్రీనివాసులు, కంకణాల రజనీకాంత్ నాయుడు. పెరుమాళ్ మధు. శేషాద్రి నాయుడు. కెవికె ప్రసాదు. అదేవిధంగా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు




కృష్ణ యాదవ్. అదేవిధంగా తిరుపతి తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు సందీప్. మరియు తెలుగు యువత నాయకులు రాఘవ. బాబి. వంశి రఫీ.శ్రీనివాస్ యాదవ్ మరియు తిరుపతి తెలుగు యువత నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.



కడప పార్లమెంట్‌లోని కమలాపురం నియోజక వర్గం పెండ్లిమర్రి మండలంలోని నందిమండలంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమములో కమలాపురం నియోజకవర్గ ఇంఛార్జి పుత్తా నరసింహారెడ్డి ప్రజలకు మినీ మేనిఫెస్టో గురించి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమములో టీడీపీ కార్యకర్తలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# రైతులను నమ్మించి గొంతుకోసిన జగన్‌రెడ్డి

- రాష్ట్ర రాజధాని కోసం భూములిచ్చిన రైతులను నట్టేటముంచాడు
- 1300 రోజులుగా ఉద్యమిస్తున్న అమరావతి రైతులు
- ఎన్నికల ముందు ఒకలా... సీఎం అయ్యాక మరోలా...
- మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు



**పల్నాడు (చైతన్యరథం):** రాష్ట్రరాజధానికోసం భూములిచ్చిన రైతుల్ని నమ్మించి గొంతుకోసిన జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాలను ఎదిరించి, 1300 రోజులుగా ఉద్యమిస్తున్న అమరావతి రైతులకు చేతులెత్తి మొక్కుతున్నానని పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ.అంజ నేయులు తెలిపారు. పల్నాడుజిల్లా టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..

జగన్ దుర్మార్గాలు, దుశ్చర్యలు ఎదుర్కొంటూ, రాష్ట్రభవిష్యత్ కోసం అలుపెరగని ఉద్యమంచేస్తున్న అమరావతి రైతులకు శిరస్సువంచి అభినందనలు తెలియచేస్తున్నట్టు జీవీ తెలిపారు. రైతులు, మహిళల పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని, సైకో ముఖ్యమంత్రి నుంచి రాష్ట్రాన్ని, భావితరాలను కాపాడేందుకే వారు పోరాడుతు న్నారన్నారు. ప్రతిపక్షనేతగా ఉన్న జగన్ , అసెంబ్లీ సాక్షిగా అమరావతి నిర్మాణానికి సమ్మతించి, ముఖ్యమంత్రి అయ్యాక తనఅసలు బుద్ధిని బయటపెట్టాడన్నారు.

ఎన్నికల ముందు ఒకలా, ముఖ్యమంత్రి అయ్యాక మరోలా మాట్లాడటమేనా జగన్ రెడ్డి మాటతప్పం.. మడమతిప్పం అనేదానికి అర్థమన్నారు. ప్రజా రాజధాని నిర్మాణం పూర్తయితే దానివల్ల రాష్ట్రానికి కలిగే మేలుఏంటో తెలుసుకోలేని అసమర్థుడు ముఖ్యమంత్రిగా ఉండటం బాధాకరమ న్నారు. మహిళలనే కనికరం లేకుండా వారిని పోలీసు లాఠీలతో, బూటుకాళ్లతో తన్నించిన ముఖ్య మంత్రి ఇంతకు ఇంత అనుభవించి తీరతాడని, మహిళల కన్నీళ్లు జగన్మోహన్ రెడ్డిని నాశనం చేస్తాయని ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తంచేశారు. లోకేశ్ యువగళం పాదయాత్ర 2వేలకిలోమీటర్లు పూర్తవు తున్న సందర్భంగా, జిల్లాలోని అన్ని నియోజ కవర్గాలు, పట్టణాలు, మండలకేంద్రాల్లో సంఘీభా వంగా పాదయాత్రలు నిర్వహించాలని, పార్టీనేతలు కార్య కర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని జీవీ పిలుపు నిచ్చారు. విలేకరుల సమావేశంలో తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, పల్నాడు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధులు చల్లా సుబ్బారావు, రాపర్ల జగ్గారావు, జిల్లా టీ.ఎన్.ఎస్. ఎఫ్. అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, తెలుగు యువత అధికార ప్రతినిధి రఫీ, నాయకులు గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్రీను, నాగూర్, పాల్గొన్నారు.

# వైసీపీది అరాచక, అవినీతి పాలన

- వేపాడ మండలం ఆతవ గ్రామం నుంచి భారీగా వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు
- నియోజకవర్గ ఇంచార్జి కోళ్ల లలిత కుమారి



**వేపాడ (చైతన్యరథం):** రాష్ట్రంలో అరాచక, నియంత పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారని నియోజకవర్గ ఇన్చార్జ్ కోళ్ల లలిత కుమారి అన్నారు. వేపాడ మండలం, ఆతవ గ్రామం నుంచి వేపాడ మండలం టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమ్మేళనంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ అధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలోకి చేరుతున్న సందర్భంగా వారందరికీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వంలో ప్రజలకు వారి భవిష్యత్తుకు గ్యారంటీ ఉందా అని నిలదీశారు. దీనివలన రాష్ట్ర ప్రజల్లో తెదేపాకు ఎక్కువగా ఆదరణ లభించడం వలన వైకాపా నుండి తెలుగుదేశంలోకి రావడానికి మున్ముందు చాలా చేరుకులు ఉంటాయని అన్నారు. అదేవిధంగా టీడీపీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులను, కార్య కర్తలను పార్టీ అధిష్టానం మరియు మా కుటుంబం ఎల్లప్పుడూ వారి వెన్నంటూ ఉంటామని శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ హయాంలో కోళ్ల లలిత కుమారి సారథ్యంలో గ్యారెంటీ ఇస్తూ, సైకిల్ పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలు గురించి నియోజకవర్గ ప్రజలకు చేరేలా, విపులంగా వివరించాలని కోళ్ల రాంప్రసాద్ టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా మహానాడు వేదికగా టీడీపీ అధినేత ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో ఉన్నటువంటివి అన్నీ సంక్షేమ పథకాలు కూడా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చాలా మేలు కలుగుతుందని, మరల చంద్రబాబు నాయుడు వస్తేనే అంధ్ర రాష్ట్రము గాడిలోకి వస్తుందని, రాష్ట్ర ప్రజల భవిష్యత్ మారి పేదవారిని సంపన్నులుగా మార్చేవిధంగా రూపొం దించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేపాడ మండలం టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మండల పార్టీ కార్యదర్శి నిరుద్యోగి బంగారు నాయుడు, సొంపురం పార్టీ సీనియర్ నాయకులు గొర్రిపోటు రాము, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, జాగరపు దేముడు, జాగరపు రాము, గొర్రిపోటు సంజయ్ నాయుడు స్వామి, మళ్ళ రమణ, నెక్కల సత్యనారాయణ, టీడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ, కొత్తవలస మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, వీరభద్రపురం మాజీ సర్పంచ్ పొట్నూరు వెంకటరత్నాజీ, నియోజకవర్గం వాణిజ్య విభాగం సభ్యులు దేవుడు బాబు, గొర్రెపోటు సింహాద్రి (నల్ల బాబు), నెక్కల కృష్ణ, కాపుగంటి గుప్తా, వెంకటరావు, గొర్రెపోటు అర్జున, కుంపల్లి దెక్క దేముడునాయుడు, ఎన్.కె.ఆర్.పురం గ్రామ పాల సొసైటీ అధ్యక్షులు వేచలపు జగ్గుబాబు, కొల్లి కన్నంనాయుడు, సింహాద్రి అప్పలనాయుడు, కొండగంగుపూడి మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు, మాజీ ఎంపీటీసీ వెంకటరావు, గొర్రుపోటు ప్రసాద్, వీలుపర్తి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గోకాడ అచ్చెన్నాయుడు (మద్దాలు), వీలుపర్తి మిల్క్ సొసైటీ ప్రెసిడెంట్ గోకాడ నాగ భూషణం, కోటాన అప్పలనాయుడు, చిటికిరెడ్డి అవతారం, మాజీ సర్పంచ్ కొప్పుల అప్పారావు, ఉగ్గిన ఈశ్వరరావు, వావిలపాడు మాజీ వైస్ సర్పంచ్ దేముడునాయుడు, నల్లబిల్లి మాజీ సర్పంచ్ బోజంకి మహేశ్వరరావు, రంధి మహేశ్వరరావు, వల్లంపూడి గోకడ సత్యం, వేపాడ గంగిరెడ్ల అప్పలనాయుడు, డబ్బిరాజుపేట కోన సత్యం, జగ్గయ్యపేట నాగిరెడ్డి ముత్యాల నాయుడు, గుడివాడ బుసాల కృష్ణ కుమార్, సింగరాయి మాజీ సర్పంచ్ నిరుజోగి అమ్మతల్లినాయుడు, గుమ్మడి గణేష్, ముకుందపాలెం అప్పలనాయుడు, రామస్వామిపేట మాజీ సర్పంచ్ గొలగాని కృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకాడ భరత్, ఐ టి డి పి రాష్ట్ర కార్యదర్శి చెక్క కిరణ్ కుమార్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు అనకాపల్లి చెల్లయ్య, వేపాడ మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సొంపురం గ్రామ టీడీపీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు, రైతులు, యువత పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఉత్తరాదిలో వర్ష బీభత్సం



- మూడు రోజుల్లో 28 మంది మృతి
- విరిగిపడ్డ కొండ చెరియలు
- కొట్టుకుపోయిన రోడ్లు

న్యూఢిల్లీ: ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షాల కారణంగా కనీసం 28 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. జమ్మూ, కాశ్మీర్,ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలోని అనేక ప్రాంతాలలో భారీ నుండి అత్యంత భారీ వర్షపాతం నమోదైంది.

నదులు ప్రమాదస్థాయిని దాటిప్రవహిస్తున్నాయి. కొండ చెరియలు విరిగిపడటంతో జాతీయ రహదారులు సహా పలురోడ్లు కొట్టుకుపోయాయి. నగరాలు, పట్టణాలలో, చాలా రోడ్లు, భవనాలు మోకాళ్ల లోతు నీటిలో మునిగిపోయాయి. రానున్న రెండు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్, ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాలలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేయటంతో మరింత ఆందోళన నెలకొంది. హిమాచల్ ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడటం మరియు ఆకస్మిక వరదలు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం, దెబ్బతిన్న ఇళ్ళు, నిర్మాణాలు మరియు సాధారణ జీవితం స్తంభించిపోయింది. మనాలి, కులు, కిన్నౌర్, చంబాలో రావి, బియాస్, సట్లుజ్, స్పాన్, చీనాబ్‌తో సహా అన్ని ప్రధాన నదులు ఉప్పొంగుతున్నాయి. వరద ఉధృతికి అనేకదుకాణాలు,వాహనాలు కొట్టుకుపోయాయి. రోహతంగ్ సమీపంలో భారీ కొండచరియలు విరిగిపడటంతో జాతీయ రహదారిలో చాలా భాగం కొట్టుకుపోయింది. దీనితో వందలాది వాహనాలు ఆమార్గంలో నిలిచిపోయాయి. శిధిలాల తొలగింపు పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న మరమ్మతు పనుల కారణంగా కులు, మనాలి మధ్య ట్రాఫిక్‌కు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో రోడ్లు, వాహనాలు, ఇళ్లు కొట్టుకుపోయాయి. భారీ నీటిప్రవాహానికి పలువంతెనలు కూలి పోయాయి. రాబోయే 24 గంటల పాటు ప్రజలు ఇళ్లలోనే ఉండాలని హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు విజ్ఞప్తి చేశారు. దయచేసి రాబోయే 24గంటలపాటు ఇంట్లోనేఉండండి.అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మీకు సహాయం చేయడానికి నేను 24గంటలూ అందు బాటులో ఉంటాను అని ఆయన ఒక వీడియో సందేశంలో తెలిపారు. అలాగే ఎమ్మెల్యేలందరూ తమ నియోజక వర్గాల్లోనే ఉండి ప్రజలకు సహాయం చేయాలని కోరారు.

పొరుగున ఉన్న ఉత్తరాఖండ్‌లో కూడా పలు చోట్ల కొండచరియలు విరిగి పడటంతో రోడ్లు కొట్టుకుపోయాయి. అనేక ఇళ్లు కూలిపోయాయి. నదులు, వాగులలో నీటి మట్టం ప్రమాదకర స్థాయిని దాటినట్లు నివేదికలు వచ్చాయి.

జమ్మూ కాశ్మీర్‌లోని కతువా, సాంబా జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. అయినప్పటికీ, మూడు రోజుల పాటు నిలిపివేయబడిన తర్వాత అమర్‌నాథ్ యాత్ర ఆదివారం పంజ్‌తర్ని, శేషనాగ్ బేస్ క్యాంపుల నుండి తిరిగి ప్రారంభమైంది. రాజస్థాన్, పంజాబ్, హర్యానాలోని అనేక ప్రాంతాలలో భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి.

### ఢిల్లీలో 40 ఏళ్లలో అత్యధిక వర్షపాతం

ఢిల్లీలో అదివారం ఉదయం వరకు 24 గంటల వ్యవధిలో అత్యధిక వర్షపాతం 153 మిమీ నమోదైంది. 1982 తరువాత జూలై నెలలో ఢిల్లీలో ఇంత వర్షపాతం నమోదు కావటం తిరిగి ఇప్పుడే. తరువాతి 24 గంటల్లో నగరంలో మరో 107 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావటం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. రోడ్లన్నీ నీటి ప్రవాహాలతో నిండిపోయాయి. కాలనీలు, పార్కులు చెరువులను తలపిస్తున్నాయి. ఇళ్లు, షాపులు నీటిలో మునిగిపోయాయి. భారీ వర్షాల కారణంగా గుర్గావ్, ఢిల్లీ, నోయిడాల్లోని అన్ని పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు. గుర్గావ్ అడ్మినిస్ట్రేషన్ కూడా ట్రాఫిక్ జామ్‌లను నివారించడానికి ఇంటి నుండి పని చేయాలని కార్పొరేట్ సంస్థలకు సూచించింది.

## ప్రమాదకరంగా యమున

ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజీ నుంచి ఎక్కువ నీటిని విడుదల చేయడంతో ఢిల్లీలో యమునా నది ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. నీటి ప్రవాహం 204.5 మీటర్ల హెచ్చరికను దాటింది. సోమవారం మధ్యాహ్నం 1 గంటలకు పాత రైల్వే వంతెన వద్ద నీటిమట్టం 204.63 మీటర్లు పెరిగింది. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య నీటిమట్టం 205.5 మీటర్లకు పెరిగి ప్రమాదకర స్థాయి 205.33 మీటర్లు దాటే అవకాశం ఉంది. ఢిల్లీ ప్రభుత్వం వరద హెచ్చరికలు జారీ చేసింది. నది ఒడ్డున నివసించే ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. నదిలో నీటి మట్టం 206 మీటర్ల మార్కును దాటిన తర్వాత లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించడం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. ప్రమాదకర ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఢిల్లీలో భారీ వరదలు వచ్చే అవకాశం లేదని నిపుణుల అంచనాలను ఉటంకిస్తూ కేజ్రీవాల్ చెప్పారు. సత్వర స్పందన బృందాలు, బోట్లను మోహరించారు. వరద ముంపు ప్రాంతాలను, యమునా నది నీటి మట్టాన్ని పర్యవేక్షించేందుకు ఢిల్లీ ప్రభుత్వం సెంట్రల్ కంట్రోల్ రూమ్‌తో సహా 16 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది.



# టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీకి సుప్రీంలో చుక్కెదురు

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయ నియామకాల కుంభకోణంలో టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణలో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. ఈ కేసులో దర్యాప్తును అడ్డుకోలేమని పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహలతో కూడిన ధర్మాసనం సోమవారం దీనిపై విచారణ జరిపింది. చట్టం ప్రకారం అందుబాటులో ఉన్న ఇతర పరిష్కారాలను ఆశ్రయించేందుకు బెనర్జీని అనుమతించింది. కలకత్తా హైకోర్టు మే 18న ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. మేము కలకత్తా హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోబోవడం లేదు. అది దర్యాప్తును స్తంభింప జేస్తుంది. పిటిషనర్ చట్టం ప్రకారం అందు బాటులో ఉన్న ఇతర పరిష్కారాలను పొందవచ్చు" అని బెంచ్ పేర్కొంది. అభిషేక్ బెనర్జీ.. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి మేనల్లుడు. ఈ కుంభకోణానికి సంబంధించిన కేసులో సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలు తనను విచారించవచ్చని గతంలో ఇచ్చిన ఆదేశాలను రీకాల్ చేయాలని కోరుతూ లోక్‌సభ ఎంపీ అయిన బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌ను కలకత్తా హైకోర్టు గతంలో కొట్టివేసింది. పైగా రూ. 25 లక్షల జరిమానా విధించింది. ఈ జరిమానాను మే 26న సుప్రీం కోర్టు నిలిపివేసింది. అయితే ఈ కేసులకు సంబంధించి తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ కొనసాగించవచ్చని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యానికి అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది.



## సత్యేందర్ జైన్ మధ్యంతర బెయిల్ పొడిగింపు



న్యూఢిల్లీ: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారిస్తున్న మనీలాండరింగ్ కేసులో వైద్య కారణాలతో ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్‌కు మంజూరైన మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్టు సోమవారం ఈ నెల 24 వరకు పొడిగించింది. సత్యేందర్ జైన్‌వైద్య నివేదికలను అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజుకు సమర్పించాలని జైన్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని న్యాయమూర్తులు ఏఎస్ బోపన్న, ఎంఎం సుందరేష్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. క్లుప్తంగా జరిగిన విచారణ సందర్భంగా, జైన్‌కు శస్త్రచికిత్స చేయాలని మూడు ఆసుపత్రులు సిఫార్సు చేశాయని సింఘ్వీ నివేదిక సమర్పించారు. గత మే 26న అత్యున్నత న్యాయస్థానం వైద్యపరమైన కారణాలతో జైన్‌కు ఆరు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది, ఒక పౌరుడు తన స్వంత ఖర్చుతో ప్రైవేట్ ఆసుపత్రిలో తనకు నచ్చిన చికిత్స పొందే హక్కు ఉందని పేర్కొంది. జైన్‌తో సంబంధం ఉన్న నాలుగు కంపెనీల ద్వారా మనీలాండరింగ్ చేశారనే ఆరోపణలపై గత ఏడాది మే 30న ఆయనను ఈడీ అరెస్టు చేసింది.

చైతన్యరథం

## మా గగనతలాన్ని ఉల్లంఘించిన

# అమెరికా గూఢచారి విమానాలను కూల్చివేస్తాం

### - ఉత్తర కొరియా హెచ్చరిక -

**ప్యాంగ్యాంగ్:** తమ గగనతలాన్ని ఉల్లంఘించే అమెరికా గూఢచారి విమానాలను కూల్చివేస్తామని ఉత్తర కొరియా సోమవారం హెచ్చరించింది. కొరియా ద్వీపకల్పం సమీపంలో అణు క్షిపణి జలాంతర్గామిని మోహరించే వాషింగ్టన్ ప్రణాళికలను తీవ్రంగా ఖండించింది. ఉత్తర కొరియా జాతీయ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ ఇటీవల ఆమెరికా యుద్ధకాల స్థాయికి మించి గూఢచర్య కార్యకలాపాలను ముమ్మరం చేసింది, ఈ నెలలో ఎనిమిది రోజుల పాటు గూఢచారి విమానాల కదలికలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్నారు. ఒక నిఘా విమానం ఉత్తర కొరియా గగనతలంలోకి చొరబడిందని చెప్పారు. అమెరికా వైమానిక దళ వ్యూహాత్మక నిఘా విమానాల కూల్చివేత వంటి దిగ్భ్రాంతికరమైన సంఘటనలు కొరియా తూర్పు సముద్రంలో జరగదని ఎటువంటి హామీ ఇవ్వలేమని ఆయన హెచ్చరించారు. గతంలో అమెరికా నిఘా విమానాలను కూల్చి వేసిన సంఘటనలను ఉదహరించారు. వైరితనంతో వైమానిక గూఢచర్యానికి పాల్పడితే అమెరికా మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కొరియా ద్వీపకల్పంలో అమెరికా ఒక పథకం ప్రకారం వ్యూహాత్మక అణ్వాయుధాలను మోహరించడం ఉత్తర కొరియాను అణు బ్లాక్‌మెయిల్ చేయటమేనని ఆరోపించారు. ఇది ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు తీవ్ర ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు. అమెరికా రెచ్చగొట్టే సైనిక చర్య కారణంగా కొరియా ద్వీపకల్పం పరిస్థితి అణు సంఘర్షణ స్థాయికి దగ్గరగా వస్తోందని ప్రస్తుత పరిస్థితి స్పష్టంగా రుజువు చేస్తోందన్నారు. దశాబ్దాల తర్వాత దక్షిణ కొరియా నౌకాశ్రయానికి మొదటి సందర్శన కోసం అణ్వాయుధ బాలిస్టిక్ జలాంతర్గామిని పంపుతామని గత ఏప్రిల్‌లో అమెరికా ప్రకటించింది.



ఉత్తర కొరియా ఇటీవలి కాలంలో తన అత్యంత శక్తివంతమైన ఖండాం తర బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించింది. మేలో మిలిటరీ గూఢచారి ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టడానికి కూడా ప్రయత్నించింది. ఎన్ని ఆంక్షలు న్నప్పటికీ ఈ సంవత్సరం అణు పరీక్షలు కూడా నిర్వహించింది. దీనికి ప్రతి స్పందనగా అమెరికాతో రక్షణ సహకారాన్ని దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ పెంచారు, అధునాతన స్టెల్త్ జెట్‌లు, అత్యంతాధునిక అమెరికా ఆయుధ సంపత్తితో సంయుక్త సైనిక విన్యాసాలు నిర్వహించారు. ఉత్తర కొరియా నుండి పెరుగుతున్న అణు, క్షిపణి బెదిరింపులపై నాటో సభ్యులతో బలమైన సహకారాన్ని కోరుతూ ఈ వారం జరిగే నాటో శిఖరాగ్ర సమావేశానికి కూడా యూన్ హాజరుకానున్నారు.

# నేటి నుంచి నాటో శిఖరాగ్ర సమావేశం

### - ఉక్రెయిన్, స్వీడన్‌కు సభ్యత్వంపై చర్చ జరిగే అవకాశం -




బ్రస్సెల్స్: బ్రస్సెల్స్‌లో మంగళవారం నుంచి రెండు రోజులపాటు జరిగే నాటో శిఖరాగ్ర సమావేశంలో ఉక్రెయిన్, స్వీడన్ దేశాలకు సభ్యత్వం విషయమై చర్చలు జరిగే అవకాశం ఉంది. తూర్పు ఐరోపాలోని ఉక్రెయిన్‌ను సంస్థలో చేర్చుకునేందుకు 31 మంది నాటో సభ్యులు సిద్ధంగానే ఉన్నారు. ఉక్రెయిన్‌ను నాటో రక్షణ గొడుగు కిందకు తీసుకువస్తేనే భవిష్యత్తులో రష్యాను నిరోధించగలమని వీరు భావిస్తున్నారు. అయితే కీలకమైన శక్తులు అమెరికా, జర్మనీలు ఎటూ తేల్చటం లేదు. కాలపరిమితిని నిర్ణయించకుండా ఏదో ఒక రోజు ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకుంటామని 2008లో చేసిన ప్రకటనకు మించి ఒక్క అడుగు కూడా ముందుకు వేయటం లేదు. ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకునేందుకు ఐరోపా దేశాలన్నీ సిద్ధంగానే ఉన్నప్పటికీ ఈ విషయంలో తుది నిర్ణయం మాత్రం తీసుకోలేకపోతున్నాయి. నాటోలో చేరడానికి ముందు ఉక్రెయిన్‌కు భరోసా ఇచ్చే ప్రయత్నంలో, అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి అగ్ర దేశాలు ఆయుధాల సరఫరా కోసం దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. నాటోలో సభ్యత్వం వచ్చేవరకు ఈ దేశాలు కేవలం ఉక్రెయిన్‌కు ఆయుధాలు మాత్రమే సరఫరా చేయగలవు. సైనిక దళాలను మాత్రం ఉక్రెయిన్ భూ భాగంలోకి పంపించ లేవు. నాటోలో సభ్యత్వం వచ్చినప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది. రష్యా దండయాత్ర ప్రారంభమయిన తరువాత నుండి ఉక్రెయిన్‌కు ఇప్పటి వరకు ఈ దేశాలు దాదాపు పది లక్షల కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలను పరఫరా చేశాయి. ఇక స్వీడన్‌కు నాటో సభ్యత్వాన్ని తుర్కియే అడ్డుకుంటోంది. తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ అభ్యంతరాలను ఇతర సభ్య దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. స్వీడన్‌కు నాటోలోకి తీసుకోవాల్సిందేనని ఎస్టోనియా ప్రధాన మంత్రి కాజా కల్లాస్ స్పష్టం చేశారు. స్వీడన్ పొరుగున ఉన్న ఫిన్‌లాండ్‌ను ఏప్రిల్‌లో చేరడానికి అనుమతించినప్పటికీ, స్వీడన్ విషయంలో మాత్రం తుర్కియే గట్టిగానే వ్యతిరేకిస్తోంది. మరో పక్క టర్కీ నిర్దేశించిన అన్ని షరతులను తాము నెరవేర్చామని స్వీడన్ చెబుతోంది, అయితే ఇటీవల స్టాక్‌హోమ్‌లో ఖురాన్‌ను కాల్చివేసి నిరసన వ్యక్తం చేయటం తుర్కియే ఆగ్రహానికి కారణమైంది. ఇలా ఉంటే 2014లో రష్యా క్రిమియాను ఉక్రెయిన్ నుంచి స్వాధీనం చేసుకున్న తర్వాత, 2024నాటికి స్థూల జాతీయోత్పత్తిలో రెండు శాతం రక్షణ కోసం వెచ్చించేందుకు ప్రయత్నిస్తామని నాటో దేశాలు ప్రతిజ్ఞ చేశాయి.

# ప్రియురాలికి రూ.906 కోట్ల ఆస్తులు

### ఇటలీ మాజీ ప్రధాని బెర్లుస్కోనీ వీలునామా



**రోమ్:** గత నెలలో మరణించిన ఇటలీ మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ తన వీలునామాలో ప్రియురాలికి భారీగా ఆస్తులు రాశారు. తన ఆస్తిలో 100 మిలియన్ యూరోలు (సుమారు రూ.906 కోట్లు ) తన స్నేహితురాలు మార్టా ఫాసినా (33)కు చెందాలని వీలునామాలో రాశారు. మూడు సార్లు ఇటలీ ప్రధాన మంత్రిగా చేసిన బెర్లుస్కోనీ వ్యాపార సామ్రాజ్యం విలువ 6 బిలియన్ యూరోల (సుమారు 54వేల కోట్ల రూపాయలు) కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా. బెర్లుస్కోనీ, మార్టా ఫాసినా సంబంధం మార్చి 2020లో మొదలయింది. బెర్లుస్కోనీ ఆమెని చట్టబద్ధంగా వివాహం చేసుకోనప్పటికీ, అతను మరణశయ్యపై ఉన్న సమయంలో ఆమెను తన భార్యగా పేర్కొన్నారు. మార్టా ఫాసినా 2018సాధారణ ఎన్నికల నుండి ఇటాలియన్ పార్లమెంట్ దిగువ సభలో సభ్యురాలిగా ఉన్నారు. 1994లో బెర్లుస్కోనీ తొలిసారి రాజకీయాల్లోకి వచ్చినప్పుడు స్థాపించిన ఫోర్జా ఇటాలియా పార్టీలో ఆమె సభ్యురాలు. ప్రస్తుతం ఆయన వ్యాపార సామ్రాజ్యం ఇద్దరు పెద్ద పిల్లలు మెరీనా, పీర్ సిల్వియో నియంత్రణలో ఉంది. ఇప్పటికే వ్యాపారంలో కార్యనిర్వహణ పాత్రలను కలిగి ఉన్న ఈ జంటకు ఫ్యామిలీ హోల్డింగ్‌లో 53శాతం వాటా ఉంటుంది. కాగా తన సోదరుడు పాలోకు 100మిలియన్ యూరోలు, మాఫియా తో సహవాసం చేసినందుకు జైలు శిక్ష అనుభవించిన తన ఫోర్జా ఇటాలియా పార్టీకి చెందిన మాజీ సెనేటర్ మార్సెల్లో డెల్‌ఉట్రీకి 30 మిలియన్ల యూరోలు ఇవ్వాలని బెర్లుస్కోనీ తన వీలునామాలో రాశారు. మీడియా దిగ్గజంగా, వ్యాపారవేత్తగా, ప్రధాన మంత్రిగా దశాబ్దాలుగా ఇటాలియన్ ప్రజా జీవితంలో ఆధిపత్యం చెలాయించిన బెర్లుస్కోనీ, ఈ ఏడాది జూన్ 12న 86సంవత్సరాల వయసులో మరణించారు. మంగళవారం ఐదుగురు పిల్లలు, ఇతర సాక్షుల సమక్షంలో ఆయన వీలునామాను చదివి వినిపించారు.

# న్యూయార్క్‌ను ముంచెత్తిన వరదలు

### - భారీ వర్షాల కారణంగా కొట్టుకుపోయిన రోడ్లు



**న్యూయార్క్:** భారీ వర్షాల కారణంగా అమెరికాలోని న్యూయార్క్ రాష్ట్రంలో వరదలు ముంచెత్తాయి. వీధుల్లో ఉధృతంగా ప్రవహించిన వరద కారణంగా పలు వాహనాలు కొట్టుకుపోయాయి. రహదారులన్నీ జలమార్గాలుగా మారాయి. పలు ప్రాంతాల్లో వంతెనల మీదుగా వరద జలాలు ప్రవహించటంతో రాష్ట్ర గవర్నర్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. హడ్సన్ వ్యాలీలో తన ఇంటి నుండి కుక్కతో బయటకు వెళ్లేందుకు ప్రయత్నించిన ఓ మహిళ ఆకస్మిక వరదలో కొట్టుకుపోయి చనిపోయిందని పలు మీడియా నివేదికలు తెలిపాయి. న్యూయార్క్ నగరానికి వాయువ్యంగా ఉన్న ఆరెంజ్ కౌంటీలో, రాష్ట్రంలోని మధ్య భాగంలోని అంటారియో కౌంటీలో (200 మిమీ వరకు వర్షం కురవటంతో సంభవించిన ఆకస్మిక వరదలు కారణంగా ప్రాణాంతక పరిస్థితులను సృష్టించాయని గవర్నర్ కాథీ హోచుల్ ప్రకటించారు. ఆదివారం సాయంత్రం నాటికి 12,000మందికి పైగా నివాసాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని గవర్నర్ కార్యాలయం తెలిపింది. భారీ వర్షాల కారణంగా రోడ్లన్నీ కొట్టుకుపోయి కార్లు, ఇళ్లు నీళ్లలు చిక్కుకుపోయాయి. తూర్పు ఆరెంజ్ కౌంటీలో వేలాది మంది వాహనాల్లో వరదల్లో చిక్కుకున్నట్లు సమాచారం. న్యూయార్క్ నగరానికి ఉత్తరాన ఉన్న వెస్ట్‌చెస్టర్ కౌంటీతో సహా కనీసం ఐదు కౌంటీలలో హైవేలు మూసివేశారు.

చైతన్యరథం

# ప్యాకేజీ వద్దు..



## మెడలు వంచి తెస్తానన్న ప్రత్యేక హోదానే ముద్దు..

## విభజన చట్టంలో మనకు రావలసిన ప్రధానమైన హామీలు ఏమయ్యాయి?



ప్రత్యేక హోదాతో టాక్స్ ఇన్సెంటివ్స్ ఎక్కడ?

విశాఖ రైల్వే జోన్ ఏమైంది?

విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకం, ఎందుకు ఆపలేక పోతున్నావ్?

కడప ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు కట్టటం లేదు?

పోర్టు నిర్మాణం ఏమైంది?

గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ ఏమైంది?

క్రూడ్ ఆయిల్ రిఫైనరీ ఏమైంది?

విశాఖ, విజయవాడ మెట్రో రైల్ ఏమైంది ?

పెట్రో కెమికల్ కాంపెక్స్ ఏమైంది ?

రాజధానికి ఆర్థిక సాయం ఏమైంది ?

అమరావతికి సమగ్ర రవాణా కనెక్టివిటీ ఏమైంది ?

వైజాగ్, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఎంత వరకు వచ్చింది ?

ఉమ్మడి ఆస్తుల పంపకం ఏమైంది ?

విద్యుత్ బకాయిల చెల్లింపులు ఏమయ్యాయి ?